జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

### సుప్రీంకోర్టు న్యాయమూర్తుల సంఖ్య పెంపు

**34 నుంచి 38కి పెంచుతూ ఉత్తర్వులు ఆర్డినెన్స్ జారీ చేసిన రాష్ట్రపతి ముర్ము**

సుప్రీంకోర్టులో న్యాయమూర్తుల సంఖ్యను 34 నుంచి 38కి పెంచుతూ రాష్ట్రపతి ద్రౌపదిముర్ము ఆర్డినెన్స్ జారీ చేశారు. ఇప్పటివరకు, సీజేఐతో సహా సుప్రీం కోర్టులో ఉన్న న్యాయమూర్తుల

మిగతా1 2లో..

### నేడు కేరళం సీఎంగా వీడీ శతీశన్ ప్రమాణం..

కేరళం రాజకీయాల్లో భారీ మార్పు చోటుచేసుకుంది. ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో సాధించిన ఘనవిజయంతో యునైటెడ్ డెమొక్రటిక్ ఫ్రంట్ ( రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతోంది. నేడు 10 గంటలకు కేరళం రాజధాని తిరువనంతపురంలోని

మిగతా 2లో..

ఆదిలాబాద్, హైదరాబాద్ | సోమవారం 18 మే 2026 | సంపుటి: 19 | సంచిక: 71 | పేజీలు: 12 | వెల: రూ.3 | RNI No : TELTEL/2008/24799

పరాభవ నామ సంవత్సరం , జ్యేష్ఠ మాసము , తిథి: అష్టమి - 15:09:36 వరకు నక్షత్రంధనిశ్ఠ - 24:50:46 వరకు కరణంకౌలవ - 15:09:36 వరకు, తైతిల - 27:24:43 వరకు పక్షంకృష్ణ యోగంబ్రహ్మ - 26:07:47 వరకు వారం

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

# ప్రాణాంతకంగా ఎబోలా..!?

- **మరోసారి విజృంభించిన వైరస్..**
- ఆఫ్రికా ఖండం కాంగోపై ప్రతాపం
- ఇప్పటివరకు 300కు పైగా కేసులు నమోదు
- కాంగో, ఉగాండా దేశాల్లో 90 మంది మృతి
- వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ రంగంలోకి..
- హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించిన డబ్ల్యూహెచ్ఓ



ఆఫ్రికా ఖండంలోకి కాంగోలో మరోసారి ఎబోలా విజృంభించింది. ఈ క్రమంలో ఇప్పటి వరకు కాంగో, ఉగాండా దేశాల్లో 90 మంది వరకు చనిపోయారు. అంతే కాకుండా అంతకంతకు ఎబోలా వైరస్ కేసుల సంఖ్య పెరుగుతునే ఉన్నాయి. ఇప్పటివరకు 300కు పైగా అనుమానిత కేసులు నమోదయ్యాయి. అంతే కాకుండా దీనిపై డబ్ల్యూహెచ్ఓ డైరెక్టర్ జనరల్ టెడ్రోస్ అధనామ్ గెబ్రియేసస్ కీలక విషయాలు వెల్లడించారు. పెరిగిపోతున్న ఎబోలా నేపథ్యంలో వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ హెల్త్ ఎమర్జెన్సీని ప్రకటించింది. దీంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా దేశం వెలుపల ఉన్న వారు జాగ్రత్తగా ఉండాలని, అంతర్జాతీయ బార్డర్ లను మూసి వేయాల్సిన పనిలేదని స్పష్టం చేసింది. 1976 లో కాంగోలో ఎబోలాను తొలిసారి గుర్తించినప్పటి నుంచి 17వ సారి వ్యాప్తి చెందిందని డబ్ల్యూహెచ్వో వెల్లడించింది. ఎబోలా వైరస్ సోకిన వారికి క్వారంటైన్ తరలించాలని, వారితో సంబంధం ఉన్నవారికి టెస్టులు చేయించాలని కాంగో, ఉగాండా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.ప్రస్తుతం ఎబోలా వ్యాప్తికి 'బుండిబుగ్యో' అనే అరుదైన ఎబోలా వైరస్ వేరియంట్ కారణమని అధికారులు గుర్తించారు. దీనికి ఇప్పటి వరకు చికిత్సలు లేదా వ్యాక్సిన్ లు లేవు.

మిగతా 2లో..

# భానుడి భగభగలు

- **ఉగ్రరూపం దాల్చనున్న భానుడు**
- వచ్చే వారం రోజులు అప్రమత్తంగా ఉండాల్సిందే
- ఏకంగా 45 డిగ్రీల సెల్సియస్ దాటే ప్రమాదం
- మే 19 నుంచి 24 వరకు తీవ్ర వడగాలులు
- అత్యవసరం అయితే తప్ప బయటకు రావద్దు
- అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ హెచ్చరిక



**ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో ఎండలు దంచికొట్టనున్నాయి. రానున్న వారం రోజుల పాటు ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ తీవ్ర హెచ్చరికలు జారీ చేసింది. ముఖ్యంగా మే 19 నుంచి 24వ తేదీ వరకు ఆరు రోజుల పాటు భానుడి ప్రతాపం చుక్కలు చూపించనుందని, బలమైన వడగాలులు వీచే అవకాశం ఉందని తెలిపింది. ఈ రోజుల్లో పలు ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు 45 డిగ్రీల మార్కును దాటి రికార్డు స్థాయిలో నమోదయ్యే ప్రమాదం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు.**

ఈ నెల 19 నుండి 24వ తేదీల మధ్య పగటి వేళల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ హెచ్చరించింది. సగటు ఉష్ణోగ్రతలు ఏకంగా 45 డిగ్రీల సెల్సియస్ దాటే ప్రమాదం ఉందని , తీవ్రమైన వడగాలులు వీచే అవకాశం ఉందని పేర్కొంది. ప్రజలు ముఖ్యంగా ఉదయం 10:30 గంటల నుంచి సాయంత్రం 4:00 గంటల మధ్య అత్యవసరం అయితే తప్ప బయటకు రావద్దని వాతావరణ నిపుణులు, వైద్యులు సూచిస్తున్నారు. సాధ్యమైనంత ఎక్కువగా నీళ్లు తాగితే డీహైడ్రేషన్, వడదెబ్బ బారిన పడకుండా ఉంటారు. బయటకు వెళ్లేటప్పుడు గొడుగు తీసుకెళ్లాలని, లేకపోతే తలకు క్యాప్ ధరించాలని సూచించారు. మొన్నటివరకూ అల్పపీడనం ప్రభావంతో వర్షాలు కురుస్తాయని ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. కానీ ఎండల తీవ్రత దృష్ట్యా తెలంగాణలోని ఆదిలాబాద్, కుమురం భీం ఆసిఫాబాద్, నిర్మల్, జగిత్యాల, మంచిర్యాల జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేయగా, మరో 16 జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ ప్రకటించారు. ప్రస్తుతం జిల్లాల్లో

మిగతా 2లో..


### భగీరథ్‌ను పోలీసులు అరెస్ట్ చేయలేదు

**స్వయంగా లొంగిపోయాడు: న్యాయవాది స్పష్టీకరణ**

**భగీరథ్‌కు 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్**

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్‌ను పోలీసులు అరెస్ట్ చేయలేదని, అతనే స్వయంగా లొంగిపోయాడని ఆయన తరఫు న్యాయవాది కరుణా సాగర్ స్పష్టం చేశారు. పోక్సో కేసులో నిందితుడిగా ఉన్న భగీరథ్‌కు మేజిస్ట్రేట్ 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీ విధించిన కొన్ని గంటల తర్వాత ఆయన ఈ ప్రకటన చేశారు. స్వచ్ఛందంగా లొంగిపోవడాన్ని 'అరెస్ట్'గా చిత్రీకరించడం ద్వారా పోలీసులు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆయన ఆరోపించారు. అయితే, సైబరాబాద్ పోలీసులు మాత్రం భగీరథ్‌ను అరెస్ట్ చేసినట్లు

మిగతా 12లో..






# ఎప్‌సెట్ ఫలితాలు విడుదల

- పరీక్ష పూర్తయిన ఆరో రోజే ఫలితాలు
- ఇంజినీరింగ్‌లో 73.36 శాతం ఉత్తీర్ణత
- ఫలితాలు విడుదల చేసిన కేశవరావు

తెలంగాణలో ఇంజినీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన ఎప్‌సెట్ ఫలితాలు విడుదలయ్యాయి. ప్రభుత్వ సలహాదారు కె. కేశవరావు, ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ఆచార్య వి. బాలకిష్టారెడ్డి సమక్షంలో ఆదివారం హైదరాబాద్‌లోని జేఎన్‌టీయూలో ఫలితాలను విడుదల చేశారు. విద్యార్థులు వెబ్‌సైట్‌లో తమ ర్యాంకులను తెలుసుకోవచ్చు. పరీక్షలు పూర్తయిన కేవలం ఆరో రోజే ఫలితాలను విడుదల చేస్తుండటం ఈసారి ప్రత్యేకత. ఈ ఏడాది పరీక్ష రాసిన వెంటనే ప్రాథమిక కీ ఆధారంగా కంప్యూటర్ స్క్రీన్‌పైనే మార్కులు కనిపించేలా కొత్త విధానాన్ని ప్రవేశపెట్టిన విషయం

మిగతా 12లో..




# బండి సంజయ్‌ను వెంటనే బర్తరఫ్ చేయాలి

**తొమ్మిది రోజులు అరెస్ట్ కాకుండా ఎవరు కాపాడారు?**

**ప్రధాని మోదీకి కేటీఆర్ సంచలన డిమాండ్**

తెలంగాణ రాజకీయాల్లో ప్రస్తుతం బండి భగీరథ్ అంశం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఇప్పటికే దీనిపై కల్వకుంట్ల కవిత సైతం కేంద్ర మంత్రిని బర్తరఫ్ చేయాలని ప్రధాని మోదీకి లేఖను రాశారు. ఇక తాజాగా.. కేటీఆర్ సైతం మైనర్ బాలిక కేసులో విచారణ పారదర్శకంగా సాగాలంటే బండి సంజయ్ ను కేంద్ర మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలని కేంద్రంకు డిమాండ్ చేశారు. ఈ క్రమంలో ఇటు కాంగ్రెస్ ప్రభుత్వంపై,అటు బీజేపీపై తీవ్రమైన ఆరోపణలు చేశారు. బండి భగీరథ్ కేసులో ప్రధానమంత్రి మోడీ గారు “బేటీ బచావో.. బేటీ పఢావో” స్లోగాన్ పై కేటీఆర్

మిగతా 2లో..

### నాలుగు కేటగిరీలుగా తెలంగాణ ఉద్యమకారులు

**కేశవరావు నేతృత్వంలో ఉన్నతస్థాయి కమిటీ భేటీ**

తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు ప్రక్రియను వేగవంతం చేసేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఉన్నతస్థాయి కమిటీ కీలక నిర్ణయాలు తీసుకుంది. ప్రభుత్వ సలహాదారు కె. కేశవరావు నేతృత్వంలోని ఈ కమిటీ ఆదివారం తొలిసారి సమావేశమై, అసలైన ఉద్యమకారులను నాలుగు కేటగిరీల కింద గుర్తించాలని తీర్మానించింది. ఈ ప్రక్రియను

మిగతా 12లో..

# సంపాదకీయం

## దేశ ఆర్థిక వృద్ధికి దెబ్బ

అధికార పార్టీ నేతల విన్యాసాలు మొదలయ్యాయి. చమురు సంక్షోభం దృష్ట్యా ఖర్చులు తగ్గించుకోవాలని, వర్క్ ఫ్రమ్ హోమ్ పెరగాలని, బంగారం కొనొద్దని ఇలా..ప్రధాని పలు సూచనలు చేశారు. వాటిని బిజెపి పాలిత రాష్ట్రాల సిఎంలు, ఎన్‌డిఎ పాలిత సిఎంలు స్వాగతించారు. ఇందులో కాన్వాయ్‌లో కార్ల సంఖ్యను మాత్రమే తగ్గించారు. ప్రధాని కూడా కాన్వాయ్ తగ్గించారు. నిజానికి రాజకీయంగా దుబరా ఖార్చుల గురించి ఆలోచించడం లేదు. ఓ వైపు విమాన ఇంధన ధరలు పెంచడంతో విమానాలను రద్దు చేస్తున్నారు. ఇది సామాన్యులపై పెనుభారం మోపుతోంది. విదేశీయానం అంటే ప్రజలు ఎంజాయ్ చేయడానికి వెళ్లడం లేదు. తమ పిల్లల దగ్గరకు వెళ్లాలన్న తల్లిదండ్రులకు వియారన టిక్కెట్ ధరలు తడిసి మోపెడు అవుతున్నాయి. వీటిని ఆదా చేసేందుకు ప్రభుత్వాలు ఆలోచించడం లేదు. కాన్వాయ్‌ల తగ్గింపుతో ఆర్థిక వ్యవస్థ బలోపేతం కాదు. ఆర్థిక వ్యవస్థకు గుదిబండగా ఉన్న వందలాది పతకాలు, రాజకీయ పార్టీల ఖర్చులు వంటివి తగ్గాలి. శాసనమండళ్లతో పెద్దగా పనిలేదు. జడ్పీటిసి, ఎంపిటిసిలతో పెద్దగా పనిలేదు. వీటిని తగ్గించాలి. ప్రజాప్రతినిధులు రెండేసి పెన్షన్లు తీసుకుంటున్నారు. ఈ పెన్షన్లను పూర్తిగా రద్దు చేయాలి. ఈ ఖర్చు ఎంతో లెక్క కట్టాలి. దేశ ఆర్థిక వ్యవస్థ ప్రమాద ఘంటికలు మోగిస్తోన్న వేళ ఎక్కడ ఖర్చులు తగ్గించాలో మోడీ చెబితే బాగుంటుంది. ఆచరిస్తే మరీ మంచిది. ప్రజాస్వామ్యం పేరుతో ప్రజాప్రతినిధులు ప్రజల డబ్బుతో విలాసాలు చేస్తున్నారు. దీనిపై ప్రధాని మోడీ దృష్టి సారించాలి. పశ్చిమాసియాలో చోటుచేసుకుంటున్న పరిణామాలు మన దేశ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ఆర్థిక సంక్షోభం దిశగా పయనిస్తున్న తీరును చూస్తున్నాం. వరుసగా స్టాక్ మార్కెట్లు కుప్పకూలడం, విదేశీ పెట్టుబడుల ఉపసంహరణ, రూపాయి విలువ పతనం కొనసాగడం, ద్రవ్యోల్బణం అడ్డు అదుపులేకుండా పెరగడం, అంతర్జాతీయంగా ముడి చమురు ధరల పెరుగుదల, ఇవన్నీ కలిపి దేశ ఆర్థిక స్థితిపై తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నాయి. ఈ క్రమంలో దేశ ఆర్థిక వ్యవస్త బలోపేతానికి పొదుపు చర్యలు తీసుకోవాల్సిందే. కఠిన చర్యలకు ఉపక్రమించాలి. కేవలం కాన్వాయ్‌ల కార్లు రద్దుతో చేతులు దులుపుకుంటే సరిపోదు. ప్రధాన మంత్రి నరేంద్రమోడీ చేసిన పొదుపు సూచనలు పరిస్థితి తీవ్రతను మరింత స్పష్టం చేశాయి. స్టాక్‌మార్కెట్లు కుప్పకూలి, లక్షల కోట్ల రూపాయల సంపద ఆవిరి కావడం, విదేశీ పెట్టుబడు దారులు పెద్ద ఎత్తున నిధులు వెనక్కి తీసుకోవడం వంటి పరిణామాలన్నీ ఆర్థికసంక్షోభ తీవ్రతకు అద్దం పడుతున్నాయి.అదే సమయంలో ద్రవ్యోల్బణం పెరుగుతున్న తీరు మరింత ఆందోళనకరం. ఏప్రిల్‌లో రిటైల్ ద్రవ్యోల్బణం 3.48 శాతానికి చేరి 13 నెలల గరిష్ఠాన్ని నమోదు చేసింది. ఆహార ద్రవ్యోల్బణం 4.2 శాతానికి పెరగడం సామాన్య కుటుంబాల పై తీవ్రమైన భారం మోపుతోంది. పప్పుధాన్యాలు, కూరగాయలు, వంటనూనెలు, పాల ఉత్పత్తుల ధరలు వరుసగా పెరుగుతుండగా, ప్రజల ఆదాయం మాత్రం పెరగడం లేదు. దేశ వ్యాప్తంగా నిరుద్యోగం పెరుగు తుండటం, అసంఘటిత రంగంలో ఉపాధి క్షీణించడం, గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పనుల నిధులను తెగ్గోయడం వంటి చర్యలు ఇప్పటికే ప్రజల కొనుగోలు శక్తిని దారుణంగా దెబ్బతీశాయి. దీనికితోడు ఇప్పుడు పెట్రోల్, డీజిల్ ధరలు పెంచక తప్పదని సూచనలు చేస్తున్నారు. ఆర్‌బిఐ గవర్నర్ మల్హోత్రా కూడా ఇదే విషయం చెప్పారు. ధరాఘాతం నుండి ప్రజలకు ఊరటనిచ్చే చర్యలు తీసుకోవడానికి బదులుగా కేంద్ర ప్రభుత్వం మరింతగా భారాలు మోపేందుకు కసరత్తు చేయడం దారుణం! అంతర్జాతీయ ముడి చమురు ధరలు పెరుగుతుండటాన్ని సాకుగా చూపుతూ పెట్రో ఉత్పత్తుల ధరలు పెంచడానికి ఇప్పటికే సిద్ధమైంది. 'పెట్రో ధరలు పెరగవని నేను చెప్పలేను అంటూ సాక్షాత్తు కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్‌దీప్ సింగ్ పూరీ ప్రకటించారు. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు ఇదే మాదిరి కొనసాగితే పెట్రోల్, డీజిల్ ధరల పెంపు తప్పకపోవచ్చంటూ రిజర్వు బ్యాంకు గవర్నర్ సంజయ్ మల్హోత్రా చేసిన వ్యాఖ్యలతో దేశంలో పెట్రో మోత తప్పదని తేలిపోయింది. అయితే, ఏ స్థాయిలో ధరలు పెరుగుతాయి, ఎప్పటి నుండి పెరుగుతాయి అన్న అంశంపైనే స్పష్టత రావాల్సిఉంది. నాలుగేళ్లుగా పెట్రో ధరలు పెరగలేదంటూ తాజాగా చేయబోయే పెంపునకు సమర్ధనగా కేంద్రం చేస్తున్న వాదనలు ఏ మాత్రం సమర్ధనీయం కాదు. పెట్రో ధరలు పెరగ్గానే అమాంతంగా అన్ని వస్తువుల ధరలు పెరుగుతాయి. నిత్యావసరాలు ఆకాశాన్ని అంటుతాయి. కాబట్టి ప్రత్యామ్నాయ మార్గాలు ఆలోచించాలి. పొదుపు అన్నది ప్రజాప్రతినిదుల దుబారాలను తగ్గించడంతో మొదలు కావాలి. చమురు ధరలు పెరిగితే రవాణా వ్యయం పెరిగి, దాని ప్రభావం అన్ని వస్తువులపై పడటం ఖాయం. బంగారం కోనుగోళ్లను ఏడాదిపాటు నిలిపి వేయాలని ప్రధాని సూచించగా, కేంద్ర ప్రభుత్వం తాజాగా బంగారం, వెండిపై దిగుమతి సుంకాలను 6 నుండి 15 శాతానికి పెంచడం కూడా ప్రజలపై భారాలు మోపడం తప్ప మరోటి కాదు. ప్రజలు త్యాగాలు చేస్తే ప్రజాప్రతినిధులు ఎంజాయ్ చేయడం ఎంతవరకు సమంజసం. లక్షల్లో జీతు, భత్యాలు, ఉచిత బంగళాలు, కరెంట్ ఫ్రీ, ఫోన్లు ఫ్రీ ఎందుకో చెప్పాలి. ఇవన్నీ ప్రజలను ఉద్ధరించే చర్యలు ఎంతమాత్రం కావు. దీనికితోడు చిన్న మధ్య తరహా పరిశ్రమలు ఒత్తిడిలో ఉండటం, రైతాంగ ఆదాయం స్థిరంగా లేకపోవడం వంటి అంశాలు దేశ ఆర్థిక వృద్ధిని తీవ్రంగా దెబ్బతీస్తున్నాయి. ధరల నియంత్రణ చర్యలు, ఉపాధి హామీ, వ్యవసాయ, చిన్న పరిశ్రమల రక్షణపై దృష్టి పెట్టాలి. పొదుపును సీరియస్‌గా తీసుకుని ప్రజాప్రతినిధుల జీతాలు, పెన్షన్లు రద్దు చేయాలి. వారి విదేశీ ప్రయాణాలను, విమానాలను వేసుకుని ఊరేగడాన్ని, హెలకాప్టర్లు వేసుకుని ఊరూరా తిరగడాన్ని అడ్డుకోవాలి. ఇవి మాత్రమే దేశానికి మేలు చేస్తాయి. ఈ దిశగా విప్లవాత్మక చర్యలకు దిగాలి.

# ప్రాణాంతకంగా ఎబోలా..!?




మొదటిపేజీ తరువాయి..
కాంగో, ఉగాండాల్లో గతంలో ఇది వ్యాపించింది. ఎబోలా వైరస్ లక్షణాల విషయానికి వస్తే.. తీవ్రమైన నీరసం, జ్వరం, తలనొప్పి, వాంతులు, విరేచనలు, తీవ్రమైన రక్త స్రావం వంటి సింప్టమ్స్ కన్పిస్తాయి. ఈ వైరస్ ఒకరి నుండి మరొకరికి వ్యాప్తి చెందుతుందని వైద్య నిపుణులు చెబుతున్నారు. అందుకే సకాలంలో ఐసోలేషన్ , సరైన ఇన్ఫెక్షన్ కంట్రోల్ చర్యలు తీసుకోకపోతే అది వేగంగా వ్యాప్తి చెందే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. ఈ క్రమంలో డబ్ల్యూహెల్త్ వో హెల్త్ ఎమర్జెన్సీని ప్రకటించడం ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా ఆందోళన కల్గించే అంశంగా మారింది.

# భానుడి భగభగలు

మొదటిపేజీ తరువాయి..
ఉష్ణోగ్రతలు 41 నుండి 44 డిగ్రీల వరకు ఉండగా.. వచ్చే వారం రోజులపాటు పగటి ఉష్ణోగ్రతలు 45 డిగ్రీలు దాటవచ్చని అంచనా వేస్తున్నారు. ముఖ్యంగా చిన్నారులు, వృద్ధులు , అనారోగ్య సమస్యలు ఉన్నవారు జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. రేకుల ఇళ్లలో ఉండేవారు వేడిని తగ్గించుకోవడానికి ఇంటి రేకులపై ఎండుగడ్డి లేదా తడిపిన జనపనార సంచులు వేస్తే కాస్త ఉపశమనం ఉంటుంది. ఏపీలో మే 18న 28 మండలాల్లో వడగాలులు వీచనున్నాయి. మంగళవారం 84 మండలాల్లో తీవ్ర వడగాలులు వీచనున్నాయి. సోమవారం నాడు శ్రీకాకుళం జిల్లా ఆమదాలవలస, బూర్జ, నందిగం, పాతపట్నం, హిరమండలం, కంచిలి, సోంపేటలో.. విజయనగరం జిల్లాలో దత్తిరాజేరు, గంట్యాడ, బాడంగి, బొబ్బిలి, బొండపల్లి, మెరకముడిదాం, రామభద్రాపురం, సంతకవిటి, తెర్లాం, వంగరలో, మన్యం జిల్లాలోని జియ్యమ్మవలస, కొమరాడ, బలిజిపేట, గరుగుబిల్లి, గుమ్మలక్ష్మీపురం, కురుపాం, పాచిపెంట, పాలకొండ, సాలూరు, సీతంపేట, వీరఘట్టం మండలాల్లో వడగాలులు వీచనున్నాయి. ద్రోణి ప్రభావంతో మే 18న మన్యం, అల్లూరి, పోలవరం, కర్నూలు, అనంతపురం, చిత్తూరు జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ కేంద్రం అంచనా వేసింది.సాధారణంగా వేసవిలో చెమట ఎక్కువగా వస్తుంది. వచ్చే వారం ఎండ వేడికి చెమట రూపంలో శరీరం నుంచి ఎలక్ట్రోలైట్స్ ఎక్కువగా పోతుంటాయి. దాంతో తీవ్రమైన అలసట మిమ్మల్ని ఇబ్బంది పెడుతుంది. వీలైనంత ఎక్కువ నీరు తాగాలి. కొబ్బరి బొండం, మజ్జిగ, ఓఆర్‌ఎస్ , నిమ్మరసంలో కొద్దిగా ఉప్పు, చక్కెర కలుపుకుని తాగినా ప్రయోజనం ఉంటుంది. ఎండలో ప్రయాణించాల్సి వస్తే, బయటకు వెళ్లాల్సి వస్తే వెంట గొడుగు తీసుకెళ్లాలి. లేకపోతే తలకు టోపీ లేదా తెల్లటి బట్ట కట్టుకోవడం మంచిది. ముక్కు, చెవుల ద్వారా వేడి గాలి లోపలికి వెళ్లకుండా కర్చీఫ్ కట్టుకోవాలి. శరీరానికి గాలి ఆడేలా ఉండే వదులైన కాటన్ దుస్తులు ధరించడం ఎంతో మంచిది.బ్లడ్ ప్రెజర్ కంట్రోల్ కోసం కొన్ని రకాల మందులు వాడేవారిలో మూత్ర విసర్జన ఎక్కువగా ఉంటుంది. కనుక మూత్రం ద్వారా సోడియం, పొటాషియం బయటకు పోతాయి. ఇలాంటి వారు సాధారణం కంటే ఎక్కువ నీరు, పండ్ల రసాలు, ఇతర ద్రావణాలు తీసుకోవాలి.మే 19 నుంచి వారం రోజులపాటు వడగాలులు, మరోవైపు భానుడి ప్రతాపానికి ప్రజలు వడదెబ్బకు గురయ్యే అవకాశం అధికంగా ఉంటుంది. రోడ్డుపై కానీ, ఇంట్లో కానీ ఎవరైనా వడదెబ్బకు గురై అస్వస్థతకు లోనైతే.. వారిని వెంటనే చల్లటి ప్రదేశానికి తీసుకెళ్లాలి. శరీరాన్ని పూర్తిగా తడి గుడ్డతో తుడవాలి. వారికి గాలి బాగా ఆడేలా చూడాలి. ఓఆర్‌ఎస్ ద్రావణాన్ని తాగించి, అవసరమైతే హాస్పిటల్‌కు తీసుకెళ్లాలి. ఎవరికైనా వాంతులు, విరేచనాలు అవుతుంటే డాక్టర్ వద్దకు తీసుకెళ్లి చికిత్స చేయించాలి. తరువాత వైద్యుల సూచనలు పాటించి వారికి ఆహారం ఇవ్వాలి.



# బండి సంజయ్‌ను వెంటనే బర్తరఫ్ చేయాలి

మొదటిపేజీ తరువాయి..
వ్యగ్యంగా మాట్లాడారు. కేవలం నినాదాలకే పరిమితమైతే న్యాయం జరగదని మోదీని కోరారు. భారతదేశంలో మొట్టమొదటిసారి ఒక కేంద్ర మంత్రి కొడుకు మీద లుకౌట్ నోటీస్ ఇచ్చే పరిస్థితి వచ్చిందని గుర్తు చేశారు. కేంద్ర మంత్రిని ఇవాళ మీరు బర్తరఫ్ చేయకపోతే ఇక్కడ విచారణ సజావుగా జరిగే పరిస్థితి లేదని కేటీఆర్ స్పష్టం చేశారు. ఆ తప్పు చేసిన కొడుకుని ఎవరు తొమ్మిది రోజులు దాచిపెట్టారని ఏకీపారేశారు. ఇలాంటి వ్యక్తులు పదవుల్లో కొనసాగడం అది తెలంగాణకే కాదు, భారతదేశానికి కూడా అవమానకరమన్నారు.మైనర్ బాలికకు అన్యాయం చేసింది కేంద్ర మంత్రి కొడుకైతే, మైనర్ బాలిక తల్లిదండ్రుల్ని భయభ్రాంతులకు గురిచేసింది స్వయంగా కేంద్ర మంత్రి అని కేటీఆర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. బండి సంజయ్ పిలిచి, బెదిరించి, వాళ్లను మరి ఇబ్బంది పెట్టే ప్రయత్నం చేశారని గుర్తు చేశారు. ఇంత తీవ్రమైన కేసును నీరుగార్చే ప్రయత్నం చేసింది ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని ఏకీపారేశారు. హనీ ట్రాప్ అని, మీడియాను మనీ ట్రాప్ లో వేసి, మీడియాను గొంతు నొక్కి, వాళ్లను కూడా వార్తలు రానీయకుండా ముఖ్యమంత్రి, కేంద్ర మంత్రి ఇద్దరూ కలిసి దీనిలో భాగస్వాములు అయ్యారని కేటీఆర్ విమర్శలు గుప్పించారు. కేంద్ర మంత్రి సంజయ్ గారిని వెంటనే బర్తరఫ్ చేయకపోతే రేపు ఏ ఆడపిల్ల కూడా తనపై ఏదైన జరిగితే బైటకు రావడానికి ధైర్యం చేయదన్నారు. పెద్దవాళ్ళు తప్పించుకుంటారు, అధికారంలో ఉన్నవాళ్లకు ఇబ్బంది కాదు అనుకుంటే, ఏ ఆడకూతురు కూడా రేపు బయటికి వచ్చి మళ్ళీ కంప్లైంట్ చేయడానికి కూడా భయపడే పరిస్థితి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే కేంద్ర మంత్రిని తొలగించాలి, విచారణ నిష్పక్షపాతంగా జరిగేలా చూడాలన్నారు. కేంద్ర మంత్రి ఎన్ని రకాలుగా బెదిరింపులు, ఒత్తిళ్లు తెచ్చినా బాధిత బాలికకు తల్లి అండగా నిలబడిందన్నారు. కానీ ఆ తల్లితండ్రి అదరలేదు, బెదరలేదన్నారు. ముఖ్యమంత్రి, కేంద్ర మంత్రి ఇద్దరూ కుమ్మక్కై ఆ అమ్మాయికి అన్యాయం చేయాలనుకున్నా, ఆ తల్లిదండ్రి వెనకడుగు వేయలేదన్నారు. బండి సంజయ్ కొడుకు భగీరథ అనే కామాంధుని చేతిలో విలవిలలాడిన అమ్మాయికి న్యాయం చేయాలని చెప్పి ఆ తల్లిదండ్రి చేసిన పోరాటం గొప్పదన్నారు. వీరి కుటుంబంకు బీఆర్‌ఎస్ పార్టీ మహిళా నాయకత్వం, మన బీఆర్‌ఎస్ పార్టీ మహిళా విభాగానికి కూడా గట్టిగా చప్పట్లతో అభినందనలు చెప్పాలన్నారు. ఎక్కడికక్కడ పోరాటం చేసి, మహిళా కమిషన్, డీజీపీ, అంబేద్కర్ గారి దగ్గరికి వెళ్ళిపోయి మన మహిళా నాయకత్వం మొత్తం కాళికాదేవి లాగా విరుచుకపడి నిలదీశారన్నారు. మన పెద్దలు, మన పార్టీ జనరల్ సెక్రటరీ డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ గారి గట్టిగా కొట్లాడినారన్నారు. ఆ అమ్మాయి తరపున మన బీఆర్‌ఎస్ శ్రేణులు, మహిళా నాయకులు, విద్యార్థి సంఘాలు, సోషల్ మీడియా వారియర్స్ పోరాటం ఫలించిందన్నారు. ఈ క్రమంలో నిన్న మరి ఆయన లొంగిపోయిండో, అరెస్ట్ అయిండో అనే డ్రామా నడిచిందన్నారు. అందరి పోరాటం వలన మొత్తానికి ఇవాళ ఆ అమ్మాయికి కొంత న్యాయం జరిగే పరిస్థితి వచ్చిందని కేటీఆర్ పేర్కొన్నారు.

## ఉప్పల్ క్రాస్ రోడ్డు మూసివేత..

### 3 నెలలపాటు వాహనాల దారి మళ్లింపు

హైదరాబాద్ నగరంలో సుదీర్ఘ కాలంగా కొనసాగుతున్న ఎలివేటెడ్ కారిడార్‌లో పురోగతి లభించింది. ఈ కారిడార్‌లో ప్రధానమైన ఉప్పల్ ఫ్లైఓవర్ నిర్మాణం జరగనుంది. పిల్లర్ నిర్మాణ పనుల్లో భాగంగా ఉప్పల్ చౌరస్తాను మూసివేయనున్నారు. ఫ్లైఓవర్ పనులు చకచకా జరిగేలా ట్రాఫిక్ అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. నగరం నలువైపులా నుంచి రాకపోకలు సాగించే ఈ ప్రధాన మార్గం మూసివేతతో వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉంది. ఈ సందర్భంగా అధికారులు ట్రాఫిక్ మళ్లింపు చేశారు. ట్రాఫిక్ మళ్లింపు ఇలా ఉంది. అత్యంత రద్దీగా ఉండే ఉప్పల్ చౌరస్తాను ఆదివారం నుంచి తాత్కాలికంగా మూసివేశారు. ఉప్పల్ విద్యుత్ జంక్షన్ ప్రాంతంలో ఎలివేటెడ్ కారిడార్ పిల్లర్ నిర్మాణ పనుల్లో భాగంగా అధికారులు ఈ నిర్ణయం తీసుకున్నారు. ఆదివారం నుంచి ఉప్పల్ రింగ్ రోడ్ మీదుగా వరంగల్ వైపు వెళ్లే అన్ని రకాల వాహనాలను దారి మళ్లిస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. జీహెచ్‌ఎంసీ కార్యాలయం పక్కనున్న వరంగల్ బస్టాప్‌ను ఇప్పటికే ఉప్పల్ నల్ల చెరువు కట్ట వద్దకు మార్చిన విషయం విదితమే. హబ్సిగూడ నుంచి వరంగల్ వైపు వెళ్లే భారీ వాహనాలు హబ్సిగూడ చౌరస్తా నుంచి నాచారం, మల్లాపూర్, ఐవోసీ, చెంగిచర్ల మీదుగా వరంగల్ రహదారికి చేరుకోవాల్సి ఉంటుంది. చిన్న వాహనాలు ఉప్పల్ ఇందిరాగాంధీ పార్కునుంచి లిటిల్ ఫ్లవర్ వెనక దారి నుంచి వరంగల్ రహదారికి చేరుకోవచ్చు. వరంగల్ నుంచి ఉప్పల్ వైపు వచ్చే వాహనాలు ఉప్పల్ ఏషియన్ సినీ థియేటర్ ఎదుటి హెచ్‌ఎండీఏ రోడ్డు ద్వారా నాగోల్ రోడ్డుకు కలుపుతారు. ద్విచక్ర వాహనదారులు నాగోల్ మెట్రో పిల్లర్లు 812, 813 నుంచి ఉప్పల్, సికింద్రాబాద్ వైపు వెళ్లాల్సి ఉంటుంది. ఎలివేటెడ్ కారిడార్‌లో భాగంగా భారీ వాహనాలను కూడా దారి మళ్లించారు. నాగోల్ బ్రిడ్జి కింద నుంచి యూ టర్న్ చేసుకుని తిరిగి ఉప్పల్ వైపు రావాలి. వరంగల్ వైపు వెళ్లేవారు హెచ్‌ఎండీఏ లే అవుట్ నుంచి వరంగల్ హైవేకు చేరుకోవాలి. హైదరాబాద్‌కు వచ్చే వరంగల్ బస్సులు, లారీలు, భారీ వాహనాలన్నీ ఓఆర్ఆర్ మీదుగా హయత్‌నగర్ మీదుగా నగరానికి చేరుకోవాల్సి ఉంటుంది.



## నేడు కేరళం సీఎంగా వీడీ శతీశన్ ప్రమాణం..

మొదటిపేజీ తరువాయి..
సెంట్రల్ స్టేడియంలో కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ ప్రభుత్వం కొలువు దీరనుంది. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు వీడీ సతీశన్ కేరళ 13వ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఆయనతో పాటు 20 మంత్రులు కూడా ఒకేసారి ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని కేరళ గవర్నర్ రాజేంద్ర అర్లేకర్ నిర్వహిస్తారు. ఆయన తమిళనాడు అదనపు ఛార్జ్ కూడా చూస్తున్నారు. ఇటీవల జరిగిన కేరళ అసెంబ్లీ ఎన్నికల్లో యునైటెడ్ డెమొక్రటిక్ ఫ్రంట్ 102 స్థానాల్లో అఖండ విజయం సాధించి నిర్ణయాత్మక మెజారిటీని కైవసం చేసుకుంది. కాంగ్రెస్ పార్టీ ఒంటరిగా 63 స్థానాలు సాధించి ఏకైక అతిపెద్ద పార్టీగా అవతరించింది. కాగా, గత 2021 ఎన్నికల్లో 99 స్థానాలతో అధికారంలోకి వచ్చిన లెఫ్ట్ డెమొక్రటిక్ ఫ్రంట్ ఈసారి కేవలం 35 స్థానాలకే పరిమితమై భారీ పరాజయాన్ని చవిచూసింది. ముఖ్యమంత్రి కాకుండా కాంగ్రెస్ నుంచి 11 మంది మంత్రులు మంత్రి వర్గంలో ఉంటారు. ×ఖమీా నుంచి ఐదుగురు, జోసెఫ్ నేతృత్వంలోని కేరళ కాంగ్రెస్, జాకబ్ నేతృత్వంలోని కేరళ కాంగ్రెస్, ాూ, జవీూ నుంచి ఒక్కొక్కరు ఉన్నారు. మొత్తం 21 మంది ఉన్న క్యాబినెట్‌లో 14 మంది కొత్తవారు. వీరిలో ఇద్దరు మహిళలు, ూజ సమాజానికి చెందిన ఇద్దరు ఉన్నారు. సామాజిక, ప్రాంతీయ సమతుల్యాన్ని దృష్టిలో ఉంచుకుని జాబితా ఖరారు చేశారు. ఈ కేబినెట్ జాబితాలో ప్రముఖ కాంగ్రెస్ నాయకులు రమేష్ చెన్నితాల, కేపీసీసీ చీఫ్ సన్నీ జోసెఫ్, కె. మురళీధరన్ వంటి దిగ్గజాలకు చోటు లభించింది. మంత్రివర్గ ప్రకటనతో పాటు, అసెంబ్లీలోని కీలక పదవులను కూడా యూడీఎఫ్ ఖరారు చేసింది. సీనియర్ శాసనసభ్యుడు తిరువంచూర్ రాధాకృష్ణన్‌ను కేరళ అసెంబ్లీ స్పీకర్‌గా ఎన్నుకోగా, షానిమోల్ ఉస్మాన్ డిప్యూటీ స్పీకర్‌గా బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీ వాద్రా హాజరుకానున్నారు. అలాగే తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, కర్ణాటక సీఎం సిద్దరామయ్య, డిప్యూటీ సీఎం డి.కె. శివకుమార్, హిమాచల్ ప్రదేశ్ సీఎం సుఖ్‌విందర్ సింగ్ సుఖు హాజరవుతారు. తమిళనాడు సీఎం జోసెఫ్ విజయ్‌కి ఆహ్వానం అందింది. మాజీ సీఎం పినరయి విజయన్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాజీవ్ చంద్రశేఖర్ తదితరులు కూడా హాజరుకానున్నట్లుగా తెలుస్తోంది.

## సుప్రీంకోర్టు న్యాయమూర్తుల సంఖ్య పెంపు

మొదటిపేజీ తరువాయి..
సంఖ్య 34గా ఉండగా ప్రస్తుత పెంపుతో ఆ సంఖ్య 38కి చేరింది. సుప్రీంకోర్టు న్యాయమూర్తుల సంఖ్యను పెంచే ముసాయిదా బిల్లుకు కేంద్ర మంత్రివర్గం మే 5న ఆమోదం తెలిపింది. సుప్రీం కోర్టు (న్యాయమూర్తుల సంఖ్య) చట్టం, 1956ను సవరిస్తూ న్యాయ మంత్రిత్వ శాఖ శనివారం ఈ ఆర్డినెన్స్‌ను నోటిఫై చేసింది. రాబోయే పార్లమెంటు వర్షాకాల సమావేశాల్లో ఇందుకు అనుగుణంగా బిల్లు ప్రవేశపెట్టనున్నారు. సుప్రీంకోర్టులో పేరుకుపోయిన కేసుల భారాన్ని తగ్గించి, ప్రజలకు సత్వర న్యాయం అందించే లక్ష్యంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వం వెల్లడించింది. ప్రస్తుతం సుప్రీంకోర్టులో 92 వేలకుపైగా కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. ఈ నేపథ్యంలో, న్యాయమూర్తుల సంఖ్యను పెంచడం ద్వారా కేసుల విచారణను వేగవంతం చేయవచ్చని కేంద్రం భావిస్తోంది. ఈ ఆర్డినెన్స్ ద్వారా 'సుప్రీంకోర్టు (న్యాయమూర్తుల సంఖ్య) చట్టం, 1956'లోని సెక్షన్ 2ను సవరించారు. దీని ప్రకారం భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) కాకుండా ఇతర న్యాయమూర్తుల సంఖ్య 33 నుంచి 37కు పెరిగింది. దీంతో సీజేఐతో కలిపి మొత్తం న్యాయమూర్తుల సంఖ్య 38కి చేరింది. ప్రస్తుతం పార్లమెంట్ సమావేశాలు జరగనందున, రాజ్యాంగంలోని ఆర్టికల్ 123 కింద కేంద్ర ప్రభుత్వం ఈ ఆర్డినెన్స్‌ను జారీ చేసింది. రాబోయే పార్లమెంట్ సమావేశాల్లో దీనికి సంబంధించిన బిల్లును ప్రవేశపెట్టి చట్టరూపం కల్పించనున్నట్లు కేంద్ర మంత్రి అశ్వనీ వైష్ణవ్ తెలిపారు. ఈ తాజా నిర్ణయంతో ఏర్పడిన నాలుగు అదనపు న్యాయమూర్తుల పోస్టుల భర్తీకి సుప్రీంకోర్టు కొలీజియం త్వరలో పేర్లను సిఫార్సు చేసే ప్రక్రియను ప్రారంభించనుంది.



## రైతులకు అండగా కొనుగోలు కేంద్రాలు

**- ఎమ్మెల్యే అనిల్ జాదవ్**



**నేరడిగొండ, మే 17 (ప్రజాజ్యోతి) :** మండలంలోని కుమారి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర మార్క్ఫెడ్ ఆధ్వర్యంలో, పీఏసీఎస్ కుమారిలో ఏర్పాటు చేసిన జొన్నల కొనుగోలు కేంద్రాన్ని ఆదివారం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కేంద్రానికి జొన్నలు తీసుకొచ్చిన రైతును ఎమ్మెల్యే శాలువాతో సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ.. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఎకరానికి కేవలం 10 క్వింటాళ్లు మాత్రమే కాకుండా, రైతులు పండించిన పంట మొత్తాన్ని, అంటే ఎకరానికి 25 క్వింటాళ్ల చొప్పున కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. రైతులు అధైర్యపడకుండా కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పిఏసిఎస్ చైర్మన్ మందుల రమేష్, సర్పంచ్ అగ్గిమల్ల గోదావరి లస్మన్న, ఉప సర్పంచ్ ఆడేపు రవి,సీఈఓ ప్రవీణ్, వి.చంద్రశేఖర్, కమలాకర్ రెడ్డి, జి.చంద్రశేఖర్ రెడ్డి, బాధ వెంకటరమణ, బి అరుణ గౌడ్, పోట్టవతి శ్రీనివాస్, అత్రం లక్ష్మణ్ వార్డు సభ్యులు జి సంతోష్, వి సాయి కిరణ్, సంబు, మండల నాయకులు మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్, మాజీ జెడ్పిటిసి గడ్డం భీమ్ రెడ్డి, ఎలేటి రవీందర్ రెడ్డి, పండరి, శివారెడ్డి, ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ కార్యకర్తలు మరియు స్థానిక రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## భక్తి భావం చాటుకున్న కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఆడే గజేందర్


**తేజపూర్ రామాలయ మండపానికి 10 లక్షలు కేటాయింపు**



**నేరడిగొండ, మే 17 (ప్రజా జ్యోతి) :** నేరడిగొండ మండలంలోని తేజాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో నూతనంగా నిర్మాణంలో ఉన్న రామాలయానికి అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తానని బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ హామీ ఇచ్చారు. తేజాపూర్ గ్రామానికి చెందిన గ్రామ పెద్దలు, రామాలయ కమిటీ సభ్యులు ఆదివారం ఆడే గజేందర్ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆలయ నిర్మాణ ప్రగతిని వివరించి, తమ వంతు ఆర్థిక సాయం, సహకారం అందించాలని కోరారు. గ్రామస్తుల విన్నపానికి సానుకూలంగా స్పందించిన ఆడే గజేందర్ రామాలయ మందిర అభివృద్ధికి తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఇందులో భాగంగా ఆలయ ప్రాంగణంలో రూ.10 లక్షల వ్యయంతో నూతన మండపం నిర్మిస్తామని, ఇందుకు సంబంధించిన భూమిపూజ కార్యక్రమాన్ని త్వరలోనే ఘనంగా నిర్వహిస్తామని ప్రకటించారు. తమ విజ్ఞప్తికి తక్షణమే స్పందించి మండప నిర్మాణానికి నిధులు కేటాయించినందుకు గాను తేజాపూర్ గ్రామ పెద్దలు, రామాలయ కమిటీ సభ్యులు ఆడే గజేందర్ కి ప్రత్యేక కృతజ్ఞతలు మరియు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు మరియు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరల పెంపుపై సింగరేణి విశ్రాంత ఉద్యోగుల ఆగ్రహం

- కళ్లకు నల్ల రిబ్బన్లు కట్టుకుని నిరసన
- పెంచిన ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్




**మంచిర్యాల, 17,మే (ప్రజాజ్యోతి) :** కేంద్రంలోని బీజేపీ, ఎన్డీఏ ప్రభుత్వం పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను పెంచడంపై మంచిర్యాల జిల్లా సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం నిరసన కార్యక్రమంను నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని ఐబీ చౌరస్తా, అంబేద్కర్ విగ్రహం ఆవరణలో కళ్లకు నల్ల రిబ్బన్లు కట్టుకుని ఆందోళన చేపట్టారు. పెంచిన ఇంధన, గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా వ్యవహరిస్తూ పేద, మధ్య తరగతి ప్రజలపై పన్నుల భారం మోపుతోందని విమర్శించారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరల పెంపుతో నిత్యావసర వస్తువుల ధరలు కూడా పెరిగి సామాన్య ప్రజల జీవనం మరింత భారంగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.పశ్చిమ ఆసియాలో యుద్ధ పరిస్థితుల కారణంగా ధరలు పెంచాల్సి వస్తోందని కేంద్ర ప్రభుత్వం చెప్పడం బాధాకరమన్నారు. యుద్ధ నివారణకు చర్యలు తీసుకోవాల్సిన ప్రభుత్వం ప్రజలపై భారం మోపడం ద్వారా మధ్యతరగతి ప్రజల నడ్డి విరుస్తోందని ఆరోపించారు.పెంచిన ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం, తెలంగాణ ఉద్యమ కారుల ఐక్య వేదిక అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య, ఉపాధ్యక్షులు భీమ్సేన్, కార్యదర్శి సతీష్, నాయకులు భిక్షపతి, అశోక్, రాజేశం, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## పేదల సొంతింటి కల సాకారం

- విజయలక్ష్మి - శేఖర్ దంపతుల ఇంటి నిర్మాణానికి శ్రీకారం
- మాజీ సర్పంచ్ దత్తు చేతుల మీదుగా స్లాబ్ పనులు షురు



**ఆసిఫాబాద్ మే 17 ప్రజా జ్యోతి :** తెలంగాణ రాష్ట్రంలో పేదల సొంతింటి కలను సాకారం చేస్తూ ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా గుండి గ్రామ పంచాయతీ పరిధిలో లబ్ధిదారుల ఇంటి నిర్మాణ పనులు ఊపందుకున్నాయి. గుండి గ్రామంలో బొమ్మకంటి విజయలక్ష్మి - శేఖర్ దంపతులకు మంజూరైన ఇందిరమ్మ ఇంటి స్లాబ్ పనులను శుక్రవారం గ్రామ మాజీ సర్పంచ్ సెండే దత్తు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు పక్కా గృహాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ పటేల్ రాజు పటేల్, మాజీ ఉప సర్పంచ్ బట్టుపల్లి శేషాద్రి, బొమ్మకంటి భారతి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు తిరుసుల్ల సత్యన్న, రస్పల్లి కుమార్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడుల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య

**విద్యా వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**






**నిర్మల్ జిల్లా ప్రతినిధి, మే 17, (ప్రజాజ్యోతి) :** ప్రభుత్వ బడుల్లో చదివే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అన్నారు. ఆదివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన "ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక" విద్యా వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించిన కలెక్టర్, జిల్లాలో విద్యా వారోత్సవాలను ఘనంగా నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు, పోషకులు పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేశారని అన్నారు. ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు అన్ని వసతులు కల్పిస్తోందని, నిష్ణాతులైన ఉపాధ్యాయులు విద్యాబోధన అందిస్తున్నారని చెప్పారు. తాను కూడా ప్రభుత్వ బడుల్లోనే విద్యాభ్యాసం పూర్తి చేసుకున్నానని పేర్కొన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదివి అనేక మంది ప్రపంచస్థాయిలో ఉన్నత స్థానాలకు చేరుకున్నారని తెలిపారు. విద్యార్థులు చదువుతో పాటు ఆటలు, పాటలు, యానిమేషన్, డాన్స్, పెయింటింగ్ వంటి రంగాల్లోనూ ప్రతిభ కనబర్చాలని సూచించారు. విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాలను ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు గుర్తించి ప్రోత్సహించాలని కోరారు. ఈ ఏడాది పదో తరగతి, ఇంటర్మీడియట్ ఫలితాల్లో జిల్లా విద్యార్థులు మంచి ప్రతిభ కనబర్చారని, ఇది జిల్లాకు గర్వకారణమని అన్నారు. భవిష్యత్తులో మరింత మెరుగైన ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. పదో తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన ప్రభుత్వ విద్యాసంస్థల విద్యార్థులు, ఉపాధ్యాయులను ఈ సందర్భంగా నగదు బహుమతులు, ప్రశంసా పత్రాలతో సత్కరించారు. చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి భోజన్న, ఏసీజీఈ పరమేశ్వర్, అధికారులు, ఎంఈఓలు, విద్యార్థులు, పోషకులు తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి డ్రగ్స్ విక్రయించే వారి సమాచారం ఇస్తే వారి వివరాలు గోప్యంగా ఉంచుతాం - ఎస్సై శ్రావణి




**లక్ష్మణ చాంద, 17 (ప్రజాజ్యోతి) :** మండలంలోని చామన్ పల్లి గ్రామంలో స్తానిక సర్పంచ్ అయిట్ల లక్ష్మి ఆధ్వర్యంలో శనివారం రోజున రాత్రి సమయంలో తిరునగరి కళావేదిక ద్వార ఏర్పాటు చేసిన మూడనమ్మకాల నిర్మూలన, సైబర్ క్రైం, గంజాయి నిషేదం, డ్రగ్స్, డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్మూలన, అన్ లైన్ గేమ్స్ వలన నష్టాలు తదితరవాటిపై ఏర్పాటు చేశారు. ఈ అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్సై శ్రావణి హాజరయ్యారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలు మూఢనమ్మకాలను నమ్మవద్దని చదువుకున్న ప్రతి యువకులు ఈ కార్యక్రమం ద్వార చైతన్యవంతులై చదువురాని వ్యక్తులకు వివరించాలన్నారు. మంత్రాలు,తంత్రాలు పచ్చి అబద్ధం అని అన్నారు. నేరాలు జరగకూడదంటే ప్రతి గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. సైబర్ క్రైం జరగకూడదంటే అనవసరమైన లింకులను ఒపెన్ చేయకూడదని,ఇతరులకు వ్యక్తిగత సమాచారం చెప్పకూడదన్నారు. మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని, హెల్మెట్ తప్పని సరిగా దరించాలని, మద్యం త్రాగి వాహనాలు నడపకూడదని అన్నారు. డ్రగ్స్ పట్ల మీ పిల్లలూ బానిసలూ కాకుండా చూసుకోవాల్సిన బాద్యత తల్లిదండ్రులదేనని అన్నారు. అలాగే గంజాయి, డ్రగ్స్, ఇతర మత్తుపదార్థాలను విక్రయించే వారి సమాచారం ఇవ్వాలని ఆలా సమాచారం ఇచ్చిన వ్యక్తుల పేర్లను గోప్యంగా ఉంచాతామని అన్నారు.విజ్ఞానం పెంచుకుంటే మోసపోకుండా ఉంటామని తెలిపారు. కాబట్టి పత్రికలు, మీడియా, సోషల్ మీడియా ద్వార చైతన్యవంతులు కావాలని అన్నారు. ఈ కార్య క్రమాన్ని ఏర్పాటుచేసిన చామన పెల్లి సర్పంచ్ అయిట్ల లక్ష్మిని,మిమిక్రి ఆర్టిస్ట్ సుధాకర్ను అభినందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన ఎస్సైకి గ్రామస్తులు పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో స్తానిక ఉప సర్పంచ్ గంగారెడ్డి,చింతల్ చాంద సర్పంచ్ పుట్నాలు ఓడ్నాల వెంకట్, మాజీ సర్పంచ్ పడిగెల గంగాధర్, నాయకులు అయిట్ల సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# చట్ట విరుద్ధ కార్యకలాపాలకు పాల్పడితే రౌడీషీట్లు ఓపెన్ చేసి పీడీ యాక్ట్ అమలు చేస్తాం





**పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**


**మంచిర్యాల, 17, మే (ప్రజాజ్యోతి) :** ప్రజలు శాంతిభద్రతల పరిరక్షణలో పోలీస్ శాఖకు సహకరించాల ని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా కోరారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మంచిర్యాల జోన్, మంచిర్యాల పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో హమాలీవాడ పోచమ్మ గుడి ప్రాంతంలో శనివారం రాత్రి కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమాన్ని నిర్వహించారు.పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పర్యవేక్షణలో మంచిర్యాల డీసీపీ ఎ. భాస్కర్, ఏసీపీ ఆర్. ప్రకాష్ ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా గంజాయి అక్రమ రవాణా, నిల్వ, సరఫరాపై ప్రత్యేక నిఘా, నేరాల నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణ కోసం అనుమానాస్పద ప్రాంతాలు, ఇళ్లలో తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా సీపీ కాలనీ ప్రజలతో ప్రత్యక్షంగా మాట్లాడి స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఏదైనా సమస్య లేదా చట్టవ్యతిరేక కార్యకలాపా లకు సంబంధించిన సమాచారం ఉంటే డయల్-100 కు లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందిన వెంటనే స్పందిస్తామని తెలిపారు. నేరాల నియంత్రణకు ప్రజల సహకారం ఎంతో అవసర మన్నారు.గతంలో రాత్రి వేళల్లో పోలీసులు పిలిస్తే ప్రజలు దూరంగా వెళ్లిపోయే వారని, ప్రస్తుతం పోలీసుల పిలుపుకు స్పందించి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరు కావడం ఆనందంగా ఉందన్నారు. ప్రజలు పోలీసులతో మాట్లాడడం, వారి విధులను అర్థం చేసుకోవడం మంచి పరిణామమని తెలిపారు. ప్రజలు, పోలీసుల మధ్య సమన్వయం బలపడితే సమాజంలో నేరాల నియంత్రణ మరింత సమర్థవంతంగా జరుగుతుందని తెలిపారు. ఇతర రాష్ట్రాలకు చెందిన వారికి ఇళ్లు అద్దెకు ఇచ్చినా లేదా పనుల్లో పెట్టుకున్నా వారి పూర్తి వివరాలు సేకరించాలని సూచించారు. అనుమానాస్పద వ్యక్తుల సమాచారం పోలీసులకు అందించా లని కోరారు. కొందరు ఇతర ప్రాంతాల నుంచి వచ్చి నేరాలకు పాల్పడు తున్న సందర్భాలు ఉన్నాయని, అందువల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. మహిళల భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని, షీ టీమ్లు, భరోసా సెంటర్లు నిరంతరం పనిచేస్తున్నాయని సీపీ తెలిపారు.

మహిళలు వేధింపులు, హింసకు గురైతే వెంటనే డయల్-100కు సమాచారం అందించాలని సూచించారు. అవసరమైతే షీ టీమ్ సిబ్బందిని పంపించి సహాయం అందిస్తామని చెప్పారు. భయరహిత, ప్రశాంత వాతావరణం కల్పించడం పోలీస్ శాఖ బాధ్యత అన్నారు. గంజాయి వంటి మాదకద్రవ్యా లను ఇతర ప్రాంతాల నుంచి తీసుకువచ్చి యువతను వ్యసనాలకు గురిచేస్తున్నారని, ఇది చట్టవిరుద్ధమైన చర్య అని హెచ్చరించారు. గంజాయి అక్రమ రవాణా, నిల్వ, విక్రయాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటా మని, అవసరమైతే రౌడీషీట్లు ఓపెన్ చేసి పీడీ యాక్ట్ అమలు చేస్తామని స్పష్టం చేశారు.యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచిస్తూ, వ్యసనాలకు గురైన వారికి ప్రభుత్వ సహకారంతో మెడికల్ కళాశాలలో ప్రత్యేక డీ-అడిక్షన్ వార్డులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అవసరమైతే అలాంటి వారిని చికిత్స కోసం అక్కడికి పంపిస్తామన్నారు. రాబోయే బక్రీద్ పండుగ నేపథ్యంలో పోలీస్ అధికారులకు ప్రత్యేక ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. మత సామరస్య వాతావరణంలో శాంతి యుతంగా పండుగలు జరుపుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సీఐలు ప్రమోద్ రావు, రమణమూర్తి, ఆకుల అశోక్, మహిళా పోలీస్ స్టేషన్ సీఐ సత్యనారాయణ, ఎస్సైలు, కార్పొరేటర్లు నల్ల శంకర్, పూదరి ప్రభాకర్, సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

# ముద్ర లేని ముక్క తినేదేల! ప్రజల ప్రాణాలతో చెలగాటం!




**మంచిర్యాలరూరల్ మే17(ప్రజాజ్యోతి) :** మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో అక్రమమార్గంలో మేక మాంసం విక్రయాలు రోజురోజుకు పెరుగుతూ ప్రజారోగ్యానికి పెద్ద ముప్పుగా మారుతున్నాయి. గత పురపాలక సంఘంలో ఏర్పాటు చేసిన జంతు వధశాలల్లో వైద్యుల పర్యవేక్షణలో ధృవీకరించిన మాంసం మాత్రమే విక్రయించాల్సి ఉండగా, కొందరు వ్యాపారులు నిబంధనలను తుంగలో తొక్కి ఎక్కడ పడితే అక్కడ మేకలను వధించి మాంసం అమ్ముతున్నారనే ఆరోపణలు ప్రజల్లో తీవ్రంగా వినిపిస్తున్నాయి.పాత మంచిర్యాల, వేంపల్లి, బెల్లంపల్లి చౌరస్తా, ఐబీ చౌరస్తా, హైటెక్ సిటీ, బైపాస్ రోడ్డు, నస్పూర్, సిసిసి కార్నల్, శ్రీరాంపూర్ ప్రాంతాల్లో బహిరంగంగా జరుగుతున్న మాంసం విక్రయాలు ప్రజల్లో భయాందోళనలు రేకెత్తిస్తున్నాయి. రహదారుల పక్కనే ధూళి,దుమ్ము, వాహనాల పొగ మధ్య మాంసం విక్రయించడం ద్వారా ప్రజలకు ప్రమాదకరమైన వ్యాధులు సోకే అవకాశాలు ఉన్నాయని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం పశువైద్యుల ధృవీకరణ లేకుండా మాంసం విక్రయించడం నేరం. అయినప్పటికీ అక్రమ వ్యాపారస్తులు ఎలాంటి భయమూ లేకుండా బహిరంగంగా ఈవ్యాపారం కొనసాగించడం వెనుక అధికారుల నిర్లక్ష్యమే కారణమనే విమర్శలు వినిపిస్తున్నాయి. కార్పొరేషన్ శానిటరీ విభాగం,హెల్త్ అధికారులు,ఫుడ్ సేఫ్టీ అధికారులు కళ్లుమూసుకుని ఉండటంతో అక్రమ మాంసం మాఫియా రెచ్చిపోతుందనే ఆరోపణలు బలపడుతున్నాయి.ఇంకా ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే... ప్రజల ఆరోగ్యంతో ఆడుకుంటూ ధృవీకరణ లేని మాంసాన్ని ఒక కిలోకు రూ.800 నుంచి రూ.1000 వరకు విక్రయిస్తూ భారీగా దోపిడీ చేస్తున్నారని స్థానికులు మండిపడుతున్నారు. ప్రజలు డబ్బు చెల్లించి కొనేది మాంసమా? లేక వ్యాధులా? అనే ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి. జంతు వధశాలల్లో పరిశుభ్రత, వైద్య పరీక్షలు, అధికారిక ముద్రలతో విక్రయించాల్సిన మాంసం బదులు బహిరంగ రోడ్లపై కోసిన మాంసం మార్కెట్కు రావడం వెనుక పెద్ద స్థాయి అక్రమ వ్యవస్థ పనిచేస్తోందా? అనే అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి. అధికారులు కఠిన చర్యలు తీసుకోకపోతే భవిష్యత్తులో ప్రజారోగ్య విపత్తు సంభవించే ప్రమాదం ఉందని సామాజిక వర్గాలు హెచ్చరిస్తున్నాయి. ఇప్పటికైనా మున్సిపల్ కార్పొరేషన్ శానిటేషన్ ఇన్స్పెక్టర్, శానిటేషన్ సూపర్వైజర్, కార్పొరేషన్ కమీషనర్, పోలీస్ విభాగం సంయుక్తంగా ప్రత్యేక తనిఖీలు నిర్వహించి అక్రమ మాంసం విక్రయదారులపై జరిమానాలతో పాటుగా క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ప్రజల ప్రాణాల కంటే అక్రమార్కుల లాభాలే ముఖ్యమా? అనే ప్రశ్నలకు అధికారులు సమాధానం చెప్పాల్సిన సమయం ఆసన్నమైంది.



## టెన్త్ టాపర్లకు ఘన సన్మానం




**నేరడిగొండ మే 17 (ప్రజాజ్యోతి):** మండలంలోని కుమారి గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో పదవ తరగతి ఫలితాల్లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థినులకు ఘన సన్మానం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మధుసూదన్ రెడ్డి, గ్రామ సర్పంచ్ అగ్గిమల్ల గోదావరి లస్మన్న, ఉప సర్పంచ్ ఆడెపు రవి, పాఠశాల చైర్మన్ కీర్తి గౌడ్లతో కలిసి టెన్త్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినులు ఆకుల చైత్ర, ఎస్.అర్చన, టి.గంగోత్రిలను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగ ప్రధానోపాధ్యాయులు మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ.. పదవ తరగతి ఫలితాల్లో ఘన విజయం సాధించి, పాఠశాల కీర్తి ప్రతిష్టలను మరింత పెంచిన విద్యార్థినులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. రాబోయే రోజుల్లో వీరు మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, ఉపాధ్యాయులు టాకూర్ గంగా సింగ్, సి ఆర్ పి సురేందర్ గ్రామస్తులు తదితరులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## లక్ష్మణ్ను పరామర్శించిన తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం నాయకులు



**మంచిర్యాల, 17, మే (ప్రజా జ్యోతి) :** మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియా క్వాలిటీ డిపార్ట్మెంట్ లో సీనియర్ అసిస్టెంట్గా విధులు నిర్వహిస్తున్న కురుమళ్ళ లక్ష్మణ్ కు గుండెకు రెండు స్టెంట్లు వేసిన నేపథ్యంలో, మంచిర్యాలలోని టచ్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్న ఆయనను తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మిర్యాల రాజి రెడ్డి ఆదివారం పరామర్శించారు.ఈ సందర్భంగా సంఘం ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి సురేందర్ రెడ్డి , వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసు రామ్మూర్తి , కేంద్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి పెండ్లి అన్వేష్ రెడ్డి లు కూడా పాల్గొన్నారు.లక్ష్మణ్ ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్న నాయకులు, ఆయన త్వరగా కోలు కోవాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, సంఘం తరఫున పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

## కన్నీరు కారుస్తున్న రాళ్ళవాగు వేదనకు కారకులెవారు!



**మంచిర్యాలరూరల్ మే 17 (ప్రజాజ్యోతి) :** మంచిర్యాల పట్టణంలోని బైపాస్ రోడ్డు ఆవరణలోని అయ్యప్ప స్వామి దేవాలయం వెనుక భాగంలో రాళ్ళవాగులో వేసవి ఎండల తీవ్రతకు నీటిశాతం తగ్గింది.రాళ్ళవాగులో నీరు లేకపోవడంతో పట్టణంలోని చెత్త,చేదారాలు, ప్లాస్టిక్ కవర్లు వాగులో పడవేస్తున్నారు.కార్పొరేషన్ శానిటేషన్ అధికారుల లోపంతో రాళ్ళవాగులో వ్యర్థాలతో అపరిశుభ్ర వాతావరణం లో నిండి నిర్లక్ష్యానికి నిదర్శనంగా దర్శనమిస్తున్నాయి.ప్రజల ఆరోగ్యానికి ముప్పుగా మారుతున్న ఈపరిస్థితిని చూసి కార్పొరేషన్ కమీషనర్,ఇరిగేషన్ శాఖల అధికారుల మనసు కరగడం లేదు.రాబోయే వర్షాకాలంలో ఈచెత్త నీటిలో కలిసే ప్రమాదం పెరిగి కాలుష్యంతో క్యాన్సర్ వంటి తీవ్రమైన వ్యాధులు వ్యాపించే అవకాశాలు ఉన్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.పట్టణ పరిశుభ్రత, ప్రజారోగ్యం విషయంలో కార్పొరేషన్ అధికారులతో పాటుగా ఇరిగేషన్ శాఖ సమన్వయం లేకపోవడమే ఈదుస్థితికి కారణమనే అభిప్రాయాలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి.సమస్య మరింత తీవ్రరూపంలో దాల్చక ముందే అధికారులు తక్షణ చర్యలు తీసుకుని రాళ్ళవాగులోని వ్యర్థాలను తొలగించి శాశ్వత పరిష్కారం చూపాలని స్థానికులు అధికారులను డిమాండ్ చేస్తున్నారు.

# అసంపూర్తి రోడ్డు పనులను వెంటనే పూర్తి చేయాలి .

నారాయణపేట ప్రతినిధి మే 17 ప్రజా జ్యోతి అప్పక్పల్లి కోటకొండ కోయిలకొండ రెండు వరుసల రోడ్డు నిర్మాణ పనులు అర్ధాంతరంగా కాంట్రాక్టర్ గారు నిలిపివేయడంతో కోటకొండ





మరియు అభంగాపూర్ పూర్, తిర్మలాపూర్, బండగొండ, బొమ్మనపాడు, అమ్మిరెడ్డిపల్లి తదితర గ్రామాల ప్రజలకు ప్రయాణం నరకప్రాయంగా మారిందని కోటకొండ గ్రామములో గురువారము రోజు కరపత్రం ప్రచారం సందర్భంగా బొమ్మను పాడు, అమ్మి రెడ్డి పల్లి గ్రామంలో మే 25వ తేదీన బైక్ యాత్రను విజయవంతం చేయాలని కరపత్రాలను విడుదల చేస్తున్న సందర్భంగా ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బొమ్మను పాడు బలరాం అధ్యక్షతన నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం జిల్లా నాయకులు గుండెగారి దస్తప్ప, కే కాశప్ప, నరహరి మాట్లాడుతూ రోడంత గుంతల మయంగా మారిందని గుంతలను తప్పించుకోలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. అసంపూర్తి రోడ్డు పనులను వెంటనే పూర్తి చేయాలని కోరుతూ భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మే 25న కోటకొండ గ్రామంలోని భగత్ సింగ్ విగ్రహం నుంచి నారాయణపేట జిల్లా కలెక్టర్ వరకు బైక్ యాత్ర నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. గుంతల రోడ్ల వల్ల ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. బతుకుదెరువు కోసం తెచ్చుకున్న ఆటోల వాళ్ల పరిస్థితి మాత్రం వచ్చిన ఆదాయం అంతా ఆటో రిపైర్లకే ఖర్చయితున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. రోడ్ల విషయంలో ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ ఈ బైక్ యాత్ర జరుగుతున్నాయని బైక్ యాత్రలో ప్రజలందరూ భాగస్వామ్యమై ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చేందుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. గ్రామంలో కరపత్రలు పంపిణీ చేసి కార్యక్రమానికి సంసిద్ధం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా నాయకులు చుక్క గోవిందు, గోటూరు మల్లేష్ బొమ్మనపాల్ సిపిఎం నాయకులు కనకప్ప, జనార్ధన్, ఆటో డ్రైవర్ యూనియన్ అనుమంతు, జన్ను, తిమ్మప్ప, అబ్దుల్, అమ్మిరెడ్డిపల్లి నాయకులు కనకప్ప, కొండప్ప, నరేష్ ప్రయాణం నరకప్రాయంగా మారిన రోడ్ల దుస్థితిపై సిపిఎం పార్టీ చేస్తున్న సమరానికి ప్రజలందరూ మద్దతుగా నిలవాలని కోరారు . ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ నాయకుడిని పరామర్శించిన ఎమ్మెల్యే

పెబ్బేరు, మే 17 (ప్రజాజ్యోతి):
పెబ్బేరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గుమ్మడం వెంకట్రాంరెడ్డి ఇటీవల ఇంటి వద్ద ప్రమాదవశాత్తు కిందపడడంతో ఎడమ కాలు



విరిగింది. అనంతరం ఆయన హైదరాబాద్ బీఎన్ రెడ్డి కాలనీలో శస్త్రచికిత్స చేయించుకుని నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో ఆదివారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి వెంకట్రాంరెడ్డి నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, ధైర్యంగా ఉండాలని సూచించారు. అవసరమైన సహాయం కోసం తాను ఎప్పుడూ అందుబాటులో ఉంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

## కాంగ్రెస్ బలోపేతానికి మైనార్టీలంతా ఐక్యంగా పనిచేయాలి

- మైనార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మొహమ్మద్ ఇర్ఫాన్ అలీ పిలుపు

వనపర్తి, మే 17 (ప్రజాజ్యోతి):
కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి మైనార్టీ సమాజం ఐక్యంగా పనిచేయాలని కాంగ్రెస్ మైనార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మొహమ్మద్ ఇర్ఫాన్ అలీ పిలుపుని చ్చారు. ఆదివారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా పర్యటిస్తూ మైనార్టీ కమిటీ సమావేశాలు నిర్వహిస్తున్నామని, జిల్లా, పట్టణ, మండల స్థాయిలో కమిటీ నిర్మాణంపై సీనియర్ నాయకులతో చర్చిస్తున్నామని



తెలిపారు. మైనార్టీ సెల్ జిల్లా, పట్టణ, మండల అధ్యక్షుల ఎంపిక కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నామని చెప్పారు. పార్టీ కోసం కష్టపడే వారికి ప్రాధాన్యత ఉంటుందని పేర్కొన్నారు. మైనార్టీ నాయకులకు సంబంధించిన అంశాలను డీసీసీ అధ్యక్షుడు శివసేన రెడ్డికి తప్పనిసరిగా తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు తిరుపతయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి బ్రహ్మచారి, అధికార ప్రతినిధి కోళ్ల వెంకటేష్, మైనార్టీ నాయకులు అక్తర్, ఎండి బాబా, డాక్టర్ కమ్మర్ రెహమాన్, ఎండి పాషా తదితరులు పాల్గొన్నారు.

## ఈతాడుతూ వేసవి తాపానికి ఉపశమనం పొందుతున్న యువకులు

నర్వమే 17 ప్రజా జ్యోతి
ఎండల తీవ్రతకు ఉపశమనం పొందటానికి నారాయణపేట జిల్లాలో మండలములోని ఆయా గ్రామాలలో గ్రామాల్లో యువకులు చిన్నారులు, నీటి కులానులలో ఈత కొడుతూ ఉపశమనం పొందుతున్నారు మరికొందరు చిన్నారులు ఈత నేర్చుకుంటున్నారు, ఈ దృశ్యాలు మండలంలోని కుమార్ లింగంపల్లి గ్రామంలో ఓ రైతు పొలం వద్ద నిలువ చేసిన నీటి గుంత బావిలో ఈత కొడుతూ కాన రావడం జరిగింది, యువకులను అడుగగా ఎండ తీవ్రతలను ఉపశమంచికో వడం కోసమే ఈత కొలనులో ఈదుతూ సమయం గడుపుతున్నామని



తెలిపారు అదే విధంగా ఈ తరాన్ని పిల్లలకు ఈత నేర్పుతున్నామని కొందరు యువకులు తెలిపారు

## గోవులకు మేత పంపించిన బీజేపీ కార్యకర్త తిరుపతయ్య

గండీడ్, ప్రజాజ్యోతి, మే 17:
హకీంపేట్‌లోని కేశవ ప్రియ గోశాల కు పశువుల మేతను బీజేపీ కార్యకర్త కే. తిరుపతయ్య తన సొంత ఖర్చులతో పంపించారు. జక్లపల్లి గ్రామానికి చెందిన ఆయన గోశాలలో ఉన్న గోవులకు ఆహారం కొరత లేకుండా ఉండాలనే ఉద్దేశంతో ఈ సహాయం అందించినట్లు తెలిపారు.



ఈ సందర్భంగా తిరుపతయ్య మాట్లాడుతూ, గోవులను కాపాడడం ప్రతి హిందువుకు ధర్మమని, సమాజంలో ప్రతి ఒక్కరూ తమ వంతు సహాయం అందించాలని కోరారు. గోశాలలోని పశువుల సంక్షేమం కోసం భవిష్యత్తులో కూడా సహాయం కొనసాగిస్తానని తెలిపారు. స్థానికులు తిరుపతయ్య సేవా భావాన్ని అభినందించారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహణ

గండీడ్ మండలం, మే 17 (ప్రజా జ్యోతి):
గండీడ్ మండలంలోని వెన్నచేడ్ బాలుర ఉన్నత పాఠశాలలో శనివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. 1995–96 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో పాల్గొని పాత జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో చదువుకున్న రోజులను స్మరించుకుంటూ ఆనందాన్ని పంచుకున్నారు. పూర్వ విద్యార్థులు మాధవరెడ్డి



శ్రీను, అమరేందర్ రెడ్డి కే శ్రీనివాసులు ఆఫీస్ తదితరులు పాల్గొని ఉపాధ్యాయులను సన్మానించారు. పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహకారం అందించాలని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు మరియు గ్రామానికి చెందిన పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

- గన్ని బ్యాగులు, హమాలీల కొరత లేకుండా చర్యలు
- అదనపు కలెక్టర్ వినోద్ కుమార్

వనపర్తి ప్రతినిధి, మే 17 (ప్రజాజ్యోతి):
జిల్లాలో వరి ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను వేగవంతంగా కొనసాగించాలని, గన్ని బ్యాగులు, హమాలీల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వినోద్ కుమార్ అధికారులను ఆదేశించారు. ఆదివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వరి కొనుగోళ్లపై సంబంధిత అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు.
జిల్లావ్యాప్తంగా ప్రతిరోజూ 10 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. ప్రతి కొనుగోలు కేంద్రం వద్ద అవసరమైనన్ని లారీలను అందుబాటులో ఉంచి, రైతులు ఇబ్బందులు పడకుండా ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అవసరమైన కేంద్రాలకు అదనపు





లారీలను పంపించాలని సూచించారు. మిల్లుల వద్ద అన్‌లోడింగ్ ప్రక్రియను కూడా వేగవంతం చేయాలని, ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే తెలియజేయాలని తెలిపారు. పోలీస్ శాఖ సమన్వయంతో అన్‌లోడింగ్ నిర్వహిస్తామని చెప్పారు. రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని వేగంగా తూకం వేసి కేటాయించిన మిల్లులకు తరలించాలని అధికారులకు సూచించారు. సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి కాశీ విశ్వనాథ్, జిల్లా మేనేజర్ ఆంజనేయులు తదితర అధికారులు పాల్గొన్నారు.

## మహబూబ్‌నగర్‌లో ఘనంగా "హ్యాపీ సండే" కార్యక్రమం

- సాంస్కృతిక ప్రదర్శనలు, యోగా, కరాటే షోలతో అలరించిన చిన్నారులు

మహబూబ్‌నగర్, మే 17 (ప్రజా జ్యోతి బ్యూరో):
ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఆదివారం ఉదయం 6 గంటల నుండి 9 గంటల వరకు మహబూబ్‌నగర్ స్టేడియం కమాన్ – ప్రధాన రోడ్డు కూడలి వద్ద మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో "హ్యాపీ సండే" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు నిర్వహించిన సాంస్కృతిక నృత్యాలు, డాన్స్ ప్రదర్శనలు







ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. మ్యాజిక్ షో, యోగాసనాలు, మిమిక్రీ ప్రదర్శనలు సందర్శకులకు వినోదాన్ని పంచాయి. సీనియర్ సిటిజన్లు చేసిన డాన్స్ ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలవగా, విద్యార్థులు ప్రదర్శించిన కరాటే విన్యాసాలు అందరినీ మెప్పించాయి. అలాగే స్వయం సహాయక సంఘాల సభ్యులు ప్రత్యేక స్టాళ్లు ఏర్పాటు చేసి వారు తయారు చేసిన పౌష్టికాహార పదార్థాలు, ఇతర వస్తువులను ప్రదర్శించారు. స్థానిక కార్పొరేటర్లు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## పిడుగుపాటుకు గొర్రెల మృతి

- గొర్రెల కాపరికి త్రుటిలో తప్పిన ప్రమాదం
- గొర్రెల కాపరిని పరామర్శించిన మంత్రి జూపల్లి
- రూ.50 వేల తక్షణ సాయం అందించిన మంత్రి
- మార్కెట్ యార్డులో తడిసిన ధాన్యం పరిశీలన.. రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా
- ధాన్యం కొనుగోళ్లపై సీఎం రేవంత్ రెడ్డి నిరంతరం పర్యవేక్షిస్తున్నారు*
- చివరి ధాన్యం గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది: మంత్రి జూపల్లి

నాగర్ కర్నూల్ మే 17 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)
కొల్లాపూర్ మండలం ఎనబెట్ల గ్రామ శివారులో శనివారం పిడుగుపాటుకు 30 గొర్రెలు అక్కడిక క్కడే మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది . ఈ ప్రమాదంలో గొర్రెల కాపరి త్రుటిలో ప్రాణాపాయం నుంచి బయటపడ్డ గొర్ల కాపరి . విషయం తెలుసుకున్న మంత్రి జూపల్లి కృష్ణారావు వెంటనే స్పందించి, బాధిత గొర్రెల కాపరిని పరామర్శించారు. ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకుని ఆయనను ఓదార్చారు.
ప్రభుత్వం తరపున పూర్తి అండగా ఉంటామని హామీ ఇస్తూ, తక్షణ సహాయం కింద రూ.50 వేల నగదును అందజేశారు.
తడిసిన ధాన్యం పరిశీలన..
అనంతరం మంత్రి జూపల్లి కొల్లాపూర్ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డును సందర్శించారు. ఇటీవల కురిసిన అకాల వర్షాల వల్ల మార్కెట్ యార్డులో తడిసిన వరి ధాన్యం, మొక్కజొన్న రాశులను ఆయన నిశితంగా పరిశీలించారు. క్షేత్రస్థాయిలో ఉన్న రైతులతో నేరుగా మాట్లాడి వారి ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. వర్షాల వల్ల ధాన్యం తడిసినప్పటికీ రైతులు అధైర్యపడాల్సిన అవసరం లేదని, జిల్లా అధికారుల పర్యవేక్షణలో తడిసిన ధాన్యాన్ని సైతం గోదాములకు తరలిస్తున్నామని మంత్రి





వెల్లడించారు. రైతులకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.
సీఎం నిరంతరం పర్యవేక్షణ..
రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా ఈ కొనుగోళ్ల ప్రక్రియను నిరంతరం పర్యవేక్షిస్తున్నారని మంత్రి తెలిపారు. ఈ ఏడాది రాష్ట్రంలో మొక్కజొన్న దిగుబడి ఊహించిన దానికంటే భారీగా పెరగడంతో గోదాములు సరిపోవడం లేదని చెప్పారు. ఈ సమస్యను అధిగమించడానికి కాటన్ గోదాములు, ప్రైవేట్ గోదాములతో పాటు అవసరమైన చోట ఫంక్షన్ హాళ్లను సైతం వినియోగించుకుని నిల్వ చేస్తున్నామని వివరించారు. ధాన్యం రవాణాకు లారీల కొరత లేకుండా జిల్లా యంత్రాంగం పూర్తి అప్రమత్తంగా ఉండి చర్యలు తీసుకుంటోందన్నారు.
ఇబ్బందులున్నా అధిక ధరకే కొనుగోలు..
కేంద్ర ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించినప్పటికీ క్షేత్రస్థాయిలో కొనుగోలు చేయడం లేదని మంత్రి జూపల్లి విమర్శించారు. దీనివల్ల రైతులు అప్పుల్లో కూరుకుపోయే పరిస్థితి వస్తోందన్నారు. ప్రస్తుతం బహిరంగ మార్కెట్‌లో మొక్కజొన్నకు చాలా తక్కువ ధర ఉన్నప్పటికీ, రైతులు నష్టపోకూడదనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వమే అధిక ధర చెల్లించి కొనుగోలు చేస్తోందని స్పష్టం చేశారు. హమాలీల కొరత, ఆర్థిక ఇబ్బందులు, గోదాముల కొరత వంటి సమస్యలు వేధిస్తున్నప్పటికీ.. రైతులు పండించిన ప్రతి గింజనూ కొనుగోలు చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి పునరుద్ఘాటించారు.
ఈ కార్యక్రమంలో స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## నీట్ లీకేజ్.. ప్రభుత్వ వైఫల్యమే

అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) మే 17:
నీట్ పేపర్ లీక్ అవ్వడం కేంద్ర ప్రభుత్వ వైఫల్యమే అని సామాజిక విప్లవ కారుడు డాక్టర్ ప్రేమ్ కుమార్ అన్నారు.ఈ సందర్భంగా ఎర్రవల్లి మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నీట్ పేపర్ లీకవ్వడం విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుకుంటున్నారని విద్యార్థుల ప్రయాస వృథం అవుతుందని.ప్రతి సారి పేపర్ లీకవ్వడం ప్రభుత్వం చేతగానితనంగా అభివర్ణించారు.నీట్ ను పూర్తిగా రద్దు చేసి స్థానిక భాషలో ఎగ్జామ్ నిర్వహించాలని ఆయన కోరారు.నీట్ ఎగ్జామ్ రద్దు అవ్వడంతో ఒక విద్యార్థి ఆత్మహత్య చేసుకోవడం గురించి స్పందిస్తూ,విద్యార్థులు ధైర్యంగా ఉండాలని
ప్రతి సమస్యను వివేకంతో ఎదుర్కోవాలని,విద్యార్థులు ఎలాంటి ప్రాణ హాని చేసుకోవద్దని సామాజిక విప్లవ కారుడు డాక్టర్ ప్రేమ్ కుమార్ ఒక ప్రకటనలో తెలియజేశారు.



## మద్దూరు ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన బిజ్జా శ్రీనివాసులు

మద్దూర్ మండల ప్రతినిధి ప్రజాజ్యోతి మే17:
నారాయణపేట జిల్లా మద్దూరు పోలీస్ స్టేషన్‌లో నూతన ఎస్సైగా బిజ్జా శ్రీనివాసులు శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇంతకుముందు మద్దూరు ఎస్సైగా విధులు నిర్వహించిన విజయ్ కుమార్ జిల్లా వీఆర్‌కు బదిలీ అయ్యారు.ఈ సందర్భంగా ఎస్సై బిజ్జా



శ్రీనివాసులు మాట్లాడుతూ మద్దూరు మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ స్నేహపూర్వక పోలీసింగ్ అమలు చేస్తామని పేర్కొన్నారు. ప్రజలు తమ సమస్యలను నేరుగా పోలీస్ స్టేషన్‌కు వచ్చి తెలియజేయాలని సూచించారు.గ్రామాల్లో అక్రమ కార్యకలాపాలు,మత్తు పదార్థాల వినియోగం, పేకాట, గంజాయి రవాణా, ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలపై ప్రత్యేక నిఘా కొనసాగుతుందని తెలిపారు. మహిళల భద్రత కోసం ప్రత్యేక చర్యలు చేపడతామని, యువత చట్టవిరుద్ధ కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు.మద్దూరు మండల ప్రజల సహకారంతో శాంతియుత వాతావరణం కొనసాగించేలా కృషి చేస్తామని ఎస్సై బిజ్జా శ్రీనివాసులు తెలిపారు.

## నీళ్ల కోసం గ్రామస్తుల పడిగాపులు

ప్రజా జ్యోతి, మే 17:
సాలార్ నగర్ గ్రామంలో గత కొద్ది రోజులుగా త్రాగునీటి సమస్య తీవ్రరూపం దాల్చింది. మిషన్ భగీరథ నీటి సరఫరా నిలిచిపోవడంతో గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామంలో ప్రత్యామ్నాయంగా బోర్లు కూడా లేకపోవడంతో ప్రజలు






తాగునీటి కోసం అవస్థలు పడుతున్నారు.
గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ట్రాక్టర్ ద్వారా నీటి సరఫరా చేస్తున్నప్పటికీ అది సరిపోక ప్రజలు గంటల తరబడి నీళ్ల కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి ఏర్పడిందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా మహిళలు, వృద్ధులు తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయని తెలిపారు.
గ్రామంలో తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు వెంటనే కొత్త బోర్లు వేయించి, నేటి సమస్య తీర్చాలని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు

## జడ్చర్ల మున్సిపాలిటీ నూతన కమిషనర్‌గా ఎం. గిరీష్ బాధ్యతల స్వీకరణ

- భారీ వర్షాలతో దెబ్బతిన్న ప్రాంతాల పరిశీలన
– పునరావాస కేంద్రాలకు వెళ్లాలని సూచన

జడ్చర్ల, మే 17 (ప్రజా జ్యోతి ):
జడ్చర్ల మున్సిపాలిటీ నూతన కమిషనర్‌గా ఎం. గిరీష్ ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం ఇటీవల భారీ వర్షాల కారణంగా కూలిన ఇండ్లను ఆయన పరిశీలించారు. ప్రమాదకర పరిస్థితుల్లో నివసిస్తున్న కుటుంబాలు వెంటనే



పునరావాస కేంద్రంగా ఏర్పాటు చేసిన ఎస్సీ కమ్యూనిటీ హాల్‌కు వెళ్లాలని సూచించారు.
అదేవిధంగా జడ్చర్ల పట్టణంలోని శానిటేషన్, డ్రైనేజ్ వ్యవస్థలను పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. పట్టణ పరిశుభ్రత, డ్రైనేజీ సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. తదుపరి మున్సిపల్ మేనేజర్ లక్ష్మన్నతో పాటు కార్యాలయంలోని వివిధ విభాగాల అధికారులు, సిబ్బందితో సమావేశం నిర్వహించారు. మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సమన్వయంతో కృషి చేయాలని, ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని కమిషనర్ ఎం. గిరీష్ సూచించారు.

## అనారోగ్యంతో మృతిచెందిన వసపాక కొమరమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించిన పరుపాటి శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి మే 17 ప్రజా జ్యోతి :** వశపాక కొమరమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను ఆదివారం పరామర్శించి నిత్యవసరాలను బియ్యం నూనె పంపిణీ చేసిన ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పొరపాటు శ్రీనివాస్ రెడ్డి. వివరాల్లోకి వెళితే వరంగల్ జిల్లా రాయపర్తి మండలం తిర్మలయాపల్లి గ్రామంలో ఆదివారంబిఅర్ఎస్ పార్టీ నాయకురాలు వశపాక కొముర‌మ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకుపరామర్శించి, ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యం, ఆయిల్ క్యాన్ ను సహాయం గా అందచేసిన ఎస్ ఎస్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకులుపరుపటి శ్రీనివాస్ రెడ్డి.ఈ సహాయంను వారి కుటుంబ సభ్యులకు అందించిన రాయపర్తి మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి, రాయపర్తి మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, గ్రామ సర్పంచ్ బరిగేలా బాబు పార్టీ ముఖ్య నాయకులు వశపాక కుమారస్వామి, వశపాక మారయ్య, చిన్న యాకయ్య యూత్ నాయకులు దోమల నవీన్, వశపాక విజయ్ బంధువులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరానగర్‌లో ఉచిత కంటి వైద్య శిబిరం

**- 200 మందికి కంటి పరీక్షలు నిర్వహించిన వాసన్ ఐ కేర్ హాస్పిటల్ వైద్య బృందం**




**ఎల్కతుర్తి మే 17 (ప్రజా జ్యోతి) :** హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం ఇందిరానగర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ అంబాల రాజ్ కుమార్ ఆధ్వర్యంలో వాసన్ ఐ కేర్ హాస్పిటల్ వారు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరానికి గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున హాజరై కంటి పరీక్షలు చేయించుకున్నారు. సుమారు 200 మంది గ్రామస్తులకు వైద్యులు కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన సూచనలు అందించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ అంబాల రాజ్ కుమార్ మాట్లాడుతూ, గ్రామ ప్రజలకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించడం ఎంతో అభినందనీయమని అన్నారు. కంటి చూపు మనిషికి అత్యంత విలువైన వరమని కళ్ళ ఆరోగ్యం పై ప్రతి ఒక్కరూ ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. సమయానికి పరీక్షలు చేయించుకుంటే అనేక కంటి వ్యాధులను నివారించవచ్చని తెలిపారు. మనలాంటి గ్రామీణ ప్రాంత ప్రజలకు ఎటువంటి వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. మధుమోహాశీ రక్తపోటు ఉన్నవారు తరచూ పంటి పరీక్షలు చేయించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇందిరానగర్ గ్రామ సర్పంచ్ అంబాల రాజ్ కుమార్ తో పాటు క్యాంపు మేనేజర్ అని చెట్టి చేతన్ కుమార్, ఏఆర్. టెక్నీషియన్ వినయ్,ఆప్త మెట్రిస్ట్ ప్రశాంతి, గ్రామస్తులు కోరే రవీందర్, సాతూరి నరేష్, సందెల నరేష్, బొంకూరి రాజీవ్ గాంధీ, తాడూరి సదానందం, కడారి దాస్, సాతూరి ఐలయ్య, గద్దల సంపత్, కోరే శ్రీనివాస్, కడారి దేవయ్య, గొర్రె కిరణ్, నక్క భీమ్ రాజ్, భోగం తిరుపతి, భోగం రవీందర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మిక తనిఖీ

**పరిశీలించిన జిల్లా కలెక్టర్ : సందీప్ కుమార్ ఝా**



**జనగామ జిల్లా ప్రతినిధి, 17 (ప్రజాజ్యోతి) :** జిల్లాలో ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను వేగవంతంగా, పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పేర్కొన్నారు. ఆదివారం, జిల్లాలోని దేవరుప్పుల, కొడకండ్ల, పాలకుర్తి మండలాల్లోని పలు ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సందర్శించి, ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా దేవరుప్పుల మండలంలోని కామారెడ్డిగూడెం, కొడకండ్ల మండలంలోని గిర్ని తండా, మొండ్రాయి, చెన్నూరు, తీగారం, కొడకండ్ల, పాకాల, రామవరం, చెరువుముందు తండా, రామన్నగూడెం గ్రామాలతో పాటు పాలకుర్తి మండలంలోని వల్మిడి, ముత్తారం గ్రామాల్లో ఏర్పాటు చేసిన వివిధ ధాన్యం కొనుగోలు కేంద్రాలను సమగ్రంగా పరిశీలించారు. ఈ నేపథ్యంలో కొడకండ్ల మండలంలోని గిర్ని తండా గ్రామంలో గల కొనుగోలు కేంద్రంలో ధాన్యం కొనుగోళ్ల విషయంలో నిర్లక్ష్యం వహించిన సీసీ (సెంటర్ ఇన్‌చార్జి) పై కలెక్టర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సంబంధిత సీసీకి చార్జ్ మెమో జారీ చేయాలని అధికారులను ఆదేశించారు. పాలకుర్తి మండలంలోని ముత్తారం గ్రామంలో గల కొనుగోలు కేంద్రంలో రైతులు రైస్ మిల్ మార్పు కోరగా, సమీపంలోని రైస్ మిల్‌కు ధాన్యాన్ని కేటాయించాలని అధికారులకు సూచించారు. కొడకండ్ల మండలంలోని ఏడునూతుల గ్రామంలో ఉన్న కొనుగోలు కేంద్రంలో ఐదు లారీల ధాన్యం బస్తాల వివరాలు ట్రక్ షీట్లో నమోదు కాకపోవడం, సంబంధిత సీసీ పట్టించుకోకపోవడంతో కలెక్టర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. వెంటనే సంబంధిత సీసీని సస్పెండ్ చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ క్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో పెండింగ్‌లో ఉన్న ఓపీఎంఎస్ నమోదును త్వరగా పూర్తి చేయాలన్నారు. ధాన్యం తరలింపులో జాప్యం లేకుండా లారీలతో పాటు ట్రాక్టర్లను కూడా వినియోగించి, బస్తాలను సంబంధిత రైస్ మిల్లులకు తరలించాలని సూచించారు. అంతేకాకుండా ధాన్యం కొనుగోళ్లలో ఎఫ్ఏక్యూ ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ధాన్యం కొనుగోళ్లలో ఎటువంటి నిర్లక్ష్యం సహించబోమని, రైతులకు ఇబ్బందులు కలగకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

## కేశవరావు కమిటీ ఉద్యమకారులకు న్యాయం చెయ్యాలి

**ఉద్యమకారుల ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి ఇర్సడ్ల సదానందం డిమాండ్**



**ఆత్మకూరు, మే 17 (ప్రజాజ్యోతి) :** కేశవరావుకమిటీ ఉద్యమకారులకు న్యాయం చెయ్యాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి ఇర్సడ్ల సదానందం డిమాండ్ చేశారు. ఆదివారం తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆత్మకూరు మండల అధ్యక్షులు ఎండి బాబుమియా ఆధ్వర్యంలో మండల కేంద్రంలో విలేకరుల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి ఇర్సడ్ల సదానందం మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడం కోసం కేశవరావు ఆధ్వర్యంలో ఆరుగురు సభ్యులతో జీవో నెంబర్ 679 ప్రత్యేక కమిటీ వేయడం చాలా సంతోషం అన్నారు. ముఖ్యమంత్రి కి కృతజ్ఞతలు తెలుపారు. ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు నెరవేర్చడం కోసం విధి విధానాలు తయారు చేయడం కోసం ఒక కాలపరిమితిని పెట్టాలని వారు కోరారు. రెండున్నర సంవత్సరాల నుండి కాలయాపన చేసి ఇప్పుడు కమిటీ వేయడం సంతోషమే కానీ కాల పరిమితి లేకుండా ఉద్యమకారులను మభ్యపెట్టడానికా అని అనుమానం వస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కేసులు లేని వారు కూడా చాలామంది ఉన్నారు. వారి ఫోటోలు పత్రిక ప్రకటనల వార్తల కటింగ్ ను కూడా పరిగణలోకి తీసుకొని అవకాశం ఇవ్వాలని కోరారు. జూన్ రెండో తారీకు లోపు కాలపరిమితిని పెట్టాలని కోరుచున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఎండి బాబు మియా(చిరు), మండల ప్రధాన కార్యదర్శి డొంక దువ్వ రాజయ్య, గ్రామ అధ్యక్షులు బలబద్ర కిషోర్, మంద రవి, భాష బోయిన సదానందం, సుధాకర్, వంగరి సమ్మయ్య, టేంకురాల రామారావు, నత్తి దేవేందర్, పెరుమళ్ళ స్వామి, కుక్కల జంపయ్య, కరివేద సాంబ రెడ్డి, నాగెల్లి స్వామి, పెరుమళ్ళ ఇమాన్యుల్, పెరుమాండ్ల కొర్నెల్, వడ్డేపల్లి కోటయ్య, జాగిరపు లక్ష్మీనారాయణ, కరివేద సాంబరెడ్డి, పాండవుల సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక విద్యా వారోత్సవాలు





**విద్యార్థులను సత్కరించిన సర్పంచ్ పోనగంటి శ్వేత శ్రీనివాస్**

**ఎల్కతుర్తి మే 17 (ప్రజా జ్యోతి) :** హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం వల్భాపూర్ గ్రామంలో ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న విద్యా వారోత్సవాల సందర్భంగా వల్భాపూర్ పాఠశాలలో విజయోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పదవ తరగతి ఫలితాలలో మండల స్థాయిలో ప్రథమ స్థానం సాధించిన డి. కావ్య శ్రీ స్థానం పొందిన ఏ. వైష్ణవి విద్యార్థినులను గ్రామ సర్పంచ్ పోనగంటి శ్వేత శ్రీనివాస్, ఉప సర్పంచ్ అంబాల అనిల్ కుమార్ ప్రత్యేకంగా సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, విద్యార్థినుల ప్రతిభ పాఠశాలకు గ్రామానికి గర్వకారణమని పేర్కొన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థుల విజయాల్లో ఉపాధ్యాయులు తల్లిదండ్రులు ప్రాంత ముఖ్యమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు. టాపర్ల అందరూ హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

## మహిళా సాధికారతే రోటరీక్లబ్ లక్ష్యం

- రోటరీ క్లబ్ జిల్లా గవర్నర్ డాక్టర్ రాంప్రసాద్
- రోటరీ క్లబ్ సభ్యుడు బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనర్సింహరావు
- 100 సైకిళ్లు, 60 కుట్టు మిషన్లు పంపిణీ








**ఏటూరునాగారం మే 17 ప్రజాజ్యోతి :** మహిళలు ఆర్థికంగా, సామాజికంగా మహిళా సాధికారతే తమ లక్ష్యమని రోటరీ క్లబ్ హనుమకొండ గవర్నర్ డాక్టర్ రాంప్రసాద్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో వంద మంది పేద విద్యార్థులకు సైకిళ్లు, 60 మంది మహిళలకు కుట్టు మిషన్లను స్థానిక సర్పంచ్ కాకులమర్రి శ్రీలత, కాకులమర్రి లక్ష్మీనర్సింహరావు, ప్రదీప్‌రావు, ప్రవీణ్ రావులతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాంప్రసాద్ మాట్లాడుతూ కుట్టు మిషన్లను ఇవ్వడం వల్ల మహిళలు వాటితో బ్లౌజ్, డ్రెస్‌లు కుట్టి కుటుంబాన్ని ఆర్థిక అభివృద్ధి చేస్తారనే నమ్మకంతో వారికి అందజేశామన్నారు. కుటుంబంలో మహిళా పొదుపు చేస్తే ఆ ఇల్లు ఎంతో అభివృద్ధి చెందుతుందన్నారు. ఇక్కడ ఉన్న విద్యార్థులను, మహిళలను చూసి ఈ ప్రాంతానికి మరింత అభివృద్ధి కోసం సహకరించాలని అనిపిస్తోందన్నారు. అందుకోసమని జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థుల కోసం నా సొంత ఖర్చులతో 25 కంప్యూటర్లను కొనుగోలు చేసి వారంలో అందజేస్తామన్నారు. ఇదేకాకుండా మునుముందు మరింత సహకారం అందిస్తామన్నారు.

**డ్రాపౌట్లు తగ్గించడానికే సైకిళ్లు పంపిణీ**

**లక్ష్మీనర్సింహరావు :** రోటరీ క్లబ్‌లో సభ్యులమైన కాకులమర్రి ప్రదీప్‌రావు, ప్రవీణ్‌రావు కలిసి రోటరీ సభ్యులతో మాట్లాడి వంద సైకిళ్లను తమవంతు సహకారంతో విద్యార్థులకు అందజేసినట్లు రోటరీ క్లబ్ సభ్యుడు, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనర్సింహరావు అన్నారు. జెడ్పీహెచ్ఎస్ పాఠశాలకు వచ్చే విద్యార్థులకు దూర భారం వల్ల బడికి రావడం మానేశారని, ఆ విషయం నా దష్టికి రావడంతో రోటరీ క్లబ్ వాళ్లతో మాట్లాడి ఈ సైకిళ్లను వంద మంది విద్యార్థులకు అందించామన్నారు. చదువు అనేది ముఖ్యం కాబట్టి డ్రాపౌట్లను తగ్గించాలి అంటే వారికి సులభంగా స్కూల్‌కు వెళ్లే మార్గాన్ని చూడాలని ఈ సైకిళ్ల పంపిణీ కార్యక్రమం చేపట్టామన్నారు. ఇవే కాకుండా రాబోయే రోజుల్లో మరో వెయ్యి సైకిళ్లను కూడా అందిస్తామన ఆయన హామీ ఇచ్చారు. అనంతరం కంటి వైద్య నిపుణులు డాక్టర్ శరత్ మాట్లాడుతూ ఈ పాఠశాలకు వచ్చే విద్యార్థుల కోసం ఒక లక్ష రూపాయలతో కంప్యూటర్లను కొనుగోలు చేయించడంతో పాటు వారికి కావాల్సిన స్టడీ మెటీరియల్‌ను కూడా అందజేస్తామన్నారు. అంతేకాకుండా స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో శరత్ కంటి ఆస్పత్రిని కూడా ఇక్కడ ఏర్పాటు చేయిస్తామన్నారు. విద్యార్థుల చదువు నిరంతరం సాగేందుకు ఎలాంటి సహకారం కావాలి అన్న రోటరీ క్లబ్ ద్వారా చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ ప్రతినిధులు కల్యాణ్, లక్ష్మి, బాలకోటిరెడ్డి, శ్యామ్, ప్రభాకర్, నరేష్, జ్యోతిరెడ్డి, పుర ప్రముఖులు డాక్టర్ వరప్రసాద్, నూతి కష్ణ, కూనూరు అశోక్, తాడూరి రఘు, బోజారావు, ఉప సర్పంచ్ పర్వతాల ఎల్లయ్య, వార్డు సభ్యులు చిన్ని, రాజు, కాళ్ల రామకష్ణ, గోపి, బాలు, నాగరాజు, కిరణ్, మధు, చంద్రబాబు, తదితరులు పాల్గొన్నారు.

## యువత రాజకీయాల్లో చైతన్యంతో ముందుకు రావాల్సిన అవసరం ఉంది





- యువత అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంది
- ప్రతి యువకుడు పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి.
- కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతీ ఒక్కరూ కృషి చేయాలి
- బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మండల ఇన్చార్జి ఇర్సవడ్ల వెంకన్న.
- జిల్లా కార్యదర్శి గుడ్ల దేవేందర్.

**ఏటూరునాగారం మే 17 ప్రజా జ్యోతి :** యువత రాజకీయాల్లో చైతన్యంతో ముందుకు రావాల్సిన అవసరం ఉంది. యువత అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంది. ప్రతి యువకుడు పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతీ ఒక్కరూ కృషి చేయాలినీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మండల ఇన్చార్జి ఇర్సవడ్ల వెంకన్న. జిల్లా కార్యదర్శి గుడ్ల దేవేందర్ లు అన్నారు. మంత్రి ధనసరీ అనసూయ డాక్టర్ సీతక్క ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు పైడాపుల అశోక్. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వెంకన్న. జిల్లా యూత్ అధ్యక్షులు ఇస్సార్ ఖాన్. నియోజకవర్గ యూత్ అధ్యక్షులు మారం సుమన్ రెడ్డి. సూచనల మేరకు మండల యూత్ అధ్యక్షులు గంట కృష్ణారెడ్డి రాగూర్ ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో యువజన కాంగ్రెస్ నాయకుల విస్తృత స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హాజరైనారు. యువత సమాజ మార్పుకు శక్తిగా నిలవాలని, కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను గ్రామ గ్రామానికి తీసుకెళ్లేందుకు యువజనులు ముందుకు రావాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు పిలుపునిచ్చారు. ఏటూరునాగారం మండల కేంద్రంలో నిర్వహించిన మండల యువజన కాంగ్రెస్ విస్తృత స్థాయి సమావేశం ఉత్సాహభరితంగా జరిగింది. ఈ సమావేశానికి మండల యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ స్థాయి యువత పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ దేశానికి చేసిన సేవలను యువతకు వివరించారు. ప్రజాస్వామ్య పరిరక్షణ, నిరుద్యోగ సమస్యల పరిష్కారం, విద్యార్థులు మరియు యువత అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉందన్నారు. ప్రస్తుతం యువత రాజకీయాల్లో చైతన్యంతో ముందుకు రావాల్సిన అవసరం ఉందని, గ్రామ స్థాయి నుంచి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. ప్రతి యువకుడు పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా "యువత మేలుకో" అనే నినాదంతో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో పార్టీ విస్తరణ కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం గ్రామస్థాయిలో అహర్నిశలు కష్టపడాలని. గ్రామాల్లో గడపగడపకు కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను. ప్రభుత్వం మరియు మంత్రి సీతక్క గారు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడం. పార్టీ కార్యకర్తలు ఐక్యంగా పనిచేయాల్సిన అవసరాన్ని వివరించారు. రానున్న స్థానిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, యువజన కాంగ్రెస్ ప్రతినిధులు, కార్యకర్తలు. తదితరులు పాల్గొన్నారు.

## మహేశ్వరి కుటుంబ సభ్యులకు న్యాయం జరిగేంతవరకు పోరాటం కొనసాగిస్తాము

**ఎస్టీ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్**



**రాయపర్తి మే 17 ప్రజాజ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం ఏ-కే తండాలో మహేశ్వరిపై జరిగిన అత్యాచార ఘటనలో నిందితులను కఠినంగా శిక్షించాలని తెలంగాణ రాష్ట్ర ఎస్ టీ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ ఆధ్వర్యంలో ఆదివారం నేషనల్ ఎస్టీ కమిషన్‌కు ఫిర్యాదు చేశారు. ఈ కేసును నేడు ఆన్‌లైన్‌లో నమోదు చేయడంతో పాటు వరంగల్ సీపీ, ఏసీపీకి కమిషన్ మెమో జారీ చేసింది. బాధితులకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని సురేందర్ రాథోడ్ తెలిపారు. కార్యక్రమంలో కుటుంబ సభ్యులు ఎస్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన తెలంగాణ రక్షణ సేన పార్టీ నాయకులు

**- డా॥ బోడ అనిల్ కుమార్ నాయక్**



**నర్సంపేట మే 17 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ ప్రభుత్వం తక్షణమే మొక్కజొన్న, ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని ఆదేశించిన నర్సంపేట మార్కెట్ కొనుగోలు కేంద్రంలో మాత్రం మందకోడిగా సాగడం ద్వారా రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు .వాతావరణ శాఖ హెచ్చరిక దృశ్య తక్షణమే కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేసి రైతులకు మేలు చేసే విధంగా సహకరించాలని రైతులతో కలిసి అధికారిని డిమాండ్ చేస్తున్నా అనిల్ నాయక్, కాంగ్రెస్ ప్రభుత్వం ఆలస్యం వల్లనే రైతులు కొనుగోలు కేంద్రాల వద్ద మృతి చెందే పరిస్థితి ఏర్పడిందని మహబూబాబాద్ కాంటెస్ట్ పార్లమెంట్ సభ్యులు అనిల్ నాయక్ అన్నారు వర్షాలు పడుతున్న ప్రభుత్వంలో ఏమాత్రం చలనం లేదు ఇప్పటికి కూడా కొనుగోలు కేంద్రాలు పెంచకపోవడం దురదృష్టకరమనే అన్నారు. తక్షణమే ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను పెంచి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల రైతులు చందు ఓంకార్, నరసయ్య, వెంకన్న మొగిలి, సుందర్ టిఆర్ఎస్ నర్సంపేట నాయకులు వంశీ ఆనంద్, వెంకటేష్, సురేష్ తన్వేష్, రాజేష్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## కుమ్మరి సంఘ బలోపేతానికి ఐక్యంగా కదిలిన నాయకులు

**తెలంగాణ రాష్ట్ర కుమ్మరి సంఘం 33 జిల్లాల కార్యవర్గ సమావేశానికి వరంగల్ నుంచి భారీగా తరలివెళ్లిన ప్రతినిధులు**



**వరంగల్ సిటీ, మే 17(ప్రజాజ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో ఆదివారం నిర్వహించిన 33 జిల్లాల కార్యవర్గ సమావేశానికి వరంగల్ జిల్లా నుంచి జిల్లా, మండల స్థాయి నాయకులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. వరంగల్ జిల్లా అధ్యక్షులు అవునూరి రామన్న ఆధ్వర్యంలో నాయకులు పెద్ద సంఖ్యలో ఐక్యంగా సమావేశానికి తరలివెళ్లారు. ఈ సమావేశంలో రాష్ట్ర వ్యాప్తంగా కుమ్మరి సంఘం అభివృద్ధి, సంఘ బలోపేతం, సంప్రదాయ వృత్తుల పరిరక్షణ, ప్రభుత్వ పథకాల అమలు, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం వంటి పలు కీలక అంశాలపై చర్చించినట్లు నాయకులు తెలిపారు. అలాగే కుమ్మరి కులస్తుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం సాధించేందుకు సమిష్టిగా కృషి చేయాలని సమావేశంలో నిర్ణయించినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా యూత్ అధ్యక్షులు పోతుగంటి రాజశేఖర్, హన్మకొండ జిల్లా యూత్ అధ్యక్షులు ఓదెల సందీప్, ఖిలా వరంగల్ మండల అధ్యక్షులు రాజు, సీనియర్ నాయకులు కలువల వీరస్వామి తదితరులు పాల్గొన్నారు. సమావేశానికి హాజరైన నాయకులు సంఘ ఐక్యతే తమ బలం అని పేర్కొంటూ, రాబోయే రోజుల్లో గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు సంఘాన్ని మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తామని తెలిపారు.

## కేంద్రం పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు తగ్గించాలి

**సిపిఐ మరిపెడ మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ**




**మరిపెడ, మే 17 (ప్రజాజ్యోతి) :** కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పెట్రోల్, డీజిల్,వంటగ్యాస్ ధరలను పెంచి సామాన్య ప్రజలపై మరోసారి భారీ భారం మోపిందని సిపిఐ మరిపెడ మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ విమర్శించారు. పెట్రోల్,డీజిల్ ధరలపై లీటరుకు రూ.3 చొప్పున,వాణిజ్య గ్యాస్ సిలిండర్‌పై రూ.100 పెంపు చేయడం ప్రజావ్యతిరేక నిర్ణయమని ఆయన ఆగ్రహం వ్యక్తంచేశారు. ఆదివారంసిపిఐ మరిపెడ మండల సమితి ఆధ్వర్యంలో మండల కేంద్రంలో నిరసన ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మారగాని బాలకృష్ణ మాట్లాడుతూ.. ఇప్పటికే పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్న తరుణంలో ఇంధన,గ్యాస్ ధరల పెంపు మరింత ఆర్థిక భారాన్ని మోపుతుందని అన్నారు.కేంద్ర ప్రభుత్వం వెంటనే పెంచిన ధరలను తగ్గించి ప్రజలకు ఊరట కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఎండి అబ్దుల్ రషీద్,పట్టణ కార్యదర్శి మల్లెపాక యాకన్న,అంజి, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

### సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ ఆధ్వర్యంలో

# సిరికొండ తెలంగాణ చౌరస్తాలో మోడీ దిష్టిబొమ్మ దగ్ధం

– పెరిగిన పెట్రోల్ డీజిల్ ధరలపై బగ్గుమన్న ప్రజా సంఘాలు

– సీపీఐ (ఎంఎల్)మాస్ లైన్ ఆధ్వర్యంలో సిరికొండ తెలంగాణ చౌరస్తాలో నిరసన చేపట్టి, మోడీ దిష్టిబొమ్మ దగ్ధం





సిరికొండ ( ప్రజా జ్యోతి )మే 17 సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ జిల్లా నాయకులు ఆర్ రమేష్ మాట్లాడుతూ : బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం 5 రాష్ట్రాల ఎన్నికల తర్వాత పెట్రోల్, డీజిల్ ధరలు మే 15ఉదయం 6 గంటలకు సామాన్యుడు నిద్రలేచేసరికి భారీగా పెట్రోల్, డీజిల్ పై,, 3.. రూపాయలు పెంచి అమల్లోకి తెచ్చి వాహనదారులకు భారీ షాక్ ఇచ్చినది .ఆయిల్ కంపెనీలు పశ్చిమాసియా యుద్ధం సంక్షోభం నేపథ్యం.. హార్మోజ్ జల సంధి మూసివేత కారణాలు చెబుతున్నప్పటికీ,, 2014లో బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలో కి వచ్చేనాటికి లీటరు పెట్రోలు 70 రూపాయలు ఉ ండగా.. 2026 నాటికి 114 రూపాయలకు,, డీజిల్ 60 రూపాయలు ఉండగా.. 98 రూపాయలకు పెంచి,, ఈ 12 సంవత్సరాల కాలంలో 25.30 కోట్ల రూపాయలు భారత దేశ ప్రజలపై భారం వేసింది. 145 కోట్ల ప్రజలపై, వ్యవసాయ రంగం, రవాణా, తదితర రంగాలపై ఆర్థిక భారం మోపి నిత్యావసర ధరలు మరింత పెరగడానికి దోహదం చేసి సామాన్యుడి జీవితం ఖరీదుగా మారిన పరిస్థితి. యుద్ధం రాక మునుపు అమెరికా దేశ అధ్యక్షుడు ట్రంప్.. రష్యా వద్ద ముడిచమురు కొనవద్దని నిర్బంధ ఆంక్షలు వేసి, దేశ సార్వభౌమాధికారానికి భంగం కలిగేటట్లు వ్యవహరించిన ట్రంప్ పై..మోడీ మౌనం దేనికి సంకేతాలు అర్థం చేసుకోవాలి. ట్రంప్ నిర్బంధ ఆదేశాలతో చమురు దిగుమతి వలన భారత దేశ ఆర్థిక వ్యవస్థను సంక్షోభంలోకి నెట్టి.. ప్రజలపై మరింత ఆర్థిక భారం మోపి.. రానున్న కాలంలో పాకిస్తాన్ లాంటి ఆర్థిక పరిస్థితి రావచ్చని నిపుణులు సూచిస్తున్నారు.దీని వలన నిత్యావసర ధరలు మరింత పెరగడానికి దోహదపడతాయి. నరేంద్ర మోడీ వేసిన పన్నుల భారాన్ని రద్దు చేయాలని, ప్రజలంతా వ్యతిరేకించాలని పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు లేనిపక్షంలో ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ డివిజన్ నాయకులు ఆర్ దామోదర్, ఎం సాయిరెడ్డి, మండల నాయకులు ఇ రమేష్, బి సర్పంచ్, గ్యామ గంగారాం, బి తిరుపతి, ఎల్.గోపి, ఎస్ అక్షయ్, ఎన్ చిన్నరాజన్న , గౌరె రాజేశ్వర్, బి నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

### గిరిజన గురుకుల

## కళాశాలలకు సత్యశోధక్ విద్యార్థుల ఎంపిక



సిరికొండ (ప్రజ జ్యోతి)మే 17 సిరికొండ మండలం కేంద్రంలో సత్యశోధక్ పాఠశాలలో ముషీర్ నగర్ గ్రామానికి చెందిన విద్యార్థులు తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ నివాస విద్యా సంస్థల సంఘం (౧+ఱెౌ=జు×ూ ) ఆధ్వర్యంలో సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్ (జూజు) ఇంటర్మీడియట్ ప్రవేశం కొరకు నిర్వహించిన ప్రవేశ పరీక్షలో ప్రతిభ కనబరిచిన సత్యశోధక్ పాఠశాలకు చెందిన నలుగురు విద్యార్థులు కె.రోహిత్, పి. నవ్య శ్రీ, డి. శ్రీజ, పి. సిద్ధార్థ్ లు ఎంపికైనారని తెలుపుటకు సంతోషిస్తున్నాము. పదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థులకు అత్యంత ప్రతిష్టాత్మకంగా భావించే సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్ (జూజు) ఇంటర్మీడియట్ కళాశాలలలో ప్రవేశ పరీక్షలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రంగారెడ్డి జిల్లా రాజేంద్ర నగర్ ఐ.ఐ.టీ స్టడీ సెంటర్ కళాశాలకు కె. రోహిత్, వరంగల్ జిల్లా పెద్దమ్మగడ్డ గిరిజన కళాశాలకు పి. నవ్య శ్రీ, వికారాబాద్ జిల్లా పరిగి గిరిజన కళాశాలకు డి. శ్రీజ మరియు వరంగల్ జిల్లా యాకుబ్ పురా గిరిజన కళాశాలకు పి. సిద్దార్థ్ లు ఎంపికైనారు. విద్యార్థులు సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్ గిరిజన గురుకుల కళాశాలలకు ఎంపికకావడం అభినందనీయమని పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య అన్నారు, ప్రస్తుత పోటీ ప్రపంచంలో రాణించుటకు ఉన్నత చదువులను పట్టుదల, క్రమశిక్షణతో చదవడం అత్యంత అవసరమని, విద్యార్థులు ఉన్నత లక్ష్యం నిర్దేశించుకొని అంకితభావంతో కృషి చేయాలని ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య విద్యార్థులకు సూచించారు.

# విద్యా వారోత్సవాల్లో క్రీడా ప్రతిభ సన్మానం



–
జాతీయ స్థాయి హాకీ క్రీడాకారుడు తులసి కుమార్‌కు రూ.10 వేల నగదు బహుమతి
– జడ్పీహెచ్ఎస్ గర్గుల్ వ్యాయామ ఉపాధ్యాయుడు నోముల మధుసూదన్ రెడ్డికి జిల్లా అధికారుల ప్రశంసలు
– ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా కామారెడ్డి కలెక్టర్ కార్యాలయంలో ప్రత్యేక కార్యక్రమం

కామారెడ్డి, రూరల్ మే 17 (ప్రజా జ్యోతి): తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న విద్యా వారోత్సవాలు -- విద్య విజయోత్సవ కార్యక్రమాలు జిల్లావ్యాప్తంగా ఉత్సాహభరితంగా కొనసాగుతున్నాయి. విద్యార్థుల్లో విద్యా నైపుణ్యాలతో పాటు క్రీడా ప్రతిభను వెలికితీయడం, గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు ప్రోత్సాహం అందించడం, ఉపాధ్యాయుల సేవలను గుర్తించడం వంటి లక్ష్యాలతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాలు విశేష ఆదరణ పొందుతున్నాయి.ఈ నేపథ్యంలో ఆదివారం కామారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ప్రధాన కార్యనిర్వహణ అధికారి (సి ఈ ఓ ) చందర్ జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్. రాజు ముఖ్య అతిథులుగా హాజరై క్రీడా రంగంలో విశిష్ట ప్రతిభ కనబరిచిన జడ్పీహెచ్ఎస్ గర్గుల్ పాఠశాల విద్యార్థి తులసి కుమార్‌ను, అలాగే ఆయనను జాతీయ స్థాయికి తీర్చిదిద్దిన వ్యాయామ ఉపాధ్యాయుడు నోముల మధుసూదన్ రెడ్డి గారిని ఘనంగా సన్మానించారు. జాతీయ స్థాయి హాకీ పోటీల్లో ప్రతిభ కనబరిచి కామారెడ్డి జిల్లాకు మంచి గుర్తింపు తీసుకువచ్చిన తులసి కుమార్‌కు అధికారులు అభినందనలు తెలియజేశారు. గ్రామీణ ప్రాంతానికి చెందిన ఒక ప్రభుత్వ పాఠశాల విద్యార్థి జాతీయ స్థాయిలో పోటీ పడడం జిల్లాకు గర్వకారణమని పేర్కొన్నారు. క్రీడా రంగంలో అతను చూపిన కృషి, పట్టుదల, క్రమశిక్షణ ఇతర విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తాయని కొనియాడారు.ఈ సందర్భంగా విద్యార్థి తులసి కుమార్‌కు ప్రోత్సాహకంగా రూ.10,000 నగదు బహుమతిని అందజేశారు. అధికారులు స్వయంగా నగదు బహుమతిని అందించి శాలువాతో సత్కరించారు. భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో మరింత ఉన్నత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. గ్రామీణ ప్రాంతాల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీసి సరైన ప్రోత్సాహం అందిస్తే దేశానికి మంచి క్రీడాకారులు సిద్ధమవుతారని తెలిపారు.అలాగే జడ్పీహెచ్ఎస్ గర్గుల్ పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు నోముల మధుసూదన్ రెడ్డి గారి సేవలను అధికారులు ప్రత్యేకంగా ప్రశంసించారు. ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తూ విద్యార్థులను క్రీడల్లో ముందుకు తీసుకెళ్లేందుకు ఆయన చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందిస్తూ క్రమశిక్షణతో శిక్షణ ఇచ్చి జాతీయ స్థాయికి తీసుకెళ్లడం చిన్న విషయం కాదని కొనియాడారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులను ప్రోత్సహిస్తూ వారికి సరైన మార్గదర్శకత్వం అందిస్తున్న నోముల మధుసూదన్ రెడ్డి వంటి ఉపాధ్యాయులు విద్యాశాఖకు గర్వకారణమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్. రాజు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యతో పాటు క్రీడలకు కూడా సమాన ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడమే లక్ష్యంగా విద్యా వారోత్సవాలను నిర్వహిస్తున్నామని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులు అవకాశాలు లభిస్తే ఎలాంటి స్థాయికైనా చేరగలరని, తులసి కుమార్ అందుకు నిదర్శనమని పేర్కొన్నారు.జిల్లా ప్రధాన కార్యనిర్వహణ అధికారి చందర్ మాట్లాడుతూ క్రీడలు విద్యార్థుల శారీరక, మానసిక వికాసానికి ఎంతో అవసరమన్నారు. క్రీడల ద్వారా క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, జట్టు భావన పెరుగుతాయని చెప్పారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని సూచించారు. జిల్లాలోని ప్రతి ప్రభుత్వ పాఠశాలలో క్రీడా వాతావరణాన్ని మరింత బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పలువురు విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, క్రీడాభిమానులు పాల్గొన్నారు. తులసి కుమార్ సాధించిన విజయంపై గర్గుల్ గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థి జాతీయ స్థాయిలో రాణించడం పట్ల స్థానికులు గర్వం వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు సరైన శిక్షణ, ప్రోత్సాహం అందుకుంటే ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని ఈ సన్మాన కార్యక్రమం మరోసారి నిరూపించిందని పలువురు అభిప్రాయపడ్డారు.

### అంగరంగ వైభవంగా శ్రీ

## చౌడేశ్వరి మాత కళ్యాణ మహోత్సవ వేడుకలు





రుద్రూర్, మే 17 (ప్రజాజ్యోతి) : రుద్రూర్ మండల కేంద్రంలోని శ్రీ రామలింగ చౌడేశ్వరి ఆలయంలో ఆదివారం అమ్మవారి కళ్యాణ మహోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భాజాభజంత్రిలతో మహిళలు మంగళ హరతులతో ప్రధాన వీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు.అనంతరం ఆలయం వద్ద భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, మహిళలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## బక్రీద్ పండుగను దృష్టిలో ఉంచుకొని వాహనాల తనిఖీ నిర్వహించిన సీఐ





ఇందల్వాయి ( ప్రజా జ్యోతి ) మే. 17 ఇందల్వాయి టోల్ ప్లాజా వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక చెక్‌పోస్ట్‌ను ఏర్పాటుచేసిన డిచ్పల్లి సిఐ వినోద్ కుమార్ నేడు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అక్రమంగా పశువులను రవాణా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, చట్టప్రకారం కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు. పశువులను రవాణా చేసే వ్యక్తులు తప్పనిసరిగా సరైన పత్రాలు వెంట తీసుకురావాలని, వాటి లేని పక్షంలో చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. చెక్‌పోస్టుల వద్ద పోలీసులు మరింత అప్రమత్తంగా ఉండి ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇందాల్వాయి ఎస్ఐ సందీప్ సిరికొండ ఎస్సై రామకృష్ణ ఆర్ఎస్ఐ బెటాలియన్ శ్రీనాథ్ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

### కోటగిరి చౌడేశ్వరి ఆలయంలో

## జేష్ట అమావాస్య సందర్భంగా ఘనంగా పూజలు



కోటగిరి, మే 16, ప్రజా జ్యోతి. కోటగిరి మండల కేంద్రంలో శ్రీ చౌడేశ్వరి మాత ఆలయంలో జేష్ట అమావాస్య రోజు సందర్భంగా రాత్రిపూట అమ్మవారిని తీసుకొని ఊరు చివరన శ్రీ రామలింగాల వద్ద వెళ్లి అక్కడ శనివారం రాత్రి శివపార్వతుల కళ్యాణం జరిపి రాత్రి 12 గంటలకు తిరిగి శ్రీ చాముండేశ్వరి ఆలయానికి వచ్చి ఘనంగా పూజలు నిర్వహించారు. ఆదివారం ఉదయం శ్రీ రామలింగ చౌడేశ్వరి ఆలయంలో ఆదివారం రోజు న ఉదయం అమ్మవారి ఆలయంలో నూతన వస్త్రాలు ఆభరణాలతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించినారు దేవాంగ సంఘ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా వచ్చిన భక్తులందరికీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు చాముండేశ్వరి అమ్మవారి ఆశీస్సులు గ్రామ ప్రజలందరికీ మంచి కలగాలని వేడుకున్నారు . ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బర్ల మధుకర్, గ్రామ పెద్దలు తేల రవికుమార్, మాజీ ఎంపీటీసీ గంగాధర్ దేశాయ్, దేవాంగ కుల సంఘ సభ్యులు ఆర్ అండ్ బి డి ఈ అదిలాబాద్ ప్రవీణ్ కుమార్, వడ్డే గంగారాం, వడ్డే దత్తు, వడ్డే నర్సింలు, దాబా శ్రీనివాస్, దాబా నాగభూషణం, దాబా రమేష్, కుల సంఘ సభ్యులు ముత్తైదులు ఆడపడుచులతో అమ్మవారికి ప్రత్యేక గాజులను అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించి ఘనంగా చాముండేశ్వరి దేవి పండుగను నిర్వహించారు.

# ఇస్రోజీవాడిలో ఉచిత వైద్య శిబిరం

– చైతన్య యువజన సంఘం ఆధ్వర్యంలో మోక్ష హాస్పిటల్ సేవలు – గ్రామస్తులకు ప్రత్యేక వైద్య పరీక్షలు

– ఉచిత మందుల పంపిణీ – డాక్టర్ సురేష్ కంసోజి సేవలకు గ్రామ ప్రజల ప్రశంసలు



కామారెడ్డి రూరల్ మే 17 ప్రజా జ్యోతి కామారెడ్డి మండలం ఇస్రోజీవాడి గ్రామంలో చైతన్య యువజన సంఘం ఆధ్వర్యంలో ఈరోజు నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం ఘన విజయవంతమైంది. గ్రామ ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించాలనే లక్ష్యంతో మోక్ష హాస్పిటల్ వారి సహకారంతో ఈ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయగా, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున హాజరై వైద్య సేవలను వినియోగించుకున్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడంలో భాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమం గ్రామంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఉదయం నుంచే గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో వైద్య శిబిరానికి తరలివచ్చారు. చిన్నారులు, మహిళలు, వృద్ధులు, యువకులు ఇలా అన్ని వర్గాల ప్రజలు పాల్గొని తమ ఆరోగ్య పరిస్థితులను వైద్యులకు వివరించి సలహాలు పొందారు. ప్రముఖ వైద్యులు డాక్టర్ సురేష్ కంసోజి గ్రామస్తులకు ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహించి వివిధ రకాల అనారోగ్య సమస్యలను పరిశీలించారు. రక్తపోటు, మధుమేహం, వైరల్ జ్వరాలు, కీళ్ల నొప్పులు, గ్యాస్ట్రిక్ సమస్యలు, శ్వాస సంబంధిత వ్యాధులు తదితర సమస్యలపై వైద్య సూచనలు అందించారు. అవసరమైన వారికి ఉచిత మందులను పంపిణీ చేసి ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పించారు.గ్రామీణ ప్రాంతాల్లో చాలామంది ప్రజలు చిన్న చిన్న అనారోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయడం వల్ల పెద్ద సమస్యలుగా మారుతున్నాయని వైద్యులు పేర్కొన్నారు. సమయానికి వైద్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా అనేక వ్యాధులను ముందుగానే గుర్తించి నివారించవచ్చని తెలిపారు. గ్రామ ప్రజలు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, శుభ్రత పాటించాలని, పోషకాహారం తీసుకోవాలని డాక్టర్ సురేష్ కంసోజి సూచించారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మాట్లాడుతూ, తమ గ్రామానికి వచ్చి ఉచితంగా వైద్య సేవలు అందించిన మోక్ష హాస్పిటల్ వైద్య బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రస్తుతం ప్రైవేట్ ఆస్పత్రుల్లో వైద్య ఖర్చులు అధికంగా ఉ న్న నేపథ్యంలో ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు పేద ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని అన్నారు. గ్రామాల్లో వైద్య సదుపాయాలు పూర్తిస్థాయిలో అందుబాటులో లేకపోవడంతో చాలామంది సాధారణ వ్యాధులతోనే ఇబ్బందులు పడుతున్నారని, ఈ తరహా సేవా కార్యక్రమాలు ప్రజలకు ఎంతో మేలు చేస్తున్నాయని పేర్కొన్నారు.గ్రామ సర్పంచ్ చిందం మల్లేష్ మాట్లాడుతూ గ్రామ ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా చైతన్య యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వైద్య శిబిరం ఆదర్శప్రాయమని అన్నారు. గ్రామాల్లో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా ప్రజల్లో చైతన్యం పెరుగుతుందని పేర్కొన్నారు. యువత సమాజ సేవలో ముందుండటం అభినందనీయమని కొనియాడారు.ఉప సర్పంచ్ సిద్ధం స్వామి మాట్లాడుతూ గ్రామ ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో యువజన సంఘం చేపట్టిన ఈ కార్యక్రమం ఎంతో గొప్పదని అన్నారు. భవిష్యత్తులో కూడా గ్రామంలో ఆరోగ్య శిబిరాలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. గ్రామ ప్రజల ఆరోగ్య పరిరక్షణకు అందరూ కలిసి పనిచేయాలని సూచించారు. చైతన్య యువజన సంఘ అధ్యక్షులు ప్రశాంత్ మాట్లాడుతూ గ్రామ ప్రజలకు ఉపయోగపడే సేవా కార్యక్రమాలు నిర్వహించడం తమ సంఘం ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రజల ఆరోగ్యం దృష్ట్యా ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశామని, భవిష్యత్తులో రక్తదాన శిబిరాలు, విద్యా సహాయం, పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలు కూడా నిర్వహించనున్నట్లు వెల్లడించారు. యువత సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిందం మల్లేష్, ఉప సర్పంచ్ సిద్ధం స్వామి, గ్రామ పాలకవర్గ సభ్యులు, చైతన్య యువజన సంఘ అధ్యక్షులు ప్రశాంత్, సంఘ సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు. వైద్య శిబిరం విజయవంతం కావడంతో గ్రామ ప్రజలు నిర్వాహకులకు అభినందనలు తెలియజేశారు.

# ఏర్గట్లలో అగ్ని ప్రమాదం

– అగ్నికి ఆహుతి అయిన ఫర్నిచర్, సామాగ్రి



ప్రజా జ్యోతి, ఏర్గట్ల: మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో బోడ భూమయ్య ఇంటిలో అకస్మాత్తుగా అగ్ని ప్రమాదం సంభవించి ఇంట్లోని సామాను దగ్ధమైనట్లు మండల తహసిల్దార్ మల్లయ్య తెలిపారు. ఇంటి యజమాని. హైదరాబాదులో నివాసం ఉండటంతో ఇంట్లో అగ్నిప్రమాదం సంభవించినట్లు అధికారులకు తెలియగానే విద్యుత్ కనెక్షన్ నిలిపివేసి మంటలు ఆర్పివేసినట్లు తెలిపారు. ఇంట్లోని ఫర్నిచర్, ఫ్రిడ్జ్, వస్తువులు కాలి బూడిద అయ్యాయనీ ఇంట్లో ఎవరు లేకపోవడంతో ఇలాంటి ప్రాణనష్టం సంభవించలేదని అగ్ని మాపకసిబ్బంది, అధికారులుస్థానిక ప్రజలు వెంటనే స్పందించి మంటలను అదుపు చేశారు. అన్ని ప్రమాదానికి కారణాలు తెలియరాలేదని తెలిపారు.

### మురుగునీటి కాలువ
# దుర్వాసన సమస్యకు శాశ్వత పరిష్కారం

- త్వరలో 10 కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి




**అమీన్ పూర్/ప్రజాజ్యోతి** బీరంగూడ డివిజన్ పరిధిలోని జయలక్ష్మి నగర్, లక్ష్మి సాయి మెడోస్ కాలనీల మీదుగా వెళ్తున్న ప్రధాన మురుగు నీటి కాలువలో గల బండతో మురుగునీరు ఒకే చోట నిల్వ ఉండడం మూలంగా వెలువడుతున్న దుర్వాసన సమస్యను వారం రోజుల్లో పరిష్కరిస్తామని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కాలనీవాసులకు హామీ ఇచ్చారు. ఆదివారం అమీన్ పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహా గౌడ్ తో కలిసి కాలువను పరిశీలించారు. అనంతరం కాలనీవాసులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి స్వయంగా తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. వారం రోజుల్లో బండను పూర్తిగా తొలగించి కాలువను శుభ్రపరచాలని జిహెచ్ఎంసి ఇరిగేషన్ ఎఇ గులాం ను ఆదేశించారు. కాలువ దుర్వాసన సమస్యకు శాశ్వత పరిష్కారం చూపెడుతున్నామని తెలిపారు. బీరంగూడ డివిజన్ పరిధిలోని కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు ప్రణాళిక బద్ధంగా నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. కాలనీలలో సీసీ రోడ్లు, యుజిడిల నిర్మాణం కోసం 10 కోట్ల రూపాయలు మంజూరు అయ్యాయని.. ఈ నెల 23వ తేదీన శంకుస్థాపన చేయబోతున్నట్లు తెలిపారు. తాము ఎదుర్కొంటున్న సమస్యను విన్నవించిన వెంటనే స్పందించి.. పరిష్కారం దిశగా కృషి చేసిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డికి కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఈఈ సురేష్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛతతో సీఎం, పీఎం ప్రశంసలు అందుకునే దిశగా మల్కాపూర్




**తూప్రాన్ (ప్రజాజ్యోతి) మే 17 :** తూప్రాన్ మండలం మల్కాపూర్ ఆదర్శ గ్రామంలో స్వచ్ఛతకు గ్రామస్తుల ఐక్యత మరోసారి నిదర్శనంగా నిలిచింది. 401వ వారం స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని రెండవ వార్డులో ఘనంగా నిర్వహించి గ్రామాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దారు. గ్రామస్తులు, యువత, పంచాయతీ సిబ్బంది కలిసి వార్డులో పేరుకుపోయిన ప్లాస్టిక్ వ్యర్థాలు, చెత్తాచెదారాన్ని పూర్తిగా తొలగించారు. సిసి రోడ్లను చీపుర్లతో ఊడ్చి శుభ్రపరిచి స్వచ్ఛమైన వాతావరణాన్ని సృష్టించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ, గతంలో గ్రామస్తుల ఐక్యత, అభివృద్ధి పట్ల ఉన్న నిబద్ధతకు ఆకర్షితులైన అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ స్వయంగా గ్రామాన్ని సందర్శించి భారీగా నిధులు మంజూరు చేశారు. అదే ఐక్యతను కొనసాగిస్తూ ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి, ప్రధాని మోడీ దృష్టిని ఆకర్షించేలా ప్రతి గ్రామస్థుడు గ్రామాభివృద్ధిలో భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. గ్రామాభివృద్ధి, పరిశుభ్రత, ఐక్యతలో మల్కాపూర్ మరోసారి ఆదర్శ గ్రామంగా నిలుస్తోందని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు జిన్న కృష్ణ, మన్నె తిరుపతి, వేణుగోపాల్, సరిత పరమేష్ గౌడ్, రేఖ నాగరాజు గౌడ్, కృష్ణ ముదిరాజు, ఫీల్డ్ అసిస్టెంట్ కనకరాజు, నాయకులు చంద్రం, కొండల్ రెడ్డి, సత్యం, రాజు, మేకిన్ యువత, పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇది రైతు వ్యతిరేక ప్రభుత్వం

- పంట కొనాలంటూ రాజీవ్ రహదారిపై బైఠాయించిన రైతులు
- మెట్పల్లి సర్పంచ్ తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో రైతుల నిరసన




**చిన్నకోడూరు, మే17, (ప్రజాజ్యోతి):-** రైతు ప్రభుత్వం అని చెప్పుకునే రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించి రైతు వ్యతిరేక ప్రభుత్వంగా నిలిచిందని మెట్పల్లి సర్పంచ్ ధర్మాజీపేట తిరుపతిరెడ్డి విమర్శించారు. రెక్కలు ముక్కలు చేసుకొని పండించిన పంటను అమ్ముకునేందుకు కొనుగోలు కేంద్రానికి తీసుకొచ్చి దాదాపు రెండు నెలలు కావొస్తున్న పొద్దుతిరుగుడు పంటను కొనుగోలు చేయకపోవడంతో రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పంటను వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ మెట్పల్లి సర్పంచ్ ధర్మాజీపేట తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో రైతులు రామునిపట్ల రాజీవ్ రహదారిపై బైఠాయించి నిరసన చేపట్టారు. దీంతో హైవేపై కొంత సమయం పాటు వాహన రాకపోకలు పెద్ద మొత్తంలో నిలిచిపోయాయి. ఈ సందర్భంగా సర్పంచ్ తిరుపతిరెడ్డి మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలు ప్రారంభించామని ప్రభుత్వం గొప్పలు చెప్పుకోవటం తప్పితే క్షేత్రస్థాయిలో రైతులకు మాత్రం నరకయాతన తప్పడం లేదని విమర్శించారు. సొసైటీకి తీసుకొచ్చిన పంటను కొనకుండా కాలయాపన చేస్తున్నారని, వర్షాలు వస్తే పంట తడిసి నష్టపోయే పరిస్థితి ఉన్నా ప్రభుత్వానికి, అధికారులకు కనీస బాధ్యత లేకుండా పోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతు వ్యతిరేక విధానాలను ఇప్పటికైనా మార్చుకొని త్వరితగతిన సొసైటీలో పేరుకుపోయిన పొద్దుతిరుగుడు పంటను కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే పెద్ద ఎత్తున రైతు ఉద్యమాన్ని మొదలుపెడతామన్నారు. కార్యక్రమంలో రైతులు వినయ్ రెడ్డి, రాజు, చంద్రం, రాజిరెడ్డి, మహేందర్ రెడ్డి, రమేష్, కనకయ్య, తదితరులు ఉన్నారు.

# సిఎం సహాయనిధి నిరుపేదలకు వరం



**తొగుట, మే 17(ప్రజాజ్యోతి):** తొగుట మండలంలోని వెంకట్రావుపేట గ్రామానికి చెందిన లబ్ధిదారులకు ఒక లక్షా 24 వేళ ఐదు వందల రూపాయల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి సాహకారంతో లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగిందని వెంకట్రావుపేట గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బండారు రమేష్ గౌడ్ తెలిపారు. గ్రామానికి చెందిన బెజ్జనబోయిన కిష్టయ్య కు 51 వేళా అయిదు వందలు, తుప్పతి సంపత్ కు 32 వేళా అయిదు వందలు, బెజ్జనబోయిన భాగ్య కు 24 వేలు, మిద్దె మానసకు 16 వేళా అయిదు వందల విలువగల చెక్కులు అందజేయగా, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పంది రాజు, లబ్ధిదారులు దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ డైరెక్టర్ బెజ్జనబోయిన ప్రవీణ్, మండల పార్టీ ఉపాధ్యక్షులు అనిల్, గ్రామ పార్టీ అధ్యక్షులు బండారు రమేష్ గౌడ్, నాయకులు పంది నర్సింలు, పోతరాజు రవి, గంగోల్ల ప్రశాంత్, జంగపల్లి స్వామి, వడ్డె నర్సింలు పాల్గొన్నారు.

# సింఫనీ పార్క్ హోమ్స్ స్థలాలను పరిరక్షిస్తాం..




- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- కాలనీవాసులతో సమావేశం
- అధైర్యపడవద్దని భరోసా

**పటాన్ చెరు/ప్రజాజ్యోతి** పటాన్ చెరు డివిజన్ పరిధిలోని సింపని పార్క్ హోమ్స్ లో గల కాలనీ స్థలాలను ఆక్రమణలకు గురి కాకుండా పరిరక్షిస్తామని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కాలనీవాసులకు భరోసాను ఇచ్చారు, గజం స్థలం సైతం కబ్జా కానివ్వమని తెలిపారు. కాలనీ ఏర్పాటు చేసిన సమయంలో కాలనీ అవసరాల కోసం ఆరు వేల గజాల స్థలాన్ని సంబంధిత బిల్డర్ కాలనీకి కేటాయించడం జరిగిందని.. తదనంతరం బిల్డర్ స్వార్థంతో కొందరు వ్యక్తులకు అక్రమంగా రిజిస్ట్రేషన్ చేశారని.. ఈ అంశంపై హైకోర్టులో స్టే ఉన్నప్పటికీ..ఇటీవల కొందరు ఆ భూమి తమకు రిజిస్ట్రేషన్ చేశారంటూ కబ్జా చేసేందుకు ప్రయత్నించడం జరుగుతోందంటూ కాలనీవాసులు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఈ అంశంపై చర్చించేందుకు ఆదివారం ఉదయం సింఫనీ పార్క్ హోమ్స్ కమ్యూనిటీ లో నివసిస్తున్న గృహ యజమానులతో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిబంధనలకు అనుగుణంగా కాలనీ అవసరాల కోసం కేటాయించిన స్థలాన్ని బిల్డర్ కక్కుర్తి తో ఇతరులకు రిజిస్ట్రేషన్ చేయడం చట్టపరంగా నేరమని తెలిపారు. చట్టం ప్రకారం ఈ స్థలం కాలనీకి చెందుతుందని తెలిపారు. ఈ అంశంలో ఎవరైనా తమ స్థలం అంటూ బలప్రయోగానికి దిగితే క్రిమినల్ కేసులు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. కాలనీ వాసులు ధైర్యంగా ఉండాలని.. ఎల్లప్పుడూ సంపూర్ణ సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు.. ఆంజనేయ స్వామి దేవాలయాన్ని పునర్నిర్మించడంతోపాటు రామాలయం, శివాలయం, అమ్మవారి దేవాలయాలను సైతం సొంత నిధులతో నిర్మిస్తానని హామీ ఇచ్చారు.

**ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటాం.**

2016లో కాలనీ ఏర్పాటైన నుండి నేటి వరకు అన్ని అంశాల్లో అండగా ఉంటూ తమ కాలనీకి కుటుంబ పెద్దగా వ్యవహరిస్తున్న పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డికి ఎల్లప్పుడు రుణపడి ఉంటామని దిశా కమిటీ సభ్యులు, కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు కాసాల సుధాకర్ అన్నారు. కాలనీ అభివృద్ధిలో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి పాత్ర మరువలేనిదని అన్నారు. తాము ఎల్లప్పుడూ ఆయనకు అండగా ఉంటామని తెలిపారు. కాలనీలో మౌలిక వసతుల కోసం కేటాయించిన స్థలం అంశంలో ఎమ్మెల్యే సహకారానికి కాలనీ తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పటాన్ చెరు డిప్యూటీ కమిషనర్ జ్యోతి రెడ్డి, జిహెచ్ఎంసి ఈఈ సురేష్ సిఐ వినాయక్ రెడ్డి, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీధర్ చారి, హమీద్, డిఈ కృష్ణవేణి, కాలనీ అధ్యక్షులు సత్తిరాజు, సత్య రావు, లింగరాజు, విజయ్ రాజ్, తదితరులు పాల్గొన్నారు.

# నర్సాపూర్ కాంగ్రెస్‌లో వర్గ పోరు

- రాజిరెడ్డి వర్సెస్ ఆంజనేయులు గౌడ్
- ఎవరికీ వారే యమునా తీరే
- కవిత టీఆర్ ఎస్ వైపు కాంగ్రెస్ బిఆర్ఎస్ సర్పంచ్‌లు
- ఇరు పార్టీల నుండి అసంతృప్తులు తెలంగాణ రాష్ట్ర సేనలోకి
- కొల్చారం మండలంలో జూన్ 2 లోపే చేరికలకు ముహూర్తం
- రంగంలోకి దిగిన తెలంగాణ రాష్ట్ర సేన
- పార్టీ మారిన స్పందించని కాంగ్రెస్
- చెరికకు సిద్ధమవుతున్న సర్పంచ్‌లు మాజీ సర్పంచ్, ఎంపీటీసీలు











**మెదక్ కొల్చారం (ప్రజాజ్యోతి** పదేళ్ల పాటు అధికారంలో లేకున్నా పార్టీనీ వీడకుండా ఉన్న క్రియాశీలక నాయకులు, సర్పంచ్ లు, మాజీ ఎంపీటీసీ లు వర్గ పోరు భరించలేక ప్రత్యమ్నాయ పరిస్థితులను ఎంచుకుంటున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి తో అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిన సంక్షేమ పతకాలు ఒక్కొక్కటి గా అమలుకు పూనుకుంది. అసెంబ్లీ ఎన్నికలలో నర్సాపూర్ టికెట్ ఆశించిన గాలి అనిల్ కుమార్ కు మద్దత్తుగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, సోమన్న గారి రవీందర్ రెడ్డి లు సంపూర్ణ మద్దత్తు ప్రకటించిన పార్టీ అధిష్ఠానం టికెట్ గాలికి ఇవ్వకుండా నర్సాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థిగా ఆవుల రాజిరెడ్డి ప్రకటిస్తూ పోటీ చేసే అవకాశం కల్పిస్తూ అధిష్ఠానం టికెట్ కేటాయిస్తూ బి ఫామ్ అందించగా బిఆర్ ఎస్ అభ్యర్థి గా పోటీ చేసిన సునీతా రెడ్డి చేతిలో ఓటమి చెందారు. ఓటమి చెందిన రాజిరెడ్డి ప్రజలలో నిత్యం పర్యటిస్తూ సాధాక బాధాకాలను తీరుస్తూ ముందుకు సాగుతున్నారు. టిక్కెట్ వద్ద మొదలైన వర్గ పోరు ఇంతింతై వటుడింతై అనే చందంగా నియోజకవర్గంమే కాకుండా జిల్లా వ్యాప్తంగా ప్రధాన నాయకులు చీలి పోవడంతో ఇరు వర్గాలు ఏర్పడ్డాయి. ఏర్పడిన కొన్నాళ్ళకే అభ్యర్థి గా పోటి చేసిన ఓటమి చెందిన వారికే బాధ్యతలు ఇవ్వాలనే ప్రభుత్వం పార్టీ యోచించి నియోజకవర్గం ఇంచార్జిగా ఆవుల రాజిరెడ్డి ని రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ నియామకం చేయడంతో సెగ్మెంట్ లోని కొల్చారం, కౌడిపల్లి, చిలిపిచేడ్, నర్సాపూర్, శివ్వంపేట, వెల్దుర్తి, మసాయిపేట మండలాల్లో నిత్యం పర్యటిస్తూ ఉండగా జిల్లా పార్టీ అధ్యక్ష ఎన్నికల కోసం రాష్ట్ర కాంగ్రెస్ అధిష్ఠానం జిల్లా నాయకులు, మండలాల ముఖ్య నాయకుల నుండి అభిప్రాయ సేకరణ చేపట్టింది. దింతో పార్టీ జిల్లా అధ్యక్ష పదవీకోసం నర్సాపూర్ సెగ్మెంట్ నుండి ఆంజనేయులు గౌడ్, ఇంచార్జిగా ఉన్న ఆవుల రాజిరెడ్డి లు పోటి పడ్డారు. కాగా రాష్ట్ర నాయకులు మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి సహకారంతో తిరిగి రెండవ సారి అధ్యక్షునిగా ఆంజనేయులు గౌడ్ ను రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నియామకం చేసింది. ఇక్కడి వరకు బాగానే ఉన్న జిల్లా లోని నర్సాపూర్ సెగ్మెంట్ లోనే జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, జిల్లా గ్రంథాలయం చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి ఉ ఒడడంతో విరితో పాటు జిల్లా పార్లమెంట్ ఇంచార్జి గాలి అనిల్ కుమార్ లు ఒక వర్గంగా ఏర్పడడంతో సెగ్మెంట్ లోని అభివృద్ధి కార్యక్రమాలకు మరే ఇతర చిన్న చిన్న పంక్షన్ లకు సైతం వేరు వేరు గా హాజరువుతున్నారు. సెగ్మెంట్ లో మంత్రి పర్యటన ఉన్నపుడే అందరు కలిసినట్టు మంత్రి ప్రోగ్రాం అయ్యే వరకు అంటి ముట్టనట్టు ఉంటున్నారు. గత రెండు మూడు నెలల క్రితం శివ్వంపేట, హత్నూర మండలాల్లో ప్రధాన నాయకులు చీలి వర్గం ఏర్పడినట్టు మండలాల్లోని గ్రామాలలో ఏర్పడి ఇరువర్గాలకు ఘర్షణ లు జరిగిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. ఒకే పార్టీలో ఇలా జరుగడంతో కాంగ్రెస్ శ్రేణులు, స్థానిక ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచ్ లు అభివృద్ధి పనుల కోసం ఎటు వైపు వెళ్లాలో అర్థం కానీ పరిస్థితి నెలకొంది. వర్గ పోరు తట్టుకోలేక విసుగు చెందిన అప్పాజీ పల్లి, వెంకటాపూర్, నాయిని జలాల్ పూర్, రాంపూర్, పోతిరెడ్డి పల్లి, సర్పంచ్ లతో పాటు మండలంలోని రంగంపేట్, పైతర, కోనాపూర్, ఎనగండ్ల, మాందాపూర్, వరిగుంతం, అంసాని పల్లి, పోతంశెట్టి పల్లి, సంగాయి పెట్ గ్రామాల ముఖ్యం శ్రేణులందరు తెలంగాణ రాష్ట్ర సేన వైపు వెళ్లేందుకు సిద్ధమవుతున్నట్టు విశ్వసనియ సమాచారం . గ్రామ, మండల స్థాయిలో జరుగుతున్న పరిణామాలను పార్టీ అధిష్ఠానం చక్కబేడుతుందా లేదా చూద్దాం. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత 'తెలంగాణ రాష్ట్ర సేన' (తెరాసా) పేరుతో కొత్త రాజకీయ పార్టీని ఏర్పాటు చేసి, ప్రజలు మరియు నాయకులను చేర్చుకునేందుకు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. పాత ఉద్యమకారు లను, యువతను మరియు అసంతృప్త నాయకులను పార్టీలోకి ఆకర్షించడంపై ఆమె దృష్టి ప్రత్యేక సారించారు.

**ప్రధాన ఆకర్షణలు చేరికల వ్యూహం**

పాత ఉద్యమకారులకు ఆహ్వానం తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించి, ప్రస్తుతం గుర్తింపు లేని ద్వితీయ శ్రేణి నాయకులు, సామాజిక వర్గాల వారిని కవిత తన పార్టీలోకి చేర్చుకుంటున్నారు. నియోజకవర్గాల్లో పర్యటనలు చేస్తూ ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకోవడానికి మరియు స్థానిక నాయకులతో సమావేశాలు నిర్వహించడానికి ఆమె జిల్లాల వారీగా విస్తృత పర్యటనలు చేస్తున్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ లక్ష్యంగా కేటీఆర్ నాయకత్వంపై అసంతృప్తితో ఉన్న బీఆర్ఎస్ సీనియర్ నేతలకు తన పార్టీ ఒక ప్రత్యామ్నాయ వేదికగా నిలుస్తుందని ఆమె ప్రచారం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో కొల్చారం మండలంలో 21 గ్రామపంచాయతీ లకు గాను బి ఆర్ ఎస్ మద్దత్తు దారులు 14 కాంగ్రెస్ మద్దత్తు తో 5 గురు బీజేపీ ఇద్దరు సర్పంచ్ లుగా గెలుపొందారు. కానీ వర్గ పోరును సహించలేక కాంగ్రెస్ నుండి అభివృద్ధికి నిధులు అందక బిఆర్ ఎస్ ను వీడి పెద్ద ఎత్తున మాజీ ఎమ్మెల్సి కవిత పార్టీ లోకి వెళ్లేందుకు రంగం సిద్ధమైంది.

**జూన్ 2 డెడ్ లైన్**

తెలంగాణ ఉద్యమకారుల డిమాండ్లను నెరవేర్చాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి అల్టిమేటం జారీ చేశారు. డిమాండ్లు నెరవేరకపోతే భారీ ఎత్తున ప్రత్యక్ష ఆందోళనలు చేపడతామని, దీనిద్వారా ఉద్యమకారుల మద్దతు కూడగడుతున్నారు.

# రాష్ట్రస్థాయిలో మెదక్ జిల్లా విద్యార్థుల ప్రభంజనం




**మెదక్ (ప్రజాజ్యోతి) మే 17 :** తెలంగాణ మోడల్ యునైటెడ్ నేషన్స్ కార్యక్రమం రాష్ట్రస్థాయిలో 15 16 17 వ తేదిలలో టీజీఐ ఆర్ డీ హైదరాబాద్ లో జరిగిన కార్యక్రమంలో ఉనేసెఫ్ కమిటీలో ఎన్హాన్సింగ్ చైల్డ్ ప్రొటెక్షన్ ఫ్రేమవర్క్ టూ ప్రెవేంట్ అండ్ టూ రెస్పాండ్ ఎక్సప్లటేషన్ , ట్రాఫికింగ్ , లేబర్ ఎజెండా అంశంలో పదిమందికి విజేతలలో 8 మంది ఎనిమిది మంది విజేతలు మెదక్ జిల్లాకు చెందినవారే అదేవిధంగా మెదక్ జిల్లా నుండి ప్రెస్ సభ్యుడిగా ఎంపికైన శంకరంపేట్ ఆర్ కు చెందిన అబ్బాయికి స్పెషల్ మెన్షన్ అవార్డు రావడం గమనార్హం యూనిసేస్ కమిటీలో భాగంగా స్పెషల్ డెలిగేటుగా పి పూజ శ్రీ హై కమెండేషన్స్ వన్ గా బి అభిజ్ఞ, హై కమెండేషన్ టు గా ఎల్ వనిషిక, స్పెషల్ మెన్షన్ గా కె అభిజ్ఞ హానరబుల్ మెన్షన్ లో టీ జయశ్రీ, ఆర్సియా ఫాతిమా, పి ఐశ్వర్య, ఏ సమీక్ష విజేతలుగా నిలిచారు. వీరిలో జిల్లా స్థాయి నుండి ఎన్నికైన 11 మందిలో 9 మంది విజేతలుగా నిలవడం మెదక్ జిల్లాకు గర్వకారణం అని , ఇందుకు కారకులైన అందరికి జిల్లా విద్యాధికారి రాజు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గైడ్ టీచర్ గా టి లింగమయ్య, జె స్వరూపారాణి, సందీప్ కృష్ణ మరియు రిసోర్స్ పర్సనల్గా ఉన్నం రవిబాబు జడ్పీ హెచ్ ఎస్ బూరుగుపల్లి తిరనగరి నర్సింలు జడ్పీ హెచ్ ఎస్ నాగసానపల్లి పాల్గొన్నారు.

## మొరంగ పల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా సోమారపు బాబు నియామకం



**మోమిన్ పెట్. (ప్రజాజ్యోతి) మే(17) :** మొరంగ పల్లిగ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా సోమరపు బాబును నియమించడం జరిగింది మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మన్నె శంకర్ యాదవ్ ఆధ్వర్యంలో సోమరపు బాబును నియమించినట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి మణయ్య యాదవ్ మాజీ ఎంపీపీ ఒగ్గు మల్లయ్య జిల్లా డిసిసి ప్రధానకార్యదర్శిఈ. వెంకటయ్య తెలిపారు. గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కమిటీ మేరకు నియామకం జరిగినట్లు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సోమారపు బాబు మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ సూచన మేరకు నాకు ఈ బాధ్యత అప్పగించినందుకు ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందే విధంగా గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు కాంగ్రెస్ పార్టీ చేసే అభివృద్ధి పథకాలుపనులను ఇంటింటికి వివరిస్తా అన్నారుప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు నాకు గ్రామ అధ్యక్షులుగా నియమించినందుకు కమిటీ సభ్యులకు గ్రామస్తులకు పెద్దలందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## వరి కొనుగోలు వేగవంతం

**– రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు**
**– డి ఎం సివిల్ సప్లై మోహన్ కృష్ణ**





**వికారాబాద్ ప్రతినిధి, మే 17(ప్రజాజ్యోతి):** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాలోని రైస్ మిల్లులుతో పాటు వరి కొనుగోలు కేంద్రాల్లో పరిశీలనలు నిర్వహిస్తూ, వరి కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా డీఎంసీఎస్ మోహన్ కృష్ణ, డీసీఓ నాగార్జున తెలిపారు. ఆదివారం పరిగి, బురాన్‌పూర్ (బొంరాస్‌పేట్), గౌరారం, కొడంగల్, దౌల్తాబాద్ ప్రాంతాల్లోని పలు రైస్ మిల్లులు, కొనుగోలు కేంద్రాలను సందర్శించి పరిస్థితులను సమీక్షించారు. రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని తక్షణమే స్వీకరించి, నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా మిల్లింగ్ ప్రక్రియను సమయానికి పూర్తి చేయాలని మిల్లర్లకు సూచించారు. కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం నిల్వలు పెరగకుండా మిల్లర్లు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. రవాణా, హమాలి, నిల్వ, మిల్లింగ్ ప్రక్రియల్లో ఎటువంటి ఆలస్యం లేకుండా నిరంతరం పర్యవేక్షణ జరుగుతోందన్నారు. ప్రతి మిల్లులో పోలీస్ అధికారుల సహకారంతో పర్యవేక్షణ కొనసాగుతోందని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అలాగే బస్తాల కొరత లేకుండా చూసుకోవడంతో పాటు వాహనాలు, హమాలీలను సమృద్ధిగా ఏర్పాటు చేసి ధాన్యం అన్‌లోడింగ్ వేగంగా పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పౌర సరఫరాల శాఖ అధికారులు, మోహన్ కృష్ణ, సుదర్శన్, డీసీఓ నాగార్జున, డీటీలతో పాటు పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## యువత ఉద్యోగాలకే పరిమితం కాకుండా స్వయం ఉపాధి వైపు అడుగులు వేయాలి

**– ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి**
**– కోడిచర్లలో మాల్లేష్ యాదవ్ రియల్ ఎస్టేట్ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి**





**కొత్తూర్ మే 17 (ప్రజా జ్యోతి) :** కొత్తూరు మండలంలోని కొడిచెర్ల గ్రామంలో మల్లేష్ యాదవ్ ఏర్పాటుచేసిన ఇంక్రెడిబుల్ ఇండియా రియల్ ఎస్టేట్ కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా నవీన్ రెడ్డి మాట్లాడుతూ..వ్యాపార రంగంలో పారదర్శకత,నమ్మకం ముఖ్యమని పేర్కొన్నారు.యువత స్వయం ఉపాధి వైపు అడుగులు వేయాలని,రియల్ ఎస్టేట్ రంగం అభివృద్ధికి అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి కిషన్ నాయక్,ప్రజా ప్రతినిధులు నాయకులు వెంకట్ రెడ్డి,మాణిక్ రెడ్డి,శివ చారి,నరసింహ గౌడ్, కడాల శ్రీశైలం,చెన్నయ్య యాదవ్,రాముల యాదవ్,జనార్దన్ యాదవ్,నరేష్ రెడ్డి,రాందాస్,బిచ్య నాయక్,సంతోష్ నాయక్,శంకర్ నాయక్ నరేష్ నాయక్ వినోద్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మెగా జాబ్ మేళాను ప్రారంభించిన ఎమ్మెల్యే శ్రీగణేష్

**నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాల కల్పనపై ప్రత్యేక దృష్టి**





**బోయిన్ పల్లి, మే 17 (ప్రజా జ్యోతి) :** కంటోన్మెంట్ నియోజకవర్గంలోని మారేడ్‌పల్లి మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్‌లో ఆది వారం నిర్వహించిన మెగా జాబ్ మేళాను కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. కాంగ్రెస్ పార్టీ నాయకుడు సంతోష్ యాదవ్ ఆధ్వర్యంలో నియోజకవర్గ నిరుద్యోగ యువతీ యువకుల కోసం ఈ భారీ ఉద్యోగ మేళా నిర్వహించబడింది.ఈ జాబ్ మేళాలో మహేంద్ర, విప్రో, టెలీ కాన్ఫరెన్స్, హెల్త్‌కేర్, ఐటీ, బీపీఓ రంగాలకు చెందిన సుమారు 50 ప్రముఖ సంస్థలు పాల్గొని యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాయి. వివిధ రంగాల్లో ఉద్యోగ అవకాశాల కోసం పెద్ద సంఖ్యలో యువత హాజరై ఇంటర్వ్యూల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీగణేష్ మాట్లాడుతూ, నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని మంచి ఉద్యోగాలు సాధించి తమ జీవితాల్లో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. యువత భవిష్యత్తు కోసం ఇంత పెద్ద స్థాయిలో జాబ్ మేళా నిర్వహించిన సంతోష్ యాదవ్‌ను ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం ఎంపికైన అభ్యర్థులకు ఎమ్మెల్యే స్వయంగా నియామక పత్రాలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి వేగం పెంచాలి - బసవపున్నయ్య







**వికారాబాద్ ప్రతినిధి,మే 17(ప్రజా జ్యోతి):** జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వం మరింత వేగం చూపాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి. బసవపున్నయ్య కోరారు. వికారాబాద్ జిల్లాలో నిర్వహించిన టీ డబ్ల్యూ జె ఎఫ్ మహాసభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఏళ్ల తరబడి జర్నలిస్టుల సమస్యలు పెండింగ్‌లో ఉండటంతో వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన తెలిపారు. ముఖ్యంగా గత రెండున్నర సంవత్సరాలుగా అక్రెడిటేషన్లు లేక జర్నలిస్టులు అష్టకష్టాలు పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే ఇటీవల ప్రభుత్వం అక్రెడిటేషన్లు, ఇండ్ల స్థలాల జారీ ప్రక్రియ ప్రారంభించడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిన 29 కార్మిక చట్టాలలో వర్కింగ్ జర్నలిస్టులకు సంబంధించిన రెండు చట్టాలు కూడా ఉన్నాయని గుర్తు చేశారు. ఇండ్ల స్థలాల కేటాయింపు ప్రక్రియలో జర్నలిస్టు సంఘాల అభిప్రాయం తీసుకోకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. మహిళా జర్నలిస్టుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతోందని, వారికి ప్రత్యేక సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. రాత్రి సమయంలో పని చేసే మహిళా జర్నలిస్టులకు సురక్షిత రవాణా సౌకర్యం కల్పించాలని సూచించారు. ప్రభుత్వ ఉద్యోగులకు అమలు చేస్తున్న నూతన హెల్త్ కార్డు పథకాన్ని జర్నలిస్టులకు కూడా వర్తింప చేయాలని కోరారు. జర్నలిస్టులు ప్రభుత్వం ప్రజల మధ్య వారధిగా పనిచేస్తారని, వారి స్వేచ్ఛను కాపాడాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందని పేర్కొన్నారు. ఈ మహాసభకు సీనియర్ జర్నలిస్ట్ మహ్మద్ షఫీ అధ్యక్షత వహించగా, ఎం. రవీందర్, సంజీవ్, రాంచందర్, వెంకట్ రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**తీర్మానాలు:** జర్నలిస్టుల ఇండ్ల స్థలాలు, అక్రెడిటేషన్లు, హెల్త్ కార్డుల మంజూరు వేగవంతం చేయాలి

మహిళా జర్నలిస్టులకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించాలి. ఇండ్ల స్థలాల కేటాయింపులో జర్నలిస్టు సంఘాల అభిప్రాయం తీసుకోవాలి, మీడియా అకాడమీ ద్వారా సంక్షేమ పథకాలు, శిక్షణ కార్యక్రమాలు విస్తరించాలి

వికారాబాద్ జర్నలిస్టులకు స్థానికంగా ఇండ్ల స్థలాలు కేటాయించాలి.

కొత్త కమిటీ ఎన్నిక: వికారాబాద్ జిల్లా టిడబ్ల్యూజేఎఫ్ నూతన కమిటీ 34 మంది సభ్యులతో ఎన్నికైంది. అధ్యక్షుడిగా టి. రాంచందర్, కార్యదర్శిగా ఎం.డి.షఫీ ఎంపిక కాగా, ఇతర పదవులకు పలువురు సభ్యులు ఎన్నికయ్యారు. అనంతరం కొత్త కమిటీని ఘనంగా సన్మానించారు.

## ప్రజా పాలనలో విద్యా వారోత్సవాలు విజయవంతం







### ప్రతిభావంతులకు పురస్కారాలు

**వికారాబాద్ ప్రతినిధి, మే 17(ప్రజా జ్యోతి):** విద్యా వారోత్సవాల ముగింపు కార్యక్రమం ఆదివారం ఐడీఓసీ కలెక్టరేట్‌లో ఘనంగా నిర్వహించబడింది. కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), జిల్లా విద్యాధికారి, వివిధ మండలాల విద్యాధికారులు, మోడల్ స్కూల్ ప్రిన్సిపల్స్, కేజీబీవీ ఎస్ఓలు, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, డీఈఓ కార్యాలయ సిబ్బంది, పీఈటీలు, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు, తల్లిదండ్రులు, పాత్రికేయులు హాజరయ్యారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల్లో ప్రతిభను వెలికితీయడంలో జిల్లా విద్యాధికారి చేస్తున్న కృషిని ప్రశంసించారు. విద్యార్థుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయని, వారికి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా విద్యాధికారి మాట్లాడుతూ "99 రోజుల ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక"లో భాగంగా విద్యా వారోత్సవాలను పాఠశాల స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు విజయవంతంగా నిర్వహించామని తెలిపారు. ఇందులో భాగస్వామ్యమైన అందరికీ అభినందనలు తెలియజేశారు. ముగింపు కార్యక్రమంలో పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు మొదటి, రెండవ, మూడవ బహుమతులు అందజేశారు. అలాగే ఇంటర్మీడియట్‌లో ఉత్తీర్ణతలో విశేష పురోగతి సాధించిన విద్యార్థులను సత్కరించారు. రెసిడెన్షియల్ స్కూల్స్ విభాగంలోనూ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పురస్కారాలు ప్రదానం చేశారు. ప్రతి విజేతకు రూ.10,000 చెక్కు అందజేశారు. ఉల్లాస్ కార్యక్రమంలో ప్రతిభ కనబరిచిన వయోజనులకు సర్టిఫికెట్లు అందజేసి సన్మానించారు. అదే విధంగా కేజీబీవీ, పీఎం శ్రీ, టీజీఎంఎస్ పాఠశాలల్లో నిర్వహించిన సమ్మర్ క్యాంపుల్లో భాగంగా విశేషంగా పనిచేసిన ప్రిన్సిపల్స్, హెడ్‌మాస్టర్లు, ఎస్ఓలను సత్కరించారు.

## ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే శ్రీగణేష్





**పేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే లక్ష్యం**

**సికింద్రాబాద్, మే 17 (ప్రజా జ్యోతి) :** కంటోన్మెంట్ నియోజకవర్గంలోని మోండా డివిజన్ పరిధి అంబేద్కర్ నగర్ ప్రాంతంలో ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. కాంగ్రెస్ పార్టీ నాయకుడు బద్రీనాథ్ యాదవ్ ఆధ్వర్యంలో ఈ వైద్య శిబిరం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీగణేష్ మాట్లాడుతూ, పేద మరియు మధ్యతరగతి ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను అందుబాటులోకి తేవడమే ప్రభుత్వంతో పాటు ప్రజాప్రతినిధుల ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు. ఇటువంటి ఉచిత వైద్య శిబిరాలు ప్రజల్లో ఆరోగ్య భరోసాను పెంపొందిస్తాయని, పేద ప్రజలు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సామాజిక బాధ్యతతో నాయకులు ప్రజోపయోగకర కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్న ఎమ్మెల్యే, భవిష్యత్తులో కూడా మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగేష్ యాదవ్, నర్సింగరావు తదితరులు పాల్గొని ప్రజలకు వైద్య సేవల ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు.

## శ్రీ చెన్నకేశవ స్వామికి పూజలు నిర్వహించిన గ్రామస్థులు


**– ఆలయ పునర్నిర్మాణం చేయాలని ప్రజల డిమాండ్**
**– గ్రామ ప్రజల విశ్వాసాలను కాపాడాలని ఉక్కుల అశోక్ విజ్ఞప్తి**



**ఇబ్రహీంపట్నం మే 17 ప్రజాజ్యోతి :** జిహెచ్ఎంసి ఆదిభట్ల సర్కిల్ పరిధిలోని చింతపల్లి గూడ గ్రామంలోని ప్రగతి వెంచర్‌లో ఉన్న పురాతన శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయం వద్ద ఆదివారం గ్రామస్థులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సుమారు 100 సంవత్సరాల చరిత్ర కలిగిన ఈ ఆలయాన్ని గ్రామ ప్రజలు అత్యంత పవిత్రమైన దేవస్థానంగా భావిస్తూ తరతరాలుగా పూజలు నిర్వహిస్తూ వస్తున్నారు. కోరిన కోరికలు తీర్చే ఆలయంగా ఈ దేవాలయానికి ప్రత్యేక గుర్తింపు ఉందని గ్రామ పెద్దలు తెలిపారు. ఇటీవల ఆలయం కూల్చివేత ఘటనపై గ్రామ ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ, ఆలయ పునర్నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆదివారం ఉదయం గ్రామస్థులు పెద్ద సంఖ్యలో ఆలయ ప్రాంగణానికి చేరుకుని శ్రీ చెన్నకేశవ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మాట్లాడుతూ, "మా గ్రామ దైవంగా భావించే చెన్నకేశవ స్వామి ఆలయాన్ని తిరిగి నిర్మించాలి. వందేళ్ల చరిత్ర కలిగిన ఆలయాన్ని కాపాడటం అందరి బాధ్యత" అని పేర్కొన్నారు. గ్రామ ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసాలను దెబ్బతీసే చర్యలు సమాజంలో విభేదాలకు దారితీస్తాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. దళిత చైతన్య వేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ఉక్కుల అశోక్ మాట్లాడుతూ... గ్రామ ప్రజల మనోభావాలను గౌరవిస్తూ సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ఆలయ పునర్నిర్మాణానికి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు జోగు శేఖర్, ఉడుతల రవి గౌడ్, జోగు సంజీవ, కొండ్రు రాములు, జోగు పోచయ్య, జోగు స్వామి, జోగు రాములు, జోగు పెంటయ్య, జోగు ముత్తయ్య, జోగు మహేందర్, చెరుకూరి గిరి తో పాటు పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న
## ప్రజా వ్యతిరేక కార్యక్రమాలపై పోరాడాలి

- మాజీమంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి
- నర్కుడ బిజెపి సీనియర్ నాయకులు గూడెపు రాజేందర్ అతని అనుచరులతో కలిసి మాజీ మంత్రి సబితా రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరిక



**రాజేంద్రనగర్, మే 17 (ప్రజా జ్యోతి) :** కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక కార్యక్రమాలపై పోరాడాలని మాజీమంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పిలుపునిచ్చారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డీసీసీబీ డైరెక్టర్,శంషాబాద్ మాజీ జెడ్పిటీసీ బుర్కుంట సతీష్ ఆధ్వర్యంలో ఆదివారం శంషాబాద్ మండలం నర్కుడకు చెందిన బిజెపి సీనియర్ నాయకుడు గూడెం రాజేందర్ బృందం బలవంతరావు, గూడెపు గోపాల్, గూడెపు రవి కిరణ్, గూడెపు కళ్యాణ్, సంపత్ లు మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇన్చార్జి కార్తిక్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. బిఆర్ఎస్ పార్టీలో చేరిన వారికి మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాజేంద్రనగర్ నియోజకవర్గం లో బిఆర్ఎస్ పార్టీ బలంగా ఉందని, రానున్న రోజుల్లో ఈ ఎన్నికలు వచ్చినా బిఆర్ఎస్ పార్టీ గెలిపి లక్ష్యంగా అందరూ కలిసికట్టుగా సమన్వయంతో పని చేయాలన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి మూడేళ్లు గడుస్తున్న ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయకుండా కాలయాపన చేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక కార్యక్రమాలను ఎప్పటికప్పుడు గ్రామ గ్రామాన్ని తీసుకెళ్లి ప్రజలను వివరించి ప్రజలను చైతన్యం చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు తలెత్తుతున్న సమస్యలపై ప్రజల పక్షాన ఉండి బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పోరాడాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలి

**సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కే శ్రీనివాస్**



**తాండూరు మే 17 ప్రజా జ్యోతి :** పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను కేంద్ర ప్రభుత్వం వెంటనే తగ్గించాలని సిపిఎం, సిఐటియు, దళిత మైనార్టీ ప్రజాసంఘాల నాయకులు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం నాడు కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా తాండ్రు పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ ధరలను నిరంతరం పెంచుతూ సామాన్య ప్రజలపై భారం మోపుతున్న కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం సామాన్య మధ్యతరగతి కుటుంబాలపై భారం మోపుతున్నాయని విమర్శించారు. అంతర్జాతీయ మార్కెట్లో క్రూడ్ ఆయిల్ ధరలు తగ్గినప్పటికీ దేశంలో మాత్రం పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను తగ్గించకుండా ప్రజలపై భారం మోపుతున్నారని మండిపడ్డారు.ఈ నిరసన కార్యక్రమంలో సిపిఎం, సిఐటియు, ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు చంద్రయ్య, తెలంగాణ మైనార్టీ హక్కుల పోరాట సమితి తాండూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఎండి సాదిక్, తాండూర్ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ నరేష్, శ్రీనివాస్, వీరేశం, ఎండి మగ్దుమ్, రఘుపతి తదితరులు ఉన్నారు.

## బండి సంజయ్‌ను మంత్రి పదవి నుంచి తప్పించాలి

**– డా. మెతుకు ఆనంద్ డిమాండ్**



**వికారాబాద్ ప్రతినిధి, మే 17 (ప్రజాజ్యోతి):** బాధితురాలికి న్యాయం జరగాలంటే కేంద్ర మంత్రి బండి సంజయ్‌ను మంత్రివర్గం నుంచి తొలగించాలని డా.మెతుకు ఆనంద్ డిమాండ్ చేశారు. ఆయన పదవిలో కొనసాగితే విచారణ నిష్పక్షపాతంగా జరిగే అవకాశాలు తగ్గుతాయని అన్నారు. ఈ కేసులో నిందితుడు బండి భగీరథను అరెస్ట్ చేయడంపై రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని, రేవంత్ రెడ్డి ప్రభుత్వం పనితీరు ప్రశ్నార్థకమైందని విమర్శించారు. భగీరథ ఎక్కడున్నాడో బండి సంజయ్‌కు ముందే తెలిసి ఉండవచ్చని ఆయన వ్యాఖ్యానించారు. తొమ్మిది రోజుల తర్వాత నిందితుడిని పోలీసులకు అప్పగించడం నైతికంగా సరైంది కాదని, ప్రజా ఒత్తిడి కారణంగానే ఈ చర్య తీసుకున్నారని ఆరోపించారు. బాధితురాలి ఫిర్యాదు స్వీకరణలో కూడా ఆలస్యం జరగడం తీవ్ర ఆందోళన కలిగించిందన్నారు. మీడియా నిజాలను వెలుగులోకి తేవడంలో విఫలమైందని, సోషల్ మీడియా మాత్రం న్యాయం కోసం తోడ్పడిందని పేర్కొన్నారు. కాబట్టి బండి సంజయ్ స్వచ్ఛందంగా రాజీనామా చేయాలి లేదా ప్రధాని నరేంద్ర మోదీ ఆయనను పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు.

## పెంజర్ల శ్రీ అనంత పద్మనాభ స్వామి ఆలయంలో గోశాల ప్రారంభోత్సవం

**– ఆలయ కమిటీ చైర్మన్ బెజవాడ అనితారెడ్డి**
**– ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,ఎంఎస్ఎన్ అధినేత జీవన్ రెడ్డి**



**కొత్తూర్ మే 17 (ప్రజాజ్యోతి) :** కొత్తూరు మండలంలోని పెంజర్లలో ప్రసిద్ధిగాంచిన శ్రీ అనంతపద్మనాభ స్వామి ఆలయంలో ఆలయ కమిటీ చైర్మన్ బెజవాడ అనితారెడ్డి ఆధ్వ ర్యంలో నేడు ఉదయం 9 గంట లకు గోశాల ప్రారం భోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్, ఎంఎస్ఎన్ అధినేత జీవన్ రెడ్డి హాజరై ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, మీడియా సోదరులు, భక్తులు అందరూ పాల్గొని విజయవంతం చేయవలసిందిగా ఆలయ కమిటీ చైర్మన్ బెజవాడ అనితారెడ్డి కోరారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**కేశంపేట మే 17 (ప్రజా జ్యోతి) :** చిన్న నాడు కలిసి చదువుకున్న విద్యార్థులు ఆదివారం కేశంపేట మండల కేంద్రంలోని బీ ఎస్ వై ఫంక్షన్ హాల్ లో పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం నిర్వహించుకున్నారు.2010- 2011 సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న విద్యార్థులు చిన్న నాడు కలసి చదువుకున్న పూర్వ జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. కలిసి చదువుకున్న విద్యార్థులు వివిధ రంగాలలో స్థిరపడడంతో ఉపాధ్యాయులు వారిని అభినందించారు. చిన్ననాడు చదువు చెప్పిన గురువులను విద్యార్థులు ఘనంగా సన్మానించి గురుభక్తిని చాటుకున్నారు.ఈ కార్యక్రమానికి 80 మంది విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు కృష్ణ రత్నం శ్రీనివాస్ రెడ్డి సురేష్ కరుణాకర్ శైలజ సునీత అరుణ మంజుల విజయలక్ష్మి అర్ఫదిన్ రామచంద్రయ్యలు పాల్గొన్నారు.

# కొనుగోళ్లలో జాప్యంపై బిఆర్ ఎస్ నిరసన

ఎండపల్లి, మే 17,ప్రజా జ్యోతి
ఆరుగాలం కష్టపడి పండించిన పంటను కొనుగోలు చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని బీఆర్ఎస్ నేతలు ఆరోపించారు. వరి ధాన్యం కొనుగోళ్లలో జరుగుతున్న ఆలస్యం, పై జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల బీఆర్ఎస్ పార్టీ ఆదివారం నిరసన చేపట్టారు, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదేశాల మేరకు, ఎండపల్లి టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో



మండల నాయకులతో కలిసి మండలంలోని పలు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి, కొనుగోళ్లలో జాప్యం పై, రైతులకు మద్దతుగా నిరసన తెలుపడం జరిగింది, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లో ,రైతులను ఆదుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. లారీల కొరత కారణంగా తూకం వేసిన బస్తాలు ఎక్కడికక్కడే ఉండిపోయాయని , కొనుగోలు వెంటనే వేగవంతం చేయాలని పేర్కొన్నారు. రైతు లేనిదే రాజ్యం లేదు,మన రైతన్నలకు అండగా ఉందాం, పోరాడుదాం అంటూ నాయకులు, కార్యకర్తలు నినాదాలు చేశారు. జై తెలంగాణ రైతన్న, జై బీఆర్ఎస్ అంటూ నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సింహాచలం జగన్, పలు గ్రామాల మాజీ సర్పంచ్ లు,ఎంపీటీసీలు, మండల నేతలు,నాయకులు, యువ విభాగం నాయకులు,వివిధ గ్రామ శాఖల అధ్యక్షులు,కార్యకర్తలు పాల్గొన్నారు,

## జిల్లా స్థాయి ప్రతిభా సత్కారంలో భూపతిపూర్ విద్యార్థినుల మెరుపు

రాయికల్, మే 17 (ప్రజా జ్యోతి)
జగిత్యాల జిల్లా కలెక్టరేట్ ఆడిటోరియంలో ఆదివారం నిర్వహించిన జిల్లా స్థాయి పదో తరగతి ప్రతిభా పురస్కార కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భూపతిపూర్‌కు చెందిన విద్యార్థినులు న్యాతగిరి సంజన, అయేషా ఘన సత్కారం అందుకున్నారు. మండల స్థాయిలో ద్వితీయ ర్యాంకులు సాధించిన ఈ విద్యార్థినులను రాష్ట్ర మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చేతుల మీదుగా సన్మాన పత్రాలు, జ్ఞాపికలతో



ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, జిల్లా విద్యాధికారి కె. రాము పాల్గొని విద్యార్థుల ప్రతిభను అభినందించారు. అలాగే మండల విద్యాధికారి రాఘవులు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు యూ.వి. రమణి, ఉపాధ్యాయులు బొల్లె చిన్నయ్య, పులిశెట్టి సంజయ్ కుమార్, గాలి పుష్పలత, చింత శైలజతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు హాజరయ్యారు విద్యార్థుల విజయానికి ఉపాధ్యాయుల కృషి, తల్లిదండ్రుల ప్రోత్సాహం ప్రధాన కారణమని పలువురు అభిప్రాయపడ్డారు.

## దివ్యాంగులకు ఉచిత వీల్‌చైర్ల పంపిణీ

కొడిమ్యాల, మే 17,(ప్రజాజ్యోతి):
మండలం పూడూరు గ్రామంలో పీపుల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దివ్యాంగులకు ఉచితంగా వీల్‌చైర్లను పంపిణీ చేశారు. జిల్లా కవెనెంట్ అధ్యక్షుడు ఈదురు శ్రీనివాస్, ఉమెన్స్ జిల్లా అధ్యక్షురాలు ఈదురి వనిత ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ దివ్యాంగుల సంక్షేమానికి ఇలాంటి సేవా కార్యక్రమాలు



ఎంతో అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కడారి మల్లేశం, ఉపసర్పంచ్ సంతోష్,మానవ హక్కుల సంఘం జిల్లా అధ్యక్షుడు పర్లపల్లి ఏలీయా, నాయకులు చిర్ర చింటు, అనుమండ్ల అజయ్, ప్రేమ్ సాగర్,వార్డు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## కొలనూరు లో విద్యార్థులకు క్రికెట్ కిట్ అందజేత.

కోనరావుపేట, మే.17(ప్రజా జ్యోతి)
విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని విద్యా కమిటీ మాజీ చైర్మన్ వీర వేణి తిరుపతి యాదవ్ ,అన్నారు. కోనరావుపేట మండలం కొలనూరు గ్రామానికి చెందిన పాఠశాల విద్యా కమిటీ మాజీ చైర్మన్ వీర



వేణి తిరుపతి యాదవ్, తన సొంత డబ్బులతో 5 వేల 5 వందల విలువగల క్రికెట్ కిట్టును విద్యార్థులకు అందజేశారు .ఈ సందర్భంగా మాట్లాడుతూ. శారీరక మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తిని పెంపొందించి భవిష్యత్తులో మంచి క్రీడాకారులుగా ఎదగడానికి విద్యార్థులను యువతను ప్రోత్సహించాలనే ఉద్దేశంతోనే క్రికెట్ కిట్టును అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు యువకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# రాయికల్‌లో ఇసుక మాఫియాపై ఆరోపణలు తీవ్రం

- అక్రమ ఇసుక రవాణాపై ఫిర్యాదులు పెరిగినా స్పందించని పోలీసులు
- ఇసుక వ్యాపారుల వద్ద నుంచి మామూళ్లు తీసుకుంటున్నారన్న ఆరోపణలు
- రాత్రివేళల్లో నిర్బంధం లేకుండా సాగుతున్న ట్రాక్టర్ దందా
- ప్రజల ఆగ్రహానికి గురవుతున్న పోలీస్, రెవెన్యూ యంత్రాంగం

రాయికల్, మే 17 (ప్రజా జ్యోతి)
రాయికల్ మండలంలో అక్రమ ఇసుక రవాణా వ్యవహారం రోజురోజుకు మరింత వివాదాస్పదంగా మారుతోంది. ఇప్పటికే గోదావరి పరివాహక ప్రాంతాల్లో యథేచ్ఛగా ఇసుక తవ్వకాలు జరుగుతున్నాయన్న విమర్శలు వెల్లువెత్తుతుండగా, ఇప్పుడు ఈ దందాపై పోలీసులు పూర్తిగా కన్నెత్తి చూడడం లేదన్న ఆరోపణలు తీవ్రంగా వినిపిస్తున్నాయి. అంతేకాకుండా కొంతమంది పోలీసు సిబ్బంది ఇసుక వ్యాపారుల వద్ద నుంచి భారీగా మామూళ్లు తీసుకుంటున్నారనే చర్చ మండల వ్యాప్తంగా హాట్‌టాపిక్‌గా మారింది. రాత్రి వేళల్లో కొత్తపేట, మూటపెల్లి, ఇటిక్యాల ప్రాంతాల నుంచి వందలాది ట్రాక్టర్ల ద్వారా ఇసుకను తరలిస్తున్నప్పటికీ చెక్‌పోస్టులు, తనిఖీలు కనిపించకపోవడం అనుమానాలకు తావిస్తోంది. స్థానికులు పలుమార్లు ఫిర్యాదులు చేసినా పోలీసులు స్పందించడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. కొందరు ఇసుక వ్యాపారులు ముందుగానే 'సెట్టింగ్' చేసుకుని నిరభ్యంతరంగా ఇసుక తరలిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా రాత్రి సమయంలో గ్రామీణ రహదారులపై భారీగా ట్రాక్టర్లు సంచరిస్తుండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోడ్లు దెబ్బతినడం, దుమ్ము కాలుష్యం పెరగడం, ప్రమాదాల ముప్పు ఎక్కువవుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు మండిపడుతున్నారు. అక్రమ ఇసుక రవాణా జరుగుతున్న మార్గాలపై పోలీసులు నిఘా పెట్టకపోవడం వెనుక ఆర్థిక లావాదేవీలే కారణమని స్థానికులు బహిరంగంగానే ఆరోపిస్తున్నారు.ఇక ఇసుక వ్యాపారులు మండలంలోని కొందరు అధికారులతో కుమ్మక్కై అక్రమ టెండర్ల పేరుతో కోట్ల రూపాయల వ్యాపారం సాగిస్తున్నారని సమాచారం. వీడీసీల పేరుతో జరుగుతున్న ఈ వ్యవహారంపై ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినా అమలు మాత్రం కనిపించడం లేదు. అక్రమ రవాణాను అడ్డుకోవాల్సిన యంత్రాంగమే మౌనంగా ఉండటంతో ఇసుక మాఫియా మరింత రెచ్చిపోతోందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాయికల్ మండలం నుంచి జగిత్యాల, కోరుట్ల, మెట్‌పల్లి, మల్లాపూర్ ప్రాంతాలకు అక్రమంగా ఇసుక తరలింపు కొనసాగుతున్నా పోలీసులు ఒక్కటంటే ఒక్క పెద్ద కేసు నమోదు చేయకపోవడం పలు అనుమానాలకు దారితీస్తోంది. కొంతమంది ట్రాక్టర్ యజమానులు, ఇసుక వ్యాపారుల వద్ద నుంచి నెలవారీగా డబ్బులు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో ప్రజలు పోలీస్




శాఖ వైఖరిపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి అక్రమ ఇసుక రవాణాపై ప్రత్యేక దాడులు నిర్వహించాలని, ఇందులో ప్రమేయం ఉన్న అధికారులపై విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## ఎఫ్ సెట్ లో-2026 అల్ఫోర్స్ చారిత్రాత్మక విజయం

కరీంనగర్ టౌన్ , మే 17 (ప్రజాజ్యోతి )
ఎఫ్ సెట్ -2026 ఫలితాల్లో అద్భుత ప్రతిభ కనబరిచి చారిత్రాత్మక విజయాన్ని నమోదు చేశారు. ఆదివారం ప్రకటించిన ఇంజనీరింగ్, హూసేన్ 272వ ర్యాంకు, వి. రుచిత 293వ ర్యాంకులతో పాటు పలువురు విద్యార్థులు అత్యుత్తమ ర్యాంకులు సాధించారు.ఈ ఫలితాల్లో 32 మంది విద్యార్థులు 1,000 లోపు విద్యార్థులు ఐ ఐ టి అడ్వాన్స్ కు అర్హత సాధించడం హర్షనీయమని .అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి తెలిపారు.పటిష్ట







అగ్రికల్చర్ మరియు ఫార్మసీ ఫలితాల్లో అల్ఫోర్స్ విద్యార్థులు రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించి సంస్థ ప్రతిష్టను మరింత పెంచారు.అగ్రికల్చర్, ఫార్మసీ విభాగంలో డి. రిత్విక్ 11వ ర్యాంకు సాధించగా, ఇంజనీరింగ్ విభాగంలో పి. చరణ్ 22వ ర్యాంకు సాధించి సత్తా చాటాడు. సి.హెచ్. లక్ష్మీహసిని 74వ ర్యాంకు, నిదా 157వ ర్యాంకు, పి. అక్షయ 251వ ర్యాంకు, ఎల్. అర్యన్ రావు 252వ ర్యాంకు, మహ్మద్ ర్యాంకులు సాధించడం విశేషం. అలాగే 57 మంది 2,000 లోపు, 88 మంది 3,000 లోపు, 127 మంది 4,000 లోపు, 169 మంది విద్యార్థులు 5,000 లోపు ర్యాంకులు సాధించి అల్ఫోర్స్ విద్యా ప్రమాణాలను మరోసారి నిరూపించారు.
ఇటీవల ప్రకటించిన ఐ ఐ టి మెయిన్స్ ఫలితాల్లో కూడా అల్ఫోర్స్ విద్యార్థులు విశేష ఫలితాలు సాధించారని, 450 మంది ప్రణాళిక, నాణ్యమైన బోధన, నిరంతర పర్యవేక్షణ, విద్యార్థుల కృషి వల్లే ఈ విజయాలు సాధ్యమయ్యాయని పేర్కొన్నారు.
రాబోయే ఐ ఐ టి అడ్వాన్స్, నీట్ ఫలితాల్లో కూడా అల్ఫోర్స్ విద్యార్థులు అత్యున్నత ర్యాంకులు సాధిస్తారని పేర్కొన్నారు . ఈ సందర్భంగా ర్యాంకులు సాధించిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులు మరియు అధ్యాపక బృందాన్ని నరేందర్ రెడ్డి అభినందించారు.

## ముస్తాబాద్ మండల ఔషధ వ్యాపారుల సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 20న మందుల దుకాణాల బంద్

ముస్తాబాద్, మే 17 ( ప్రజా జ్యోతి):
రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల ఔషధ వ్యాపారుల సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 20వ తేదీన మందుల దుకాణాలను స్వచ్ఛందంగా బంద్ చేయనున్నట్లు సంఘ ప్రతినిధులు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన అంతర్జాల ఔషధ విక్రయ విధానం, ఆన్‌లైన్ మందుల అమ్మకాలు మరియు ఔషధ నియంత్రణ నిబంధనలపై వ్యతిరేకత వ్యక్తం చేస్తూ రాష్ట్ర, దేశ స్థాయి ఔషధ వ్యాపారుల సంఘాల పిలుపు మేరకు ఈ బంద్ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.
బుధవారం రోజున ఉదయం ఆరు గంటల నుండి రాత్రి 12 గంటల వరకు మందుల దుకాణాలు మూసివేయబడతాయని, ప్రజలు



అవసరమైన మందులను ముందుగానే కొనుగోలు చేసుకోవాలని సూచించారు. చిన్న వ్యాపారులను కాపాడాలని, నిబంధనలు ఉల్లంఘిస్తూ జరుగుతున్న అంతర్జాల మందుల విక్రయాలను అరికట్టాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.
ఈ కార్యక్రమానికి మండల సంఘ అధ్యక్షులు చింతజు నారాయణ, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, ఖజాంచి విజయ్ రెడ్డి తదితరులు మద్దతు తెలిపారు.

## రైతుల ధాన్యం వెంటనే కొనుగోలు చేయాలి : బీజేపీ నాయకుల డిమాండ్

ముస్తాబాద్, మే 17 ( ప్రజా జ్యోతి):
ముస్తాబాద్ మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు సొల్ల క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వరి ధాన్యం కొనుగోలు చేయడంలో జాప్యం చేస్తోందని, దీంతో రైతులు మండుతున్న ఎండల్లో ఐకేపీ కేంద్రాల వద్దే పడిగాపులు కాస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.
ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పర్యటనల పేరుతో కళ్లాల వద్దకు వెళ్లి ఫోటోలకు మాత్రమే పోజులు ఇస్తున్నారని, అసలు ధాన్యం కొనుగోలు ఎప్పుడు పూర్తి చేస్తారో ముందుగా స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటివరకు పలుమార్లు వర్షాలు పడినా ప్రభుత్వం మొద్దు నిద్రలోనే ఉందని విమర్శించారు.
క్వింటాలుకు 42.5 కిలోల కొలత పెట్టి రైతుల నుంచి ఐదు కిలోల వరకు అదనంగా వడ్లు తీసుకుంటూ దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు. రైతుల విషయంలో గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన తప్పులనే ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా కొనసాగిస్తోందని ఎద్దేవా చేశారు.
అదేవిధంగా బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య మాట్లాడుతూ పెట్రోల్ ధరలు మూడు రూపాయలు పెరిగాయని కేంద్ర ప్రభుత్వాన్ని మాత్రమే నిందించడం సరికాదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాలనలో ఎన్ని సార్లు ధరలు పెంచిందో లెక్కలు తీయాలని ప్రశ్నించారు.
ప్రపంచ దేశాలు ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాయని, పశ్చిమ ఆసియాలో యుద్ధ పరిస్థితుల కారణంగా ఎగుమతులు దెబ్బతిన్నాయని తెలిపారు. ఇంధన దిగుమతులు పెరిగితే డాలర్ విలువ పెరిగి, రూపాయి విలువ తగ్గే పరిస్థితి వస్తుందని పేర్కొన్నారు.
ప్రధాని నరేంద్ర మోదీ ముందుచూపుతో ఇంధన వినియోగాన్ని తగ్గించడం, విదేశీ వస్తువుల వినియోగాన్ని తగ్గించి స్వదేశీ వస్తువులను ప్రోత్సహించడం ద్వారా దేశాన్ని ఆర్థిక సంక్షోభం నుంచి కాపాడాలని పిలుపునిచ్చారని తెలిపారు. కానీ బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు ప్రజా సమస్యలను పక్కనపెట్టి ఇతర అంశాలపై దృష్టి పెట్టడం విడ్డూరమని విమర్శించారు.
ఐకేపీ కేంద్రాల్లో నిల్వ ఉన్న ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని, లేకపోతే భారతీయ



జనతా పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.
ఈ కార్యక్రమంలో ముస్తాబాద్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ మట్ట వెంకటేశ్వర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు మల్లారపు సంతోష్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎదునూరి గోపి, ఉపాధ్యక్షులు తిరుపతి, మీసా స్వామి, శక్తి కేంద్ర ఇంచార్జిలు మహేష్, స్వామి, వేణుగోపాల్, దిటి సత్తయ్య, చిగురు వెంకన్న, ఉపసర్పంచ్ నక్కల రాజు, ఎల్లం, పున్నం అనిల్, భాను తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్. విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు

ఇల్లంతకుంట మే 17(ప్రజజ్యోతి)
రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం లోని తెలంగాణ మోడల్ స్కూల్ రహీంఖాన్ పేట్ లో చదివిన పదవ తరగతిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక విద్యా వారోత్సవాలలో భాగంగా ప్రభుత్వ విప్, వేములవాడ శాసన సభ్యులు ఆది శ్రీనివాస్, రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ శ్రీమతి గరిమా అగర్వాల్, జిల్లా విద్యాధికారి చేతుల మీదుగా ఆదివారం రోజు ప్రతిభా పురస్కారాలు అందుకున్నారు. 194 మోడల్ స్కూల్ లలో తెలంగాణ మోడల్ స్కూల్ రహీంఖాన్ పేట విద్యార్థిని మెడకొక్కుల హర్షిణి 600 మార్కులకు గాను 588 మార్కులు సాధించి మొదటి స్థానం, రాష్ట్ర స్థాయిలోని ప్రభుత్వ పాఠశాలల లో 8 వ స్థానంలో నిలవడం జరిగింది. విద్యార్థిని మెడకొక్కుల హర్షిణి గౌరవ ప్రభుత్వ విప్ వేములవాడ శాసన సభ్యులు శ్రీ ఆది శ్రీనివాస్ మరియు గౌరవ కలెక్టర్ శ్రీమతి గరిమా అగర్వాల్ గారి చేతుల మీదుగా నగదు పురస్కారం రూ. 10,000 మరియు మెమంటో అందుకున్నారు. 565 పైన మార్కులు వచ్చిన 19 మంది విద్యార్థులు ప్రశంసా పురస్కారం గౌరవ కలెక్టర్ చేతుల మీదుగా అందుకున్నారు ఇంతటి ఘన విజయాన్ని అందించిన విద్యార్థులను ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లి దండ్రులు అభినందించారు.



## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం అపూర్వం

ఎండపల్లి, మే 17, ప్రజా జ్యోతి
దాదాపు 21 సంవత్సరాల తర్వాత తమ స్నేహితులు, చదువు చెప్పిన గురువులను చూసి పూర్వ విద్యార్థులు మురిసిపోయారు. చిన్ననాటి జ్ఞాపకాలను నెమరేసుకుంటూ సందడిగా గడిపారు. జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం పాత గూడూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో



ఎస్సె స్సీ 2004 -2005 సంవత్సరం పూర్తి చేసిన విద్యార్థులు, ఆదివారం హోటల్ సంవిధ లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం అపూర్వంగా నిర్వహించారు. తమపై విద్యార్థుల ప్రేమాభినాలు ఎల్లప్పుడు ఉండాలని కోరుకున్నారు. విద్యార్థినీ విద్యార్థులు ఒకరిని ఒకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. విద్యార్థి దశలో గురువులతో మెలిగిన సందర్భాలను తెలియజేస్తూ సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు,

## ముస్తాబాద్ మండల ఔషధ వ్యాపారుల సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 20న మందుల దుకాణాల బంద్

ముస్తాబాద్, మే 17 ( ప్రజా జ్యోతి):
రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల ఔషధ వ్యాపారుల సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 20వ తేదీన మందుల దుకాణాలను స్వచ్ఛందంగా బంద్ చేయనున్నట్లు సంఘ ప్రతినిధులు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన అంతర్జాల ఔషధ విక్రయ విధానం,



ఆన్‌లైన్ మందుల అమ్మకాలు మరియు ఔషధ నియంత్రణ నిబంధనలపై వ్యతిరేకత వ్యక్తం చేస్తూ రాష్ట్ర, దేశ స్థాయి ఔషధ వ్యాపారుల సంఘాల పిలుపు మేరకు ఈ బంద్ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. బుధవారం రోజున ఉదయం ఆరు గంటల నుండి రాత్రి 12 గంటల వరకు మందుల దుకాణాలు మూసివేయబడతాయని, ప్రజలు అవసరమైన మందులను ముందుగానే కొనుగోలు చేసుకోవాలని సూచించారు. చిన్న వ్యాపారులను కాపాడాలని, నిబంధనలు ఉల్లంఘిస్తూ జరుగుతున్న అంతర్జాల మందుల విక్రయాలను అరికట్టాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమానికి మండల సంఘ అధ్యక్షులు చింతజు నారాయణ, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, ఖజాంచి విజయ్ రెడ్డి తదితరులు మద్దతు తెలిపారు.

## వేములవాడ రూరల్ మర్రిపల్లి లో కుక్కల బీభత్సం - వెంటనే చర్యలు తీసుకోవాలన్న గ్రామస్తులు

వేములవాడ,మే,17:ప్రజాజ్యోతి.
వేములవాడ రూరల్ మండలం మర్రిపల్లి గ్రామంలో ఈరోజు ఉదయం ఆందోళన కలిగించే ఘటన చోటుచేసుకుంది. గ్రామంలో తిరుగుతున్న వీధి కుక్కలు ఒక్కసారిగా బీభత్సం సృష్టిస్తూ పశువులపై దాడులకు దిగాయి.
గ్రామస్థుల వివరాల ప్రకారం, కుక్కల గుంపు ఒక దూడపై దాడి చేసి



తీవ్రంగా గాయపరిచింది. అలాగే సమీపంలో ఉన్న మేకలను కూడా దాడి చేయడంతో పలు పశువులు గాయపడినట్లు తెలుస్తోంది. ఈ ఘటనతో గ్రామంలో భయాందోళన వాతావరణం నెలకొంది.
గత కొన్ని రోజులుగా గ్రామంలో కుక్కల సమస్య పెరుగుతుండటంతో ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. చిన్నపిల్లలు బయటకు వెళ్లడానికి కూడా భయపడుతున్నారని గ్రామస్తులు చెబుతున్నారు. వెంటనే అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు పలువురు కోరుతున్నారు.

# తెలంగాణ ప్రజలు మార్పును కోరుకుంటున్నారు

– కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక పాలన చేస్తున్నారు
– టిఆర్ఎస్ వైరా నియోజకవర్గ ఇన్చార్జ్ గౌరవరపు జగదీష్



**వైరా మే 17 ప్రజా జ్యోతి** తెలంగాణ సమాజం మార్పును కోరుకుంటున్నారని తెలంగాణ రక్షణ సేన టిఆర్ఎస్ వైరా నియోజకవర్గ ఇన్చార్జ్ గౌరవరపు జగదీష్ అన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పోటీబడి ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నారని మండిపడ్డారు. మోడీ ప్రభుత్వం 5 రాష్ట్రాల్లో ఎన్నికల పూర్తికాగానే పెట్రోల్ డీజిల్ రేట్లు పెంచి సామాన్య ప్రజల మీద భారం మోపారని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులు పండించిన ఉత్పత్తులను కొనుగోలు చేయకుండా అలసత్వం వహిస్తుందని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన 420 వాగ్దానాలను విస్మరించి ప్రజలను మోసం చేసిందన్నారు. పరిపాలనలోకొచ్చి రెండున్నర ఏళ్లు గడిచినా, మహిళలకు 2500 ఇవ్వలేదని, నిరుద్యోగులకు 3000 భృతి, ఇవ్వకుండా మోసం చేసిందన్నారు. తెలంగాణ ఉద్యమకారులకు పెన్షన్లు ఇస్తామని, అనేక నోటికొచ్చిన వాగ్దానాలను కాంగ్రెస్ చేసిందన్నారు అధికారంలోకి వచ్చిన తర్వాత, రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను గాలికి వదిలిపెట్టిందని పేర్కొన్నారు. రాబోవు ఎన్నికల్లో కవితమ్మ నాయకత్వంలో టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత తెలంగాణ ప్రజలు సుభిక్షమైన పాలన చూస్తారని అన్నారు. మార్పుని కోరుకున్న తమిళనాడులో సినీ హీరో విజయ్ పార్టీ పెట్టిన రెండు ఏళ్లలోనే అధికారంలోకి వచ్చిందన్నారు. తెలంగాణలో ప్రజలు మార్పును కోరుకుంటున్నారు కవితమ్మ పంచజన్య పాలన రాబోతుంది, ఉచిత విద్య, ఉచిత వైద్యం, రైతు సంక్షేమం, నిరుద్యోగ ఉపాధి, సామాజిక న్యాయం పంచజన్య పాలసీతో అమ్మ పాలన తెలంగాణ ప్రజలకు అందిస్తారని వైరా ఇన్చార్జి జగదీష్ అన్నారు. పార్టీ అధినేత ఆదేశాల మేరకు ఈనెల 20 నుండి జూన్ 20 వరకు తెలంగాణ రక్షణ సేన టిఆర్ఎస్ జెండా పండుగలు నిర్వహించనున్నట్టు తెలిపారు.

# రైతుల పట్ల వివక్ష చూపుతున్న రాష్ట్ర ప్రభుత్వం

– రైతులు రోడ్లపైకి వస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసిన సండ్ర



**కల్లూరు, మే 17 : ప్రజా జ్యోతి** ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని అమ్ముకునే రైతుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం వివక్ష చూపుతూ ఇబ్బందులు గురి చేస్తుందని మాజీ ఎమ్మెల్యే సండ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రాగానే కాటాలు వేసి మిల్లర్లకు పంపించి డబ్బులు వెంటనే రైతు ఖాతాలో జమ చేసిన ఘనత కేసీఆర్ దేనని అన్నారు. కానీ నేడు ఆ పరిస్థితి భిన్నంగా ఉంది అని లారీలు కొరత, హమాలీలు కొరత, గన్ని సంచులు కొరత, మిల్లర్లు ఇబ్బందులు, క్వింటావడ్లకు 12 కేజీల కొత అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతు అన్ని విధాల బాధలకు ఇబ్బంది పడుతూ వరి పొలాల్లో ఉండాల్సిన రైతులు రోడ్ల పైకి వస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసారు, అయినా ఈ ప్రభుత్వానికి రైతుల బాధలు అర్థం కావడం లేదన్నారు ప్రతిపక్షంలో ఉన్న తను పార్టీ నాయకులతో కలిసి ఇప్పటికే తల్లాడ, కల్లూరు, పెనుబల్లి మండల కేంద్రాల్లో రైతుల తో ధర్నా చేయడం జరిగిందని, పార్టి నాయకులు అధికారులను కలవడం ధర్నాలు, దీక్షలు చేపట్టారు కానీ కనీసం ప్రభుత్వంలో ఉన్నవారు పట్టించుకోవడంలేదని ఆరోపించారు ఇప్పటికే 70 శాతం వడ్లు ప్రైవేటు వ్యాపారస్తులకు, అమ్ముకున్నారని కళ్ళల్లో ఉన్న 30% వడ్లు కొనే దిక్కు కూడా లేదని అన్నారు రైతు పరిస్థితి దయానీయనంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలపై స్పందించి మాట్లాడిన వారిపై ఈ రాష్ట్ర ప్రభుత్వం కేసులు పెట్టడం తప్ప ప్రజలకు చేసింది ఏమీ లేదని ఆరోపించారు. ఈ సమావేశంలో మాజీ జెడ్పిటిసిలు కట్ట అజయ్ కుమార్, చెక్కిలాల మోహన్ రావు, లక్కినేని రఘు, సీనియర్ నాయకులు, కోటగిరి సుధాకర్ బాబు రెడ్డెం వీర మోహన్ రెడ్డి, బోబోలు లక్ష్మణరావు, దుగ్గిదేవర. వెంకట్ లాల్, పెడకంటి. రామకృష్ణ, కొరకొప్పు.ప్రసాద్, మేకల కృష్ణ, మందడపు.అశోక్ కుమార్ పసుమర్తి. వెంకటేశ్వరరావు, ఇస్మాయిల్, నర్వనేని అంజయ్య, షరాబ్ వెంకటేశ్వరావు, లగడపాటి శ్రీనివాసరావు, బెల్లంకొండ చలపతిరావు, గోదా చెన్నారావు, రాజ్ కుమార్, గుగులోత్ శ్రీనివాసరావు, ఉబ్బన వెంకటరత్నం, రాచమల్ల నాగేశ్వరావు మేకల కృష్ణ ,సిహెచ్ కిరణ్, ఇంతియాజ్, మరకల చంటి, ఇర్ఫాన్ సన్నీ తదితరులు పాల్గొన్నారు.

# ఇంధన ధరల మోతపై సీపీఎం ఆగ్రహం

– ప్రజలకు పొదుపు మంత్రం.. మోడీకి విదేశీ మోజా..? – పెట్రోల్, డీజిల్ భారంతో సామాన్యులే బలి



**కొత్తగూడెం, మే 17 ( ప్రజాజ్యోతి )** పెట్రోల్, డీజిల్ ధరల పెంపును నిరసిస్తూ సీపీఎం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఆటోకు తాడు కట్టి లాగుతూ వినూత్నంగా ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ స్వదేశీ నినాదాలు చెబుతూనే విదేశీ వస్తువులపై మక్కువ చూపుతున్నారని విమర్శించారు. తాను వేసుకునే కోటు, తాగే నీళ్లు, చేతికి పెట్టుకునే వాచ్ విదేశీ ఉత్పత్తులేనని ప్రజలకు మాత్రం పొదుపు మంత్రం చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. పొదుపు సూత్రాలు సామాన్య ప్రజలకేనా..? ప్రధానమంత్రికి వర్తించవా..? అని ప్రశ్నించారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరల పెంపుతో సామాన్యులపై తీవ్ర భారం పడుతోందన్నారు. గ్యాస్ ధరల పెంపుతో ఇప్పటికే అనేక పరిశ్రమలు మూతపడగా కార్మికులు ఉపాధి కోల్పోయి రోడ్డున పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ధరల పెంపు దేశ ఆర్థిక వ్యవస్థపైనా తీవ్ర ప్రభావం చూపుతుందని పేర్కొన్నారు. ఇరాన్, అమెరికా, ఇజ్రాయిల్ మధ్య యుద్ధ పరిస్థితులను చూపుతూ కేంద్రం పొదుపు చర్యలు చేపట్టాలని చెప్పడం సరికాదన్నారు. యుద్ధాన్ని ఆపేందుకు చర్యలు తీసుకోవాల్సింది పోయి ప్రజలపై భారాలు మోపడం దారుణమన్నారు. అమెరికాకు అనుకూలంగా వ్యవహరిస్తూ ట్రంప్‌కు సాష్టాంగ నమస్కారాలు చేస్తున్న మోడీ ప్రభుత్వం ప్రజలకు మాత్రం త్యాగాల ఉపన్యాసాలు ఇస్తోందని విమర్శించారు. యూరియా వాడొద్దు, విదేశీ ప్రయాణాలు ఆపండి, బంగారం కొనొద్దు, వర్క్ ఫ్రమ్ హోం చేయండి అనే సూచనలు దేశ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీస్తాయని అన్నారు. ఉత్పత్తి వ్యవస్థ దెబ్బతిన్న తర్వాత దేశ అభివృద్ధి ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నించారు. అమెరికాకు మద్దతు ఇవ్వడం వల్లే ఇరాన్ నుంచి హార్మోస్ జలసంధి ద్వారా రావాల్సిన పెట్రోల్, డీజిల్ రవాణా ప్రభావితమైందని ఆరోపించారు. విశ్వగురు అని చెప్పుకునే మోడీ యుద్ధాన్ని ఆపి అమెరికాపై ఒత్తిడి తీసుకురాలేరా..? అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అన్నవరపు సత్యనారాయణ, లిక్కి బాలరాజు, రేపాకుల శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యులు భూక్య రమేష్, నాయకులు నందిపాటి రమేష్, నాగకృష్ణ, సతీష్, బాలకృష్ణ, రాములు, సలీం, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మట్టా ఆరోగ్యం జయంతి వేడుకలు



**సత్తుపల్లి మే17(ప్రజా జ్యోతి)** మాజీ ఎంపీపీ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మహిళా మండలి అధ్యక్షురాలు డాక్టర్ మట్టా ఆరోగ్యం జయంతి వేడుకలు వారి తనయుడు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ వారి స్వగృహంలో ఆమె జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్ పర్సన్ రెహానా కమల్ హాజరై ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎంతో గొప్ప ప్రఖ్యాతలు,పేరు కాంగ్రెస్ పార్టీలో తిరుగులేని శక్తిగా ఎదిగి, సత్తుపల్లి నియోజకవర్గానికి ఆదర్శ మహిళగా ఉన్నారని, ఆమె సేవలు ఎనలేనివి అని, కాంగ్రెస్ పార్టీకే ఎంతో ఖ్యాతిని తీసుకువచ్చారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

# డ్రైనేజీ పనులను పరిశీలించిన మట్టా, రెహానా కమల్





**సత్తుపల్లి మే17(ప్రజా జ్యోతి)** పట్టణంలోని మున్సిపల్ పరిధిలో గల 21వ వార్డు డ్రైనేజీ పనులను సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్, మున్సిపల్ చైర్ పర్సన్ రెహనా కమల్ ఆదివారం డ్రైనేజీ పనులను పరిశీలించారు. పనులలో నాణ్యత ఎలా చేస్తున్నారు, అని క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పనులు త్వరగా పూర్తి చేయాలని, క్వాలిటీ విషయంలో రాజీ పడకుండా, పట్టణ ప్రజలకు పది కాలాలపాటు పనుల నాణ్యత గుర్తుండాలని, మెరుగైన సౌకర్యాలు ప్రజలకు అందించాలని, పనులు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ బొంతు సుమలత, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, గాదె చెన్నారావు,మట్టా చెన్నారావు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి వాస్తవ లాభాలు వెంటనే ప్రకటించాలి

– జెన్కో బకాయిలు వసూలు చేసి కొత్త ప్రాజెక్టులు తీసుకురావాలి – కార్మికులపై ఉత్పత్తి ఒత్తిడి ఆపాలని ఏఐటీయూసీ డిమాండ్




**కొత్తగూడెం, మే 17 ( ప్రజాజ్యోతి )** సింగరేణి సంస్థ గత ఆర్థిక సంవత్సరంలో పొందిన వాస్తవ లాభాలను యాజమాన్యం వెంటనే ప్రకటించాలని సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ అదనపు ప్రధాన కార్యదర్శి మిరియాల రంగయ్య డిమాండ్ చేశారు. జెన్కో నుంచి రావాల్సిన రూ.53 వేల కోట్ల బకాయిలను వెంటనే వసూలు చేసి సంస్థకు కొత్త ప్రాజెక్టులు తీసుకువచ్చి సింగరేణి మనుగడను కాపాడాలని కోరారు. ఆదివారం కొత్తగూడెంలోని శేషగిరిభవన్‌లో నిర్వహించిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల డైరెక్టర్ (పా)తో జరిగిన చర్చల వివరాలను నాయకులకు వివరించారు. సింగరేణి గనుల్లో ఉత్పత్తి లక్ష్యాల పేరుతో కార్మికులపై అధిక ఒత్తిడి తెస్తూ జారీ చేస్తున్న జీఓలను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. కనీస సౌకర్యాలు, ఆధునిక యంత్రాలు లేకుండా ఉత్పత్తి పెంచాలని ఒత్తిడి చేయడం సరికాదన్నారు. మల్టీ డిసిప్లినరీ కమిటీలు సరైన విధానం కాదని అభిప్రాయపడ్డారు. గత ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన లాభాల వాటా ప్రకటించకుండా యాజమాన్యం కార్మికులను మభ్యపెడుతోందని విమర్శించారు. మెడికల్ బోర్డుకు సంబంధించి యాజమాన్యం చర్చల్లో ఒప్పుకున్న విధంగానే పాత పద్ధతిలోనే మెడికల్ బోర్డు ఏర్పాటు చేయాలని కోరారు. పాత గనులు మూతపడుతున్న నేపథ్యంలో ఓబీలను సింగరేణి టేకోవర్ చేసుకొని సంస్థను బలోపేతం చేయాలని సూచించారు. ఇతర రాష్ట్రాల్లో చేపడుతున్న సింగరేణి ప్రాజెక్టులపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన లేబర్ కోడ్‌లను సింగరేణిలో అమలు చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని తెలిపారు. కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. మల్టీ డిపార్ట్‌మెంట్ మీటింగ్‌ల పేరుతో పనిగంటలు పెంచి కార్మికులపై అదనపు భారం మోపడం కంటే ముందుగా మన్‌పవర్ పెంచి, పాత యంత్రాల స్థానంలో కొత్త యంత్రాలను ఏర్పాటు చేయాలని అన్నారు. ఐఎన్‌టీయూసీ నాయకులు కాంగ్రెస్ మంత్రులతో ఫోటోలకు పోజులిస్తూ కార్మికులను మభ్యపెడుతున్నారని ఆరోపించారు. అధికార పార్టీలో ఉన్నవారు ముందుగా సింగరేణికి జెన్కో నుంచి రావాల్సిన రూ.53 వేల కోట్ల బకాయిలు వసూలు చేయాలని సవాల్ విసిరారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి ఏఐటీయూసీ నిరంతరం పోరాటం చేస్తుందని, యాజమాన్యంపై ఒత్తిడి తీసుకువచ్చి సమస్యలు పరిష్కరించే దిశగా ముందుకు సాగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ కేంద్ర కార్యదర్శి వంగ వెంకట్, కేంద్ర ప్రచార కార్యదర్శి వీరస్వామి, బ్రాంచ్ కార్యదర్శి రమణమూర్తి, వైస్ ప్రెసిడెంట్ క్రిస్టోఫర్, పిట్ కార్యదర్శులు మధు కృష్ణ, కమల్, సీనియర్ నాయకులు లక్ష్మీనారాయణ, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

# చుండ్రుపట్లలో కాటమనేని వెంకటేశ్వర్లు సంస్మరణ: కాంగ్రెస్, టిడిపి నేతలు హాజరు



**కల్లూరు, మే 17: ప్రజా జ్యోతి** కల్లూరు మండలం చండ్రుపట్ల గ్రామానికి చెందిన కీ:శే కాటంనేని వెంకటేశ్వర్లు దశ దిన కర్మ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ యువ నాయకులు డాక్టర్ తుమ్మల యుగంధర్ హాజరై కాటంనేని వెంకటేశ్వర్లు చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని డా. యుగంధర్ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ భాగం నీరజ, కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చందర్రావు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఉస్మాన్, టీడీపీ నాయకులు జాస్తి శ్రీనివాస్, చండ్రుపట్ల గ్రామ కాంగ్రెస్ నాయకులు, గ్రామ పెద్దలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# భద్రాద్రి రామయ్యకు అభిషేకం, స్వర్ణ పుష్పార్చన

**భద్రాచలం టౌన్ , మే 17 ప్రజాజ్యోతి** భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి వారికి ఆదివారం సందర్భంగా అంతరాలయంలో ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. అలాగే స్వర్ణ పుష్పారన భక్తుల సమక్షంలో జరిగింది. అదేవిధంగా నిత్యకల్యాణ మండపంలో స్వామి వారి నిత్యకల్యాణం వైభవంగా జరిగింది. విశ్వక్సేనార్చన, పుణ్యాహావచనం, కంకణదారణ, జీలకరబెల్లం, మాంగల్యదారణ, తలంబ్రాలు, వేద



ఆశీర్వచనం నిర్వహించారు.

# ఆదమరిస్తే ప్రమాదమే

– మిషన్ భగీరథ వాల్ ఛాంబర్‌లతో జనం ఇబ్బందులు
– రోడ్డుకు అడ్డుగా ఉన్న వాల్ ఛాంబర్లు
– పలువురికి ప్రమాదాలు – ఫోన్ చేసిన స్పందించని వైనం
– వాల్ ఛాంబర్ లను సరిచేయాలంటున్న జనం





**ఇల్లందు, మే 17, ప్రజాజ్యోతి:** ఇల్లందు మున్సిపల్ పరిధిలోని 9, 10 వార్డులలో మిషన్ భగీరథకు చెందిన వాల్ ఛాంబర్ లతో జనం అనేక ఇబ్బందులు పడుతున్నారు. నృత్యం వందల సంఖ్యలో జనం సంచరించే రోడ్డు వెంబడి వాల్ ఛాంబర్ లు ఉండడంతో ఆదమరిస్తే ప్రమాదం జరిగే అవకాశం లేకపోలేదు. ఆ మిషన్ భగీరథ వాల్ చాంబర్లు రోడ్డు కంటే ఎక్కువ ఎత్తులో ఉండడం వాటి పైన సిమెంట్ బిళ్ళలు ఉన్నప్పటికి వాటిని సక్రమంగా సరి చేయడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. గతంలో మిషన్ భగీరథ వాల్ చాంబర్ల వల్ల చాలామందికి రోడ్డు ప్రమాదాలు జరిగి గాయాలైన ఘటనలు ఉన్నాయి. ఈ విషయంపై సంబంధిత మిషన్ భగీరథ అధికారులకు నరుల తరబడి ఫోన్లు చేసి వాల్ ఛాంబర్ ల సమస్యను పరిష్కరించాలని కోరినప్పటికీ ఎలాంటి స్పందన లేకపోవడం విచారకరం. ప్రధానంగా రాత్రి వేళల్లో ఈ మిషన్ భగీరథ వాల్ చాంబర్ల వల్ల భారీ ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి రోడ్డుకు ఎక్కువ ఎత్తులో ఉన్న మిషన్ భగీరథ వాల్ చాంబర్లను సరిచేయాలని ఆయా ప్రాంతాల ప్రజలు కోరుచున్నారు. అధికారులు ఆ దిశగా మిషన్ భగీరథ వాల్ ఛాంబర్ లను సరిచేస్తారో లేదో వేచి చూడాల్సిందే.

# వేముల నరసయ్యను పరామర్శించిన బిఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ లింగాల కమల్ రాజు



**చింతకాని మే17 ప్రజాజ్యోతి ప్రతినిధి** :మండలం కోమట్లగూడెం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వేముల నరసయ్య అనారోగ్యంతో ఖమ్మంలోని యలమద్ది హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న మధిర నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్,మాజీ జెడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు హాస్పిటల్‌కు వెళ్లి ఆయనను పరామర్శించారు. నరసయ్య ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న కమల్ రాజు ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అలాగే మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో చింతకాని మండల బిఆర్ఎస్ నాయకులు మంకెన రమేష్, బొడ్డు వెంకట్రామారావు గురుజాల హనుమంతరావు వంకాయలపాటి లచ్చయ్య వీరితో పాటు కోమట్లగూడెం గ్రామానికి చెందిన పలువురు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు హాస్పిటల్‌కు చేరుకుని నరసయ్యని పరామర్శించి,ధైర్యం చెప్పారు.

# పట్టపగలే వెలుగుతున్న లైట్లు

– పట్టించుకునే వారెవ్వరు! – విద్యుత్‌ను ఆదా చేయడంలో విఫలమా
–అధికారులు మరల పునరావృతం కాకుండా చూడరు



**ఇల్లందు, మే 17, ప్రజాజ్యోతి:** ఇల్లందు మున్సిపల్ పరిధిలో సమయపాలన లేకుండా వీధిలైట్లు వెలుగుతున్నాయి. ప్రధానంగా 23వ వార్డులో నిత్యం జనం సంచరించే ప్రవేశంలో మున్సిపల్ అధికారులు ఏర్పాటు చేసిన లైట్లు పగలు.. రాత్రి అనే తేడా లేకుండా వెలుగుతూ ఉండడం విశేషం. సాధారణంగా ఆయా లైట్లను ప్రతిరోజు సాయంత్రం 6 తరువాత వెలగడం మనం చూస్తూనే ఉంటాం. కానీ 23వ వార్డులో లైట్లు మాత్రం 24 గంటలు వెలుగుతూనే ఉన్నాయి. విద్యుత్ ను ఆదా చేసి చార్జీల భారాన్ని తగ్గించాల్సింది పోయి ఇలా నిత్యం లైట్లు వెలగడం పట్ల ఆ ప్రాంత ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. తెల్లవారినప్పటికీ లైట్లను బంద్ చేయకపోవడం ఏమిటని మున్సిపల్ అధికారులను ప్రశ్నిస్తున్నారు. ముఖ్యంగా వేసవికాలంలో విద్యుత్ ను ఆదా చేయాల్సింది పోయి దుర్వినియోగం చేయటం సరికాదని, మరల ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని మున్సిపల్ అధికారులను ఆ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ముగిసిన విద్యా వారోత్సవాలు

**భద్రాచలం టౌన్ , మే 17 , ప్రజాజ్యోతి** భద్రాచలంలోని ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో ఈ నెల 11 నుంచి నిర్వహిస్తున్న విద్యా వారోత్సవాలు ఆదివారంతో ముగిసాయి. చివరి రోజున కళాశాల అభివృద్ధికి ఆర్థిక చేయూతనందిస్తున్న సీఎస్ఆర్ డోనర్స్, ఇతర దాతలను ఘనంగా కళాశాల ప్రిన్సిపాల్ జాన్‌మిల్టన్ సన్మానించారు. ఈ సందర్భంగా సీపీడీసీ సభ్యులు జి. శంకర్‌రావు కళాశాలలో పూల కుండీలు, మొక్కలు అందించారు. అలాగే ఐటీసీ హెచ్ఆర్ మేనేజరు బి.విశ్వనాథ్ విద్యాభివృద్ధికి కావాల్సిన సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. కళాశాలలో చదివే విద్యార్థులకు ఉద్యోగాలు సంపాదించిన వారిని అభినందించి సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక అధ్యాపకేత్ర బృందం మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# ఆదివాసి హక్కుల పోరాట సమితి "తుడుందేబ్బ" రాష్ట్ర అధ్యక్షులుగా గోడం గణేష్

ఆదిలాబాద్ బ్యూరో, మే 17, (ప్రజా జ్యోతి): ఆదివాసి హక్కుల పోరాట స మితి (తుడుం దెబ్బ) రాష్ట్ర అ ధ్యక్షులుగా గోడం గణేష్ ఏక గ్రీవంగా ఎన్నికయ్యారు. ఆది లాబాద్ కు చెందిన గోడం గణే ష్ గతంలో కొంతకాలంగా మా వోయిస్టుల తో కలిసి అజ్ఞాతం లో ఉండి పోరాడి అందులో నుండి బయటకు వచ్చి తు దుందెబ్బ లో చేరి ఆయన ఆ దివాసి గిరిజనుల సమస్యల సాధన కోసం అలు పెరగని పోరాటాన్ని ప్రారంభించారు.



హనుమకొండ జిల్లా కేంద్రంలో నిర్వహించిన ఆదివాసి హక్కు ల పోరాట సమితి "తుడుందే బ్బ" ఐక్యత సభలో ప్రముఖ ఆదివాసి ఉద్యమ నాయకు డు గోడం గణేష్ ని ఏకగ్రీవం గా రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్ను కోవడం జరిగింది. ఈ ఎన్నిక ఆదివాసి ఉద్యమ చరిత్రలో ఒక కీలక మలుపుగా భావించ బ డుతోంది. ద శాబ్దాలుగా ఆది వాసుల హక్కులు, జల- జంగ ల్- జమీన్ పరిరక్షణ, పోడు భూముల సాధన, గిరిజన భూముల రక్షణ కోసం నిరం తరం పోరాటం చేస్తున్న గోడం గణేష్ కి ఈ బాధ్యత అప్పగిం చడం పట్ల రాష్ట్ర వ్యాప్తంగా ఆదివాసి సంఘాలు, యువ త, విద్యార్థి నాయకులు, మ హిళా సంఘాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి.పోడుభూముల హక్కుల సాధన కోసం జరిగిన అనేక ఉద్యమాల్లో ఆయన ముందుండి నాయకత్వం వ హించారు. అడవుల్లో తర త రాలుగా జీవిస్తున్న ఆదివాసు లకు భూమి హక్కులు కల్పిం చాలని ప్రభుత్వాలను డిమాం డ్ చేస్తూ ధర్నాలు, ర్యాలీలు, నిరసన కార్యక్రమాలు నిర్వ హించారు.లంబాడాలను ఎస్టీ జాబితా నుండి తొలగించాల నే అంశంపై గోడం గణేష్ తన బలమైన స్వరం వినిపించా రు. నిజమైన ఆదివాసుల హ క్కులు, ఉద్యోగాలు, విద్యా అవకాశాలు పరిరక్షించ బడా లని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల దృష్టికి పలు మార్లు తీసుకెళ్లా రు.ఆదివాసులపై జరుగుతు న్న అన్యాయాలు, అక్రమ భూ కబ్జాలు, పోలీస్ కేసులు, అట వీ శాఖ అధికారుల వేధింపు లు, ఆశ్రమ పాఠశాలల సమ స్యలు, నిరుద్యోగ యువత స మస్యలు వంటి అనేక అంశా లపై నిరంతరం పోరాటం కొన సాగించారు.ఈ ఉద్యమాల నే పథ్యంలో ఆయనపై పలు కే సులు నమోదైనప్పటికీ, కేసు లకు భయపడకుండా "ఆది వాసి హక్కుల కోసం చివరి శ్వాస వరకు పోరాడు తాను" అనే ధృఢ సంకల్పంతో ఉద్య మాన్ని కొనసాగిస్తు న్నారు.

ఆదివారం జరిగిన ఎన్నికతో రాష్ట్రంలో ఆదివాసి ఉద్యమం మరింత బలోపేతం అవుతుం దని, ఆదివాసి ఐక్యతకు ఇది కొత్త దిశానిర్దేశం అవుతుందని ఉద్యమ నాయకులు పేర్కొ న్నారు."ఇది ఒక వ్యక్తి గెలుపు కాదు... ఆదివాసి ఆత్మగౌరవం గెలుపు" అని పలువురు నా యకులు అభిప్రాయపడ్డారు.

## భగీరథ్‌ను పోలీసులు అరెస్ట్ చేయలేదు

మొదటిపేజీ తరువాయి..

మంచిరేవుల టెక్ పార్క్ వద్ద పక్కా సమాచారంతో భగీరథ్‌ను అదుపులోకి తీసుకున్నామని తెలిపారు. విచారణలో నేరం అంగీకరించడంతో అరెస్ట్ చేసి మేజిస్ట్రేట్ ముందు హాజరుపరిచామని, అనంతరం ఆయనకు జ్యుడీషియల్ కస్టడీ విధించారని తమ ప్రకటనలో పేర్కొన్నారు. మైనర్ బాలికపై లైంగిక దాడికి పాల్పడ్డాడన్న ఆరోపణలతో మే 8న భగీరథ్‌పై పెట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. బాధితురాలి వాంగ్మూలం ఆధారంగా పోలీసులు పోక్సో చట్టం కింద సెక్షన్లను చేర్చారు. ఈ కేసులో అరెస్ట్ నుంచి మధ్యంతర రక్షణ కల్పించేందుకు తెలంగాణ హైకోర్టు నిరాకరించిన మరుసటి రోజే ఈ పరిణామం చోటుచేసుకుంది. తన కుమారుడు అరెస్ట్ కాలేదని, న్యాయవాదుల సమక్షంలో విచారణకు హాజరయ్యాడని బండి సంజయ్ సైతం శనివారం 'ఎక్స్'లో పోస్ట్ చేశారు.

## ప్రపంచంలో మూడో అతిపెద్ద స్టార్టప్ వ్యవస్థగా భారత్

### ఏఐ, ఫిన్‌టెక్, స్పేస్ రంగాల్లో గ్లోబల్ పరిష్కారాలు

### భారత్-యూరప్ ఎఫ్‌టీఏ త్వరితగతిన అమలు కావాలి

### ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కీలక వ్యాఖ్యలు

భారత్-యూరప్ భాగస్వామ్యం ప్రపంచ స్థిరత్వం, సుస్థిర అభివృద్ధి, ఉ మ్మడి శ్రేయస్సుకు బలమైన స్తంభాలుగా మారాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ప్రపంచవ్యాప్తంగా అనిశ్చిత పరిస్థితులు, సరఫరా వ్యవస్థలపై ఒత్తిడి, ఇంధన భద్రత, వాతావరణ మార్పుల సవాళ్ల మధ్య భారత్ యూరప్ కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. స్వీడన్‌లోని గోథెన్‌బర్గ్‌లో వోల్వో సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన యూరోపియన్ సీఈఓ రౌండ్‌టేబుల్ సమావేశంలో ప్రధాని మోదీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారత స్టార్టప్ వ్యవస్థ ప్రపంచంలో మూడో అతిపెద్దదిగా ఎదిగిందని తెలిపారు.'ప్రస్తుతం భారత్ ప్రపంచంలో మూడో అతిపెద్ద స్టార్టప్ ఎకోసిస్టమ్‌ను కలిగి ఉంది. మన స్టార్టప్స్ ఏఐ, ఫిన్‌టెక్, అంతరిక్షం, డ్రోన్లు, మొబిలిటీ రంగాల్లో ప్రపంచ స్థాయి పరిష్కారాలను అందిస్తున్నాయి. ప్రస్తుతం సరఫరా వ్యవస్థలు ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయి. సాంకేతిక పోటీ తీవ్రరూపం దాల్చింది. ఇంధన భద్రత, వాతావరణ పరిరక్షణ వంటి అంశాలు సవాళ్లుగా మారాయి. ఇలాంటి సమయంలో భారత్- యూరప్ కలిసి పనిచేస్తే స్థిరత్వం, సుస్థిరత, ఉమ్మడి అభివృద్ధికి మార్గం సుగమమవుతుంది. ఈ అభివృద్ధి ప్రయాణంలో భాగస్వాములు కావాలని మీ అందరినీ భారత్ ఆహ్వానిస్తోంది' అని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు.






## హరే కృష్ణ మూవ్‌మెంట్ చారిటబుల్ ఫౌండేషన్ 10వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహణ

### 15 కోట్ల భోజనాలు మైలురాయి పూర్తి చేసిన హరే కృష్ణ మూవ్ మెంట్ చారిటబుల్ ఫౌండేషన్

హైదరాబాద్(ప్రజాజ్యోతి): నర్సింగిలో హరే కృష్ణ మూవ్‌మెంట్ చారిటబుల్ ఫౌండేషన్ 10వ వార్షికోత్సవం మరియు 15 కోట్ల సమిష్టి భోజనాల పూర్తి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్ ముఖ్య అతిథిగా హాజరై ఆధునిక వంటశాల పరికరాలను ప్రారంభించారు. ఆరోబిందో ఫార్మా సహకారంతో గత దశాబ్ద కాలంగా నిరుపేదలు, రోగులు మరియు అవసరమైన వారికి పోషకాహార భోజనాలను అందిస్తున్న ఫౌండేషన్ సేవలను ఆయన ప్రశంసించారు. కార్యక్రమంలో ఆటోమేటెడ్ దోసె తయారీ యంత్రం, వెసెల్ సీలింగ్ యంత్రాన్ని ప్రారంభించడంతో పాటు ఆహార పంపిణీ వాహనాలను జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా సత్య గౌర చంద్ర దాస ప్రభుజీ మాట్లాడుతూ "మన పరిధిలో ఎవరూ ఆకలితో ఉండకూడదు" అనే లక్ష్యంతో ఫౌండేషన్ సేవలు కొనసాగుతున్నాయని తెలిపారు. ఆరోబిందో ఫార్మా, తెలంగాణ ప్రభుత్వ సహకారంతో లక్షలాది మందికి సేవలందించడం సాధ్యమైందన్నారు. ప్రస్తుతం హెచ్ కె ఎం సి ఎఫ్ ప్రతిరోజూ సుమారు 71 వేల భోజనాలను పంపిణీ చేస్తూ, తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో పలు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తోంది. అని తెలియజేశారు









# ఎప్‌సెట్ ఫలితాలు విడుదల

మొదటిపేజీ తరువాయి..

తెలిసిందే. ఈ ఏడాది ఇంజినీరింగ్ విభాగంలో 1,97,241 మంది, అగ్రికల్చర్, ఫార్మసీ విభాగంలో 84,954 మంది విద్యార్థులు పరీక్షలు రాశారు. ఎం. రుషి (ఉప్పల్) ఫస్ట్ ర్యాంక్ (156.64/160) సాధించగా.. అన్షుల్ (మూసాపేట) రెండో ర్యాంక్ (148.70), ఎం. వంశీధర్‌రెడ్డి (పులివెందుల) మూడో ర్యాంక్ (147.05), జె. రోషన్ మణిదీప్‌రెడ్డి (గుంటూరు) నాలుగో ర్యాంక్ (144.44), ఎ. సాయినిఖిత్ (మహబూబ్‌నగర్) ఐదో ర్యాంక్ (143.30) సాధించారు. ఎప్‌సెట్ పరీక్ష పూర్తయిన ఆరో రోజే ఫలితాలు




వెలువడటం విశేషం. ఇంజినీరింగ్‌లో టాప్-10 ర్యాంకర్ల వివరాల్ని విద్యాశాఖ కమిషనర్ డాక్టర్ యోగితా రాణా వివరించారు. ఫలితాల కోసం లింక్ క్లిక్ చేయండి. ఫలితాల లాగిన్ విండోలో అభ్యర్థులు తమ హాల్ టికెట్ నంబర్, రిజిస్ట్రేషన్ నంబర్, పుట్టిన తేదీ వివరాలను ఎంటర్ చేసి ర్యాంక్ కార్డును సులభంగా డౌన్ లోడ్ చేసుకోవచ్చు. అగ్రికల్చర్, ఫార్మాలో టాపర్స్‌గా నిలిచిన వారి వివరాల్ని సాంకేతిక విద్యా కమిషనర్ దేవసేన వెల్లడించారు. ఇంజినీరింగ్ విభాగంలో 3వ, 4వ ర్యాంకులో నిలిచిన విద్యార్థులు ఆంధ్రప్రదేశ్ విద్యార్థులు. కాగా అగ్రికల్చర్, ఫార్మాలో 6,7,9వ స్థానాల్లో నిలిచిన వారు ఆంధ్రప్రదేశ్ విద్యార్థులు అని అధికారులు తెలిపారు.గతేడాది ఇంజినీరింగ్‌లో 73.26 శాతం కాగా ఈసారి 73.36 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ వి. బాలకిష్టారెడ్డి తెలిపారు. గతంలో పోలిస్తే అగ్రికల్చర్ ఫార్మాలో ఉత్తీర్ణత 1.55 శాతం తగ్గింది.

## నాలుగు కేటగిరీలుగా తెలంగాణ ఉద్యమకారులు

మొదటిపేజీ తరువాయి..

రాజకీయాలకు అతీతంగా, అత్యంత పారదర్శకంగా నిర్వహిస్తామని కమిటీ స్పష్టం చేసింది. సమావేశం అనంతరం కమిటీ తీసుకున్న నిర్ణయాలను మీడియాకు వెల్లడించారు. దీని ప్రకారం, తెలంగాణ ఉద్యమంలో ప్రాణాలు కోల్పోయిన అమరవీరులకు మొదటి ప్రాధాన్యం ఇవ్వనున్నారు. ఉద్యమ సమయంలో గాయపడిన వారిని రెండో కేటగిరీలో, అరెస్టులు, జైలు జీవితం, కేసులు ఎదుర్కొన్న వారిని మూడో కేటగిరీలో చేర్చనున్నారు. ఇక క్షేత్రస్థాయిలో ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్న వారిని నాలుగో కేటగిరీ కింద గుర్తించనున్నారు. వీరిని గుర్తించేందుకు అప్పటి వార్తాపత్రికల క్లిప్పింగులను ఆధారంగా తీసుకోనున్నారు. గత ప్రభుత్వం కొద్దిమందికి మాత్రమే లబ్ధి చేకూర్చిందని, తమ ప్రక్రియ అలా ఉండదని కమిటీ తేల్చిచెప్పింది. ఉద్యమకారుల గుర్తింపునకు కఠినమైన ప్రమాణాలను రూపొందిస్తామని, సంక్షేమ పథకాలు, ప్రభుత్వ గౌరవం అందించేందుకు సమగ్ర డేటాబేస్ సిద్ధం చేస్తామని పేర్కొంది. 1969, 1972, 1996 నాటి ఉద్యమకారులతో పాటు వివిధ ఉద్యోగ, కుల, న్యాయవాద, కళాకారుల జేఏసీల నుంచి కూడా సూచనలు స్వీకరించాలని కమిటీ నిర్ణయించింది. అమరవీరుల జ్యోతి ప్రాంగణంలో కమిటీ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని, త్వరలో అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని, అలాగే అభిప్రాయ సేకరణ కోసం జిల్లాల పర్యటనలు చేపట్టాలని సమావేశంలో తీర్మానించారు. ఈ సమావేశంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్సీలు ప్రొఫెసర్ కోదండరాం, అద్దంకి దయాకర్ తదితరులు పాల్గొన్నారు.



## 1వ శతాబ్దపు చోళ వంశానికి చెందిన రాగి శాసనాలు

### నెదర్లాండ్స్ నుండి తిరిగి త్వరలో భారతదేశానికి భారత్ కు తీసుకోవస్తున్నట్లు ప్రకటించిన ప్రధాని

నెదర్లాండ్ ప్రభుత్వం మన భారతదేశానికి చెందిన 11వ శతాబ్దపు చోళుల రాగి శాసనాలను తిరిగి అప్పగించింది. ప్రధాని రాబ్ జెట్టెన్ సమక్షంలో ఈ శాసనాలను అప్పగించారు. దీంతో భారత సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడే ప్రయత్నాలలో ఇది ఒక కీలకమైన మైలురాయిగా మారింది. భారతదేశానికి చెందిన ఈ చోళ రాజవంశ శాసనాలు నెదర్లాండ్స్‌లోని లైడెన్ విశ్వవిద్యాలయంలో చేరడానికి వెనుక ఒక ఆసక్తికరమైన చరిత్ర కూడా ఉ ంది. విదేశీ పర్యటనలో ఉన్న ప్రధాని మోదీ ఎక్స్ లో కొన్ని ఫొటోలు షేర్ చేశారు. 'ప్రతి భారతీయుడికీ ఇది ఎంతో సంతోషకరమైన క్షణం. చోళ రాజవంశానికి చెందిన రాగి పలకలు (రాగి శాసనాలు) నెదర్లాండ్స్ నుండి భారత్‌కు తిరిగి రానున్నాయి. ప్రధానమంత్రి రాబ్ జెట్టెన్ సమక్షంలో, నేను ఈ కార్యక్రమంలో పాల్గొన్నాను. ఈ చోళ కాపర్ ప్లేట్లు మొత్తం 24 ప్లేట్ల సెట్ ఉండగా, ఇందులో 21 పెద్ద, 3 చిన్న ప్లేట్లు ఉ న్నాయి. వీటిపై ప్రపంచంలోని అత్యంత అందమైన భాషలలో ఒకటైన తమిళ భాషలో వ్యాసాలు రాశారు. ఈ పత్రాలు గ్రేట్ కింగ్ రాజేంద్ర చోళ 1 కాలం నాటివి. ఆయన తన తండ్రి అయిన రాజు రాజరాజ 1 చేసిన ఒక మౌఖిక వాగ్దానానికి అధికారిక రూపం ఇచ్చారు.' 'ఇవి చోళుల గొప్పతనాన్ని ప్రతిబింబిస్తాయి. భారతీయులు చోళులు, వారి సంస్కృతి, వారి నౌకాదళ శక్తి గురించి ఎంతో గర్విస్తాం. నెదర్లాండ్స్ ప్రభుత్వానికి, ప్రత్యేకించి 19వ శతాబ్దం మధ్యకాలం నుంచి ఈ తామ్రపత్రాలను భద్రపరిచిన లైడెన్ యైనివర్సిటీకి నేను కృతజ్ఞతలు తెలుపుతున్నారు. ఈ రాగి ప్లేట్లు 100 సంవత్సరాలకు పైగా నెదర్లాండ్స్ వద్ద ఉన్నాయని' ప్రధాని మోదీ తెలిపారు.విశ్వసనీయమైన, పారదర్శకమైన, మెరుగైన భవిష్యత్తు కోసం సిద్ధంగా ఉన్న సప్లై చైన్‌ను నిర్మించడానికి భారత్, నెదర్లాండ్స్ కలిసి పనిచేస్తున్నాయని ప్రధాని మోదీ అన్నారు. 'ఇంధన భద్రత నుండి నీటి సంరక్షణ వరకు, నెదర్లాండ్స్, భారత్ కలిసి పనిచేస్తున్నాయి. గ్రీన్ హైడ్రోజన్‌పై మన సహకారం చాలా ముఖ్యం. భారత్, యూరోపియన్ యూనియన్ మధ్య చారిత్రాత్మక వాణిజ్య ఒప్పందం ఇరు దేశాల మధ్య భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేస్తుందని' అన్నారు.నెదర్లాండ్స్ ట్యులిప్స్ కు ప్రసిద్ధి చెందిన విషయాన్ని ప్రస్తావించారు. భారత్ తామర (కమలం) కు ప్రసిద్ధి చెందిందని మోదీ అన్నారు. 'ట్యులిప్, కమలం రెండూ మనకు చాలా విషయాలు నేర్పుతాయి. వేర్లు నీటిలో ఉన్నా లేదా భూమిలో ఉన్నా, రెండూ అందాన్ని, శక్తిని పొందుతాయి. భారత్, నెదర్లాండ్స్ అంతర్జాతీయ వేదికపై సమన్వయం చేసుకుంటాయి. ప్రపంచ ప్రాజెక్టులను సాధించడానికి రెండు దేశాలు కలిసి పనిచేస్తాయని' అన్నారు. కాలక్రమేణా అనేక నాగరికతలు అంతరించిపోయాయని, కానీ భారత వైవిధ్యభరితమైన సంస్కృతి నేటికీ ఇక్కడి ప్రజల హృదయాలలో నిలిచి ఉందన్నారు.






Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967